నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

శుక్రవారం | అక్టోబర్ 06, 2023 | www.navatelangana.com

దసరా పర్వదినం సందర్భంగా రావణాసుర వధ కార్యక్రమం

ఉత్సవ కమిటీ కన్వీనర్ నగగరపు రమేష్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో దసరా పర్వదిరాన్ని పురస్కరించుకుని రావణాసుర వద కార్యక్రమాన్ని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు గురువారం ఉత్సవ కమిటీ కన్వీనర్ నగరపు రమేష్ తెలిపారు. ములుగు కేంద్రంగా గత 16 సంవత్సరాలుగా దసరా పర్వదినంను పురస్కారించుకోని చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా పరిగణిస్తూ రావణాసుర వధ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగానిర్వహిస్తున్నామన్నారు. 7వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నూతన ఉత్సవ కమిటీలో యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొడంతో పాటు శాశ్వత సభ్యులుగా చేరే ఉత్సాహవంతులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవ సమితిలో భాగస్వాములు కావడానికి స్వచ్ఛందంగా యువత ముందుకు రావాలని కోరారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా రావణాసుర వధ అంగరంగ వైభవంగా ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అర్హులకు దళిత, బీసీ, మైనార్టీ బంధు గృహలక్ష్మి ఇవ్వాలి

ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-డెస్క్

కాటారం సబ్ డివిజన్ పరిధిలో అర్హులైన నిరుపేదలకు, దళిత బందు, బీసీ బందు, మైనార్టీ బందు, గహలక్ష్మి ఇవ్వాలని గురువారం కాటారం లో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వమిచ్చిన దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో అవినీతి అక్రమాలు జరిగాయని, ఈ ప్రాంత పాలకులు అన్యాయం చేశారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు, వారికి తొత్తులుగా ఉండే వాళ్లకు మాత్రమే పథకాలు వచ్చాయని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో లబ్దిదారులు ఎంపిక అధికారులు కాకుండా బీఆర్ఎస్ నాయకులు ఎంపిక చేస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని అన్నారు. అర్హులైన వారికి పథకాలు అందజేయాలని కోరారు. లేదంటే బీఆర్ఎస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అక్కల బాపు, బెల్లంకొండ పోచయ్య, పీక కిరణ్, ఇస్సం మహేందర్, బొబ్బిలి రాజయ్య, ఆషాడ రమేష్ పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ సంక్షేమ సభకు పకడ్బందీ ఏర్పాట్లు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మంత్రి కేటీఆర్ పక్కడబందీగా ఏర్పాట్లు చేయాలని ఈ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఖిలా వరంగల్ గ్రౌండ్స్ లో జరిగే సంక్షేమ సభ ఏర్పాట్లను కలెక్టర్ గురువారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సభా వేదికపై ప్రముఖులకు సీటింగ్ ఏర్పాట్లు లబ్దిదారులకు, ప్రజలకు సిటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి పర్యటన మొదలై పూర్తయ్యే వరకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ముఖ్యంగా సంక్షేమ సభకు మంచినీటి సౌకర్యం, సీటింగ్, విద్యుత్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. రెవిన్యూ, పోలిస్,జిల్లా సంక్షేమ శాఖల , శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, తదితర విభాగాలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని, అధికారులను కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అశ్విని తానజీ వాక,డే ఆర్డిఓ వాసు చంద్ర రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.





నాగజ్యోతికి కేసీఆర్ రాజకీయ జన్మనిచ్చారు

తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి

బీఆర్ఎస్‌లో భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల చేరికలు

నవతెలంగాణ - ములుగు

ఆనాడు ఓ ఉద్యమకారుడు బడే ప్రభాకరన్న జన్మనిస్తే.. నేడు మరో ఉద్యమనాయకుడు కేసీఆర్ బడే నాగజ్యోతికి రాజకీయ జన్మనిచ్చారని, ఆమెను ములుగులోని ప్రజలంతా తమ సొంత బిడ్డగా భావించి రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో గురు వారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ములుగులో ఓటు అడిగే హక్కు కేవలం బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. సతీష్ రెడ్డి. కొత్తగూడ, గంగారం మండలాల్లో 10 వేల పోడు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. సర్వే లన్నీ బడే నాగజ్యోతి గారికే అనుకూలంగా ఉన్నాయని, రాబోయే ఎన్నికల్లో ఆమె గెలిచి అసెంబ్లీలో కూర్చోవడం ఖాయమైపోయిందన్నారు. ఎన్నికల్లో గెలిచాక మొదటగా ఇల్లు ప్రతీ ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇచ్చే వరకు తాను ఇల్లు కట్టుకోనని బడే నాగజ్యోతి చెప్పారన్నారు. కొత్తగూడ, గంగారం మండలాలకు పాకాల నుంచి నీటి తరలింపుపైనా మంత్రులు సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలోనూ పోడు భూములకు పుష్కలంగా నీరు రాబోతోందన్నారు. ఉచిత కరెంటుపైనా ఇప్పటికే కేసీఆర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని.. పోడు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు. కానీ కాంగ్రెస్ వాళ్లు, ములుగు ఎమ్మెల్యే సీతక్క వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలన్న విషయాన్ని గుర్తు చేశారు. మూడు గంటల కరెంటు కావాలా ? 24 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చే బీఆర్ఎస్ పార్టీ కావాలా అనేది ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. రీల్ ఎమ్మెల్యే కావాలో..? రియల్ ఎమ్మెల్యే కావాలో నిర్ణయిం చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా అభివ ద్ధివైపు నిలబడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు ఇర్ప సూరయ్య, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడ కొమ్మరవేని వేణు, సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, కోమట్లగూడ, సర్పంచ్ సుగుణ లక్ష్మయ్య, సర్పంచ్ ఇస్లావత్ బాలకష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ జీకే యాదవ్, మాజీ ఎంపీటీసి సమ్మయ్య పాల్గొన్నారు.

కొత్తగూడ మండలంలోనూ చేరికలు



కొత్తగూడ మండలంలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎదుళ్లపల్లి, వేలుబెల్లి, పోగుల్లపల్లి, ఎంచగూడ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరగా వారికి రెడ్కో చైర్మన్ వై.సతీస్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పేదింటి బిడ్డ అయిన నాగజ్యోతి ని గెలిపించి తీరుతామని వారు చెప్పారు. మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఈసం కమలమ్మ, ఎంపీటీసిలు బైరబోయిన సదానందం, మోకాళ్ళ సంతోష రాణి, సర్పంచ్ లు పులుసం నారాయణ, ఈసం కాంతమ్మ, అజ్మీరా రవి, అజ్మీరా రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్లు గజ్జి కొమురెల్లి, రామన్న, బీఆర్ఎస్ నాయకులు ఊళ్లేంగుల బాల కొమురు, యాకుబ్ పాషా, సోనారి మోహన్ రావు, పసుల గట్టయ్య, దారం సమ్మయ్య, కొనకటి సంపత్, కాడబోయిన యాకయ్య, బండి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు వెడల్పు బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వాలి



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మున్సిపల్ అధికారులు 2008లో చేపట్టిన రోడ్డు కార్యక్రమంతో పేదలు ఇబ్బందుల పాలు అవుతున్నారని సీపీఎం వరంగల్ జిల్లాకార్యదర్శివర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల అన్నారు. సీపీఎం ఖిలా వరంగల్ ఏరియాకమిటి ఆధ్వర్యంలో గద్దల ప్రసాద్‌అధ్యక్షతన గురువారం రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన వారంద రికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడు తూ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు వెడల్పు కా ర్యక్రమం 2008 చేపట్టింద దానితో ఖిలా వరంగల్‌లోని పేదలు నేటికీ అనేక ఇబ్బందులు పడుతున్నారనీ ఇకనైనా బాధితులు అందరికి డబుల్ బెదురూమ్ ఇల్లులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమని లేనిపక్షాన సిపిఎం ఆధ్వర్యంలో గహ ప్రవేశలు ప్రజలే నిర్వహిస్తారని హెచ్చరిస్తున్నారని అన్నారు. ఈ ధర్నా లో మైదం ఎలీషా, గద్దల కపమ్మ ప్రేమనందం, అశోక్ సంజీవ, ఉదయ్, సంజన తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ : ఎంపీపీ



నవతెలంగాణ-నెక్కొండ

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ధాన్యాగారంగా నిలుస్తుందని రైతు బాంధవుడుగా కేసీఆర్ వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా ప్రభుత్వ సహకారాలు అందిస్తూ దేశంలోనే తలదన్నే విధంగా పథకాలను అమలు చేస్తున్నారని ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అన్నారు. మండలంలోని తోపనపల్లి రైతు వేదికలో క్లస్టర్ పరిధిలోని రైతులకు పంట నష్టపరిహారం చెక్కులను జడ్పిటిసి సరోజన హరికిషన్, మండల పార్టీ అధ్యక్షుడు సూరయ్య, సర్పంచ్లు కుమార్, ఫకీర్ తోకలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, యాసం బాలకష్ణ, తాటిపెల్లి శివ కుమార్, ఏట నాగరాజు, ఏఈఓ అరుణ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన ప్రాజెక్టులు రూపొందించుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి



నవతెలంగాణ-వరంగల్

31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ 2023కు సమర్థవంతమైన ప్రాజెక్టులు రూపొందించుకోవాలని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా స్థాయి ప్రాజె క్టుల ప్రదర్శన దసరాసెలవుల అనంతరం జరు గుతుందని, 10-14 ఏళ్ల వయసున్న విద్యార్థులు జూనియర్ విభాగములో, 17 ఏళ్ల వయసు వరకు సీనియర్ విభాగంలో పాల్గొం టారు. ఒక పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఒక గ్రూప్‌గా ఏర్పడి నిర్ణీత ఉప అంశాలకు అనుగుణంగా తమ పరిసర ప్రాంతాల్లోని సమస్యలపై పరిశోధనాత్మక అధ్యయనం చేసి ప్రాజెక్టు నివే దికలు తెలుగు లేదా ఆంగ్లంలో రూపొందించాలని, అట్టి నివేదికల సారాంశాన్ని సైన్స్ కాంగ్రెస్ న్యాయనిర్ణేతల ముందు వివరించాల్సి ఉంటుందని, పాఠశాలలకు అతీతంగా కూడా అర్హతలుగల పిల్లలు పాల్గొనవచ్చు పేర్కొన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ఆవరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం అనే ప్రధాన అంశం కింద ఐదు ఉప అంశాలు ఉంటాయని, అవి మీఆవరణ వ్యవస్థను తెలుసుకోండి, ఆరోగ్యం, పోషణ, శ్రేయస్సును పెంపొందించడం, పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం కోసం సామాజిక, సాంస్కృతిక పద్ధతులు, స్వావ లంబన కోసం పర్యావరణ వ్యవస్థ ఆధారిత విధానం, పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం కోసం సాంకేతిక ఆవిష్క రణ,వెంటనే ఈ క్రింది గూగుల్ లింకు ద్వారా మీ ప్రాజెక్టులను నమోదుచేసుకొనవలె నని https://forms.gle/U2DbyS9wNu5t9cyi%7 మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ 98488 78455 ను సంప్రదిం చాలని వాసంతి తెలిపారు.

బీఆర్ఓయూలో ప్రవేశాలకు గడువు పొడగింపు

నవతెలంగాణ-సుబేదారి

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 20 వరకు పొడిగింపుచేసినట్లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల కళాశాల, రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ.రాజు తెలిపారు. ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల రీజినల్ సెంటర్లో మాత్రమే వివిధ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, ఆర్ట్స్, సైన్స్ సబ్జెక్ట్స్ లు వివిధ సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని డిగ్రీ ఆర్ట్స్, సైన్స్ కోర్సు లు కాకతీయ డిగ్రీ కళాశాల డిగ్రీ కళాశాల హనుమకొండ, సీకేఎం డిగ్రీ కళాశాల వరంగల్, ములుగు, పరకాల, జనగాం, నర్సంపేట, మహబూబాద్, తొర్రూర్, భూపాల్ పల్లి , ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులో వున్నవి. ఆయా కోర్సుల్లో చేరడానికి, విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను www.braouonline.inలో పొందుపర్చినట్లు వెల్లడించారు. ఇంటర్మీడియెట్, నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు, పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులలో పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ పొందొచ్చని సూచించారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియం లలో చదవవచ్చునని తెలుపుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిసర ప్రాంతాలలో ఇంటర్ తత్సమాన అర్హత కలిగిన వా రు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ, డిగ్రీ ద్వితీయ, తతీయ సంవత్సర విద్యార్థులు కోర్సు ఫీజు కూడా అక్టోబర్ 20 లోగా చెల్లించుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు 73829 29621 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ముగిసిన శానిటేషన్ కాంట్రాక్టు

- టెండర్ పిలుపులో అధికారుల నిర్లక్ష్యం
- ఇబ్బందులు పడుతున్న కార్మికులు



నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయం లో సానిటేషన్ పనులు చేయడం కోసం టెండర్ ప్రక్రియ సెప్టెంబర్ నెలలో పూర్తి చేయాలి కానీ టెండర్ ప్రక్రియ వేగ వంతంగా పూర్తి చేయక నిర్లక్ష్య నీడలో కొనసా గుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. అప్పటి పరిస్థితులను బట్టి అత్యవసరంగా ఓ సొసైటీకి నామినేషన్ కింద అప్పజెప్పారు. ఆ ప్రక్రియ అలానే ఇప్పటికీ సుమారు రెండు ఏళ్లు గడిచినప్పటికీ అదే నామినేషన్ వర్క్ కింద పనులు సాగుతున్నాయని, గతంలోనే నిబంధన లకు విరుద్ధంగా వర్క్ ర్ ఇచ్చారని పలువురు విమర్శిస్తున్నారు. టెండర్ గడువు ముగిసినప్పటికీ, గడువును పొడిగించవచ్చు కానీ నామినేషన్ కింద వర్క్ ఆర్డర్ ఇవ్వ వద్దు అని మున్సిపల్ చట్టంలో ఉన్నప్పటికీ , నిబంధనలను తుంగలో తొక్కి సుమారు రెండేళ్ల నుండి ఒకే సొసైటీకి టెండర్ లేకుండా నామినేషన్ కింద వర్క్ నిర్వహించడం పట్ల కొంత మంది అనుమానాలు వ్యక్తం చేస్తు న్నారు. ఇదిలా ఉంటే మున్సిపల్ చట్టం ప్రకారం అత్యవసరం అయినవ్వుడు కమిషనర్‌కు రూ.5 లక్షల లోపు నామినేషన్ వర్క్స్ ఇచ్చే అధికారం ఉన్నది కానీ రూ.14,61,825 లను టెండర్ లేకుండా నామినేషన్ కింద ఓ సొసైటి కి అధికారులు కట్టడం కట్టబెట్టడం వెనకాల రహస్యం ఏదైనా ఉందా అనే పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.గతంలో బల్దియాలో టెండర్ పిలిచే దెప్పుడో ? అని 'నవ తెలంగాణ' పత్రికలో కథనం వెలువడిన విషయం విదితమే.ఆ కథనా నికి అధికారులు స్పందించి గత నెల సెప్టెంబర్ 12 నుంచి 14 వరకు టెండర్ పిలిచారని సమాచారం. ఒకటి రెండు రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి టెండర్ ఇవ్వాలి కానీ ఆ కోణంలో జరగక, 20రోజులైనప్పటికీ ఇంతవరకు టెండర్ ఓపెనింగ్ చేయకుండా మున్సిపల్ అధికారులు చోద్యంగా చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నా రు. ఇట్టి విషయం గురించి తెలుసుకోవడం కోసం 'నవ తెలంగాణ' సంబంధిత అధికారులైన ఎస్ఈ , ఈఈ పోన్ చేసిన విధి నిర్వహణలో భాగంగా నేమో,కానీ మరేదైనా కారణం కావచ్చు ఏమో కానీ సదరు ఉన్నత అధికారులు మాత్రం స్పందించిన దాఖలాలు కానరాలేదు. ఇప్పటికైనా మేయర్, కమిషనర్ పట్టించుకుని మున్సిపల్ చట్టం ప్రకారం టెండ ర్ ఓపెనింగ్ చేసి, అర్హులైన వారికి టెండర్ ఇవ్వాలి అని పలువురు అనుకుంటున్నారు.

20 రోజులైనా టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదు : సింగారం బాబు, సీఐటీయూ



గతనెలలో టెండర్‌కు పిలిచారు. వెంటేనే రెండు రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి టెండర్ ఇవ్వాలి. కానీ టెండర్ పిలిచి ఇప్పటికీ 20 రోజులైనాప్పటికీ టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదు. మున్సిపల్ చట్టం ప్రకారం సరైన పత్రాలు ఉన్నవారికి టెండర్ ప్రక్రియ ఇవ్వాలి. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి.

వడివడిగా.. హడావుడిగా...

యుద్ధ ప్రాతిపదికన జంక్షన్ అభివృద్ధి పనులు

- నేడు వరంగల్, హనుమకొండలో మంత్రి కేటీఆర్ పర్యటన







నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. మంత్రి పర్యటనలో భాగంగా హనుమకొండ, వరంగల్ నగరాల్లో జంక్షన్ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన మున్సిపల్, కుడా అధికారులు పూర్తి చేస్తున్నారు. హనుమకొండ బాలసముద్రం జంక్షన్‌లో రాత్రికి రాత్రే అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు హనుమకొండ ఆర్ట్స్అండ్‌సైన్స్ కాలేజ్ మైదానానికి మంత్రి కేటీఆర్ హెలికాప్టర్‌లో రానున్నారు. 9.45 గంటలకు హనుమకొండ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌ను కూడా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. 10.10 గంటలకు హనుమకొండ బందం చెరువు వద్ద బస్తీ దవాఖానతో పాటు 15 ఎంఎల్‌డీల సామర్థ్యం కలిగిన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. 10.30 గంటలకు నిట్ జంక్షన్‌లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. 10.45 గంటలకు మడికొండ ఐటీ పార్కులో క్వాడ్రంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీని ప్రారంభిస్తారు. 11.30 గంటలకు హనుమకొండ కుడా గ్రౌండ్ బహిరంగ సభలో మంత్రి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1 గంటకు హనుమకొండ ఆర్టీసీ బస్టాండు పునరుద్ధరణ పనులకు శంఖుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 1.20 గంటలకు అలంకార్ జంక్షన్‌లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. 1.40 గంటలకు రంగంపేట వద్ద స్మార్ట్ లైబ్రరిని ప్రారంభిస్తారు. 1.50 గంటలకు భద్రకాళి ఆర్చ్ వద్ద భద్రకాళి బండ్ సస్పెన్షన్ బ్రిడ్జ్, మ్యూజికల్‌ఫౌంటెన్, ప్లానిటోరియం, రూ. 250 కోట్ల విలువైన మున్సిపల్ కార్పోరేషన్ పనులు, మున్నూరుకాపు సంఘం భవనానికి శంకస్థాపన చేస్తారు. 2 గంటలకు హనుమకొండ పోలీసు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 2.15గంటలకు న్యూశాయంపేటలో కేసీఆర్ భవన్ (రజకభవన్)ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దూపకుంటలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభిస్తారు. 3.15 గంటలకు వరద నివారణపనులు, మురుగు నీటికాలువలకు ఖిలా వరంగల్ వద్ద శంకుస్థాపన చేస్తారు. 3.30 ఖిలా వరంగల్ బహిరంగ సభలో లబ్దిదారులకు వివిధ పథకాల కింద పనిముట్లను అందజేసి ప్రసంగిస్తారు. సాయంత్రం 4.40 గంటలకు ఓసిటీలోని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శిస్తారు. 5గంటలకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, అధికారులతో మాట్లాడుతారు. 5.30 గంటలకు మామునూరు నుంచి హెలికాప్టర్‌లో తిరుగుపయనమవుతారు. మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఇప్పటికే వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ ట్రాఫిక్ మళ్లింపును పరిశీలించారు. భారీ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మంత్రి దయాకర్‌రావు, చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌భాషా అభివృద్ధి కార్యక్రమాలు, ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. బహిరంగ సభలను జయప్రదం చేయడానికి పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

సంక్షేమ పథకాల అమలులో ఉత్సవ విగ్రహాలుగా అధికారులు

- సీపీఐ (ఎం) తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య



నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టడానికి మరోసారి మోసం చేయడానికి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రకటిస్తూ మాయ చేస్తుందని సీపీఐ(ఎం) తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.నాగయ్య అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.నాగయ్య అధికారులపై మండిపడ్డారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నమిండ్ల స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాగయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో సంక్షేమ పథకాలను ప్రకటించి అమలు చేయడంలో విస్మరిస్తూ ప్రజలను మోసం చేసిందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రెండులక్షల ఉద్యోగాల కల్పన, పేదరికం నిర్మూలించడం కోసం అనేక పథకాలను తీసుకువచ్చిరా ఏఒక్కటి కూడా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఇచ్చిన హామీలకే అతి గతి లేదని ఎన్నికలు వస్తున్నాయని దళిత, గిరిజనులు బీసీలు, మైనారిటీలకు అనేక హామీలు ఇచ్చి ఓట్లను దండుకొనే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

పథకాల అమలులో పారదర్శకత లేకుండా పోయిందని అధికారులు నిమిత్ర మాత్రంగా మిగిలిపోతున్నారని బీఆర్ఎస్ కార్యకర్తలు తామే లబ్దిదారులను ఎంపిక చేస్తామని మభ్యపెడుతున్నారని తెలిపారు. దళితబంధు, గృహలక్ష్మీ పథకం, రుణమాఫీ వంటి పథకాల ఎంపిక పేరిట బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలను భయాభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ స్థలాల్లో పేదలు గుడిసెలు వేసి నివసిస్తుంటే తొలగించే కుట్రు చేయడం అన్యాయమన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తెలంగాణ ప్రజలు విసిగి వేశారని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పకతప్పరన్నారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేదల ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వానికి కూలీలు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడి కనీస వేతనాన్ని సాధించుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యకాస సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు చింత మల్ల రంగయ్య, బోళ్ల సాంబయ్య, ఈదునూరి వెంకన్న, మొగులూరు శారద, మాదాసి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

పనిముట్లు లేకుండా పారిశుధ్య పనులు చేసేదెట్లా..?



నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు చేతిలో సరిపడా పనిముట్లు లేకుంటే పనులు ఎలా చెయ్యాలని పలువురు పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బల్దియాలో 3500 మంది కార్మికులలో 1500 మంది మహిళా కార్మికులు, అదేవిధంగా 2వేల మంది పురుషులు విధుల నిర్వర్తిస్తున్నారు. పారిశుధ్య కార్మికుల విధుల వల్లనే బల్దియాకు అనేక అవార్డులు వచ్చి నప్పటికీ,పారిశుధ్య కార్మి కులను మాత్రం కనీసం పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా కార్మికులకు ప్రతి నెల రెండు చీపుర్లు, పురుషులకు కొడవలి, గోడ్డల్లు, చెప్పులు, ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొబ్బరినూనె, ప్రతి సంవత్సరానికి రెండుజతల బట్టలు ఇవ్వాలి కానీ అలా జరగడం లేదని సమాచారం. నాణ్యతమైన మెటీరియల్ ఇవ్వాలని గత నెలలో కౌన్సిల్ తీర్మానం అయినప్పటికీ ఇప్పటి వరకు టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదని, ఇంతవరకు మెటీరియల్ అందని దుస్థితినెలకొని ఉందని కార్మికులు వాపోతున్నారు. సమాన పనికి సమాన వేతనం లేక కార్మికులు ఒకవైపు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కనీసం నాణ్యత మైన మెటీరియల్ ఇవ్వక పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటకైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు మెటీరియల్ అందజే యాలని కార్మిక సంఘాల నాయకులు బహిర్గతంగా చర్చించుకుంటున్నారు.

ప్రతీ నెలా రెండు చీపుర్లు ఇవ్వాలి : కే.లక్ష్మి, కార్మికురాలు



వరంగల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య కార్మికురాలుగా విధులు నిర్వర్తిస్తున్న ప్రతి నెలకు రెండు చీపుర్లు ఇవ్వాలి కానీ అలా ఇవ్వకపోవడం వల్ల మొండి చీపుర్లతో ఊడడం ఇబ్బంది పడుతున్నాం. ప్రతినెల రెండు చీపుర్లు ఇవ్వాలి.

నాణ్యమైన మెటీరియల్ ఇవ్వాలి : పుల్ల రమేష్, యూనియన్ నేత



పారిశుధ్య కార్మికుల లు విధులు నిర్వర్తించడం వల్లనే బల్దియాకు అనేకమైన అవార్డులు వచ్చాయి పారిశుధ్య కార్మికులను పట్టించుకోవాలి. పారిశుధ్య కార్మికులు నాణ్యతమైన మెటీరియల్ అందజేయాలి ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొబ్బరినూనె, ఏడాదికోసారి జత దుస్తులు చెప్పులు, మాస్కులు, గొడ్డళ్లు పారలు కొడవళ్ళు ఇవ్వాలి. లేకపోతే పనులు చేయడం ఇబ్బందికరంగా ఉంటుంది వెంటనే మెటీరియల్ అందజేయాలి.

కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి : ఎమ్మెల్సీ పోచంపల్లి



నవతెలంగాణ-నర్సంపేట

ఇంటింటా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని వ్యవసాయ గ్రేన్ మార్కెట్‌లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ, కుట్టు మిషన్‌లు పంపిణీ, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పోచంపల్లి మాట్లాడుతూ పేద , సామాన్యులకు కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రాజీ లేకుండా అమలు చేస్తుందన్నారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందు వరసలో నిలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 500 మందికి కుట్టు మిషన్‌ల పంపిణీ, కళ్యాణలక్ష్మీ పథకం చెక్కులు అందజేశారు. నియోజకవర్గ మొత్తంలో 3వేల మంది మహిళలకు ఉచిత శిక్షణ పాటు కుట్టు మిషన్‌లను అందజేస్తామన్నామని తెలిపారు. నియోజకవర్గంలోని మహిళా సంఘాలు(వీవో) కమ్యూనిటీ హాళ్ల మంజూరు పత్రాలు అందజేస్తామన్నారు.

దసర, బతుకమ్మ పండల చీరల పంపిణీ ప్రారంభించారు. 317 మందికి కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, వివిధ మండలాల ఎంపీపీ, జెడ్పీటీసీ, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

- జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కేటి ఆర్ శుక్రవారం నగర పర్యటన సందర్భంగా పక్క ద్బందిగా ఏర్పాట్లు చేయడం జరిగిందని కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. గురువారం మంత్రి పర్యటించి ప్రారంభించు, శంకుస్థాపన, సభ జరిగే ప్రాంతాల్లో కమీషనర్ ఏర్పాట్లను పరిశీలించి మరింత సమర్థవంతంగా నిర్వహించుటకు అధి కారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సుబేదారి ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల హెలీప్యాడ్, మడికొండలో ప్రారంభించనున్న క్వాడ్‌రాంట్ ఐటి టెక్నాలజీస్, రహదారుల భవనాల శాఖ అతిథిగృహం, లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించే మంత్రి అల్పాహారం తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. కేటాయించిన విధులను సంబంధిత అధికారులు అంకితభావంతో నిర్వర్తించాలని, మంత్రి పర్యటన ప్రారంభం నుండి ముగిసే వరకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ముఖ్యంగా ఖిలా వరంగల్‌లో జరిగే సంక్షేమ సభకు మంచినీటి సౌకర్యం, సీటింగ్, విద్యుత్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు.

శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మలేరియా తదితర విభాగాలు పరస్పరం సమన్వ యం చేసుకుంటూ విజయవంతం చేయాలని, అధికా రులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. లు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, సీపీ వెంకన్న, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, హెచ్ఓ రమేష్, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, డీసీ రవీందర్, ఈఈలు రాజయ్య ,శ్రీనివాస్, సంజయ్‌కుమార్, సానిటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మోటర్ దొంగల అరెస్ట్

- రూ.1,44,000లు విలువైన సొత్తు స్వాధీనం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ బావుల వద్ద మోటార్ల దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తులను ఏనుమాముల పోలీసులు గురువారం అరెస్టు చేసి వారి నుండి రూ.1,44,000 విలువగల 13మోటర్లను స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పులిగిల్ల రవీందర్ వివరాలను వెల్లడించారు. డిసిపి తెలిపిన వివరాల ప్రకారం ఏనుమాముల పరిధిలోని ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్న హైదర్ అనే వ్యక్తి ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలోని మోటర్లను దొంగలిస్తూ బాలాజీ నగర్ కు చెందిన ఇనుప సామాను దుకాణం నడిపే గంధం పోషలు అనే వ్యక్తికి విక్రయించేవాడు. హైదర్ అనే వ్యక్తికి మొత్తం 11 మంది సంతానం. దీంతో అతనికి ఇటుక బట్టీల వద్ద కూలి పని చేస్తే వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు సరిపోక దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈక్రమంలో అతను దొంగిలించిన మోటర్లను అమ్మేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో పోలీసులు హైదర్ తో పాటు గంధం పోశాలును అరెస్టు చేశారు. ఈసందర్భంగా నిందితులను పట్టుకోవడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏనుమాముల సీఐ మహేందర్ ఎస్సై శ్రీకాంత్ ఏఎస్ఐ ఉప్పలయ్య సిబ్బంది విజయ్ కుమార్, మహేందర్, రవీందర్ రెడ్డి, దీపక్ లను డీసిపి రవీందర్ ఏసిపి సతీష్ బాబులు అభినందిస్తూ రివార్డు అందజేశారు.

ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మత్తులు చేయాలి : ఎన్‌పీడీసీఎల్ సీఎండీ



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు గురువారం హన్మకొండ లోని పద్మాక్షమ్మ టెంపుల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఎండీ అన్నమనేని గోపాల్ రావు మాట్లాడుతూ రాబోయే బతకమ్మ, దసరా ఉత్సవాల నేపథ్యంలో లైన్లు, ట్రాన్స్ఫార్మర్లను సరిగ్గా ఉండేటట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరమ్మతులు అవసరం ఉన్న చోట వెంటనే చేయాలనీ అన్నారు. బతుకమ్మ దసరా ఉత్సవాలకు అంతరాయం లేకుండ మెరుగైన, నాణ్యమైన సరఫరా అందించాలని ఆదేశించారు. సీఎండీ వెంట హన్మకొండ టౌన్ డి ఈ సాంబరెడ్డి , డి ఈ (ఐ టి) కె.అనిల్ కుమార్, ఏడీఈ పి.మల్లికార్జున్, ఏఈ అనూష, లైన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, లైన్ మెన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, డిక్షనరీల పంపిణీ



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ముప్పిడి నరసింహారెడ్డి, ముప్పిడి పుష్పమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు సంపత్ రెడ్డి బ్రదర్స్ రత్న హోటల్ వరంగల్ వారు పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, శంకర్ నారాయణ డిక్షనరీలు, వాటర్ బాటిల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, ఐఈ ఆర్ పి రమేష్, బాపూరావు, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, ఆయాలు అరుణ, సుశీల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-శాయంపేట

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్క రించాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షురాలు మామిడి రాధమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంఆర్ సి కార్యాలయం ముందు గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా రాధమ్మ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు సకాలంలో రాక అప్పులపాలు అయ్యామని ఆవేదన వ్యక్తంచేశారు. పెంచిన వేతనాలను చెల్లించాలని, బీమాసౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వంట పాత్రలు ప్రభుత్వమే అందించాలని పలు డిమాండ్లతో సమ్మె చేస్తున్న, ప్రభుత్వము స్పందించక పోవడం దురదుష్టకరమనీ అన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు చెన్నబోయిన రమ, స్వప్న, తడక మౌనిక, అనంతుల సంధ్య, కౌటం రమ్య, మునిగే సునీత, మామిడిపల్లి నర్మద, సుజాత,సంధ్య,రజిత, సమ్మక్క, శారద, కట్టమల్లమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



నవతెలంగాణ-హనుమకొండ

టిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను హామీలను నెరవేర్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చేంతవరకు నిరుద్యోగ భృతిని రూ.3016లు ఇస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో బిఆర్ఎస్ ప్రకటించిందని, హైదరాబాద్ నుంచి వరంగల్ వరకు పారిశ్రామిక కారిడార్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని హనుమకొండ పర్యటనకు వస్తున్న మంత్రి కేటీఆర్ దానిపై మాట్లాడాలని డివైఎఫ్ఐ జిల్లాకార్యదర్శి దొగ్గెల తిరుపతి అన్నారు. గురువారం హనుమకొండ రాంనగర్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ పర్యటనకు వస్తున్న కేటీఆర్ కు బహిరంగ లేఖ విడుదల చేశారు.తొమ్మిదేళ్ల పాలనలో యువతకు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది. ఏమీ లేదని, హామీలతో పబ్బం గడిపిందని, మళ్లీ ఎన్నికల్లో గెలవడం కోసమే హడావిడిగా ప్రకటనలు చేస్తుందని,వరంగల్లో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తామని, ప్రారంభించేసి వదిలిపెట్టారు తప్ప, ఇప్పటికీ దానిమీద ప్రస్తావన లేదని, హనుమకొండ నగరంలోని ఎప్పుడో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లను ఇప్పటివరకు ఎందుకు పంచడం లేదని, చాలామంది నిరుపేదలు ఎండకుఎండి వానకు తడుస్తూ వాటి చుట్టూ గుడిసెలు వేసుకొని దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని, మిగతా చోట్ల ప్రారంభం చేసి ఇక్కడ మాత్రం ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు.

రాష్ట్రంలో చాలామంది డిఎస్సీ కోసం ఎదురు చూస్తుంటే నామమాత్రమైన డీఎస్సీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుంది. ప్రతి ఏటా లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని, మెగా డీఎస్సీ నిర్వహించాలని, టీఎస్పీఎస్ బోర్డు ప్రక్షాళన చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి గురుకులాలు ఏర్పాటు చేశామని ఆర్భాటంగా చెప్పే ప్రభుత్వం వాటికి సొంత భవనాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంటు రాక ఇబ్బందులు పడుతుంటే ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్ వీటిపై స్పందించి స్పష్టమైన హామీ ఇవ్వాలని డివైఎఫ్ఐ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, నాయకులు చందు,చిరంజీవి, సతీష్,కర్ణాకర్, అనీల్‌లు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ



నవతెలంగాణ-సుబేదారి

భవన నిర్మాణ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనయన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఉప్పలయ్య డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఉప్పలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2022 మేడే రోజున కార్మిక శాఖ మంత్రి అర్హులైన నిర్మాణ కార్మికులకు లక్ష సైకిల్ మోటార్లు ఇస్తామని ప్రకటించి నేటికి ఏ ఒక్క కార్మికుడికి కూడా ఇచ్చిన పాపానపోలేదన్నారు. నిర్మాణ కార్మికులను నమోదు చేయునప్పుడు, రెన్యూవల్ చేసేటపుడు వేలి ముద్ర పద్ధతిని ప్రవేశపెట్టడంతో పనిచేసే కార్మికుల చేతిల్లో గీతలు అరిగిపోయి సరిగా పడని స్థితిలో రిజక్టు చేస్తున్నారు. కావున దీనిని మార్పు చేసి ఐరీష్ పద్ధతిని ప్రవేశ పెట్టాలన్నారు. గత కొంత కాలంగా బీసిఎల్ ఆఫీసు కేంద్రంగా జరుగుతున్న అవినీతికి అదుపులేకుండా పోతుందని, ఇప్పటికే కోట్లాది రూపాయల అవినీతి జరిగినట్లు, అవినీతి పరులను అరెస్టు చేయడం జరిగిందని ఆయన అన్నారు. సంబంధిత ఏఎల్ఓలు లేబర్ కార్డులకూ గాను, క్లైములు గాని అప్రూవల్ చేయుట కొరకు లక్షలాదిరూపాయలు చేతులు మారుతున్నాయని,అదే విదంగా ఫైరవీకారులు, మీసేవా నిర్వహకులతో కుమ్మక్కై దోచుకుంటున్నారు అని ఆయన అన్నారు. మీ సేవా నిర్వహకులు నిబంధనలకు విరుద్ధంగా లేబర్ కార్డు ఆన్లైన్ చేయుటకు రూ.500లు నుండి రూ.1000ల వరకు, క్లైమ్ ఆన్లైన్ చేయుటకు రూ.3వేలకపైగా వసూలు చేయడం జరుగుతుందని వీరిపై ఎలాంటి చర్యలు లేవని, అమాయక, చదువు రాని భవన నిర్మాణ కార్మికులను దారుణంగా దోచుకోవడం సిగ్గుచేటన్నారు. మీ సేవ నిర్వహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటి డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన మోటార్ సైకిల్, స్కూటీలు వెంటనే ఇవ్వాలని, మీసేవా నిర్వహకులు ఆన్లైన్ కొరకు నిబంధనలకు విరుద్ధంగా వసూల్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. డిసిఎల్ కేంద్రంగా ఏఎల్ వోలు, మీ సేవాలతో ఫైరవీకారులతో కుమ్మక్కై సాగిస్తున్న అవినీతిని అరికట్టాలన్నారు. సెస్‌నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని, వేలు ముద్ర పద్ధతిని మార్పు చేసి, ఐరీష్ పద్ధతిని ప్రవేశపెట్టాలన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 1996 నిర్మాణ కార్మిక చట్టం, 1979 వలస కార్మికుల చట్టాలను పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భానోతు వెంకన్న, జిల్లా కోశాధికారి ఆర్.వెంకటేశ్, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లా అశోక్, వల్లెపు రాజు, ఆలకుంట యాకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కూస రాజేష్, వల్లెపు లింగమూర్తి, కార్మికులు పాల్గొన్నారు.

ఉద్రిక్తంగా ఆశ కార్యకర్తల కలెక్టరేట్ ముట్టడి

- 10 మంది ఆశ వర్కర్లకు గాయాలు - 200 మంది అరెస్ట్







నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గత 11 రోజులుగా హనుమకొండ జిల్లాలో ఆశాలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా గురువారం కలెక్టరేట్ ముట్టడికి సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపు నేపథ్యంలో ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం గ్రౌండ్ నుండి ప్రదర్శనగా వందలాది మంది ఆశ వర్కర్‌లు కలెక్టరేట్ కు బయలుదేరారు. కలెక్టరేట్ గేటు ముందర పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో మోహరించి ఉన్నారు. కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించిన ఆశలను పోలీసులు ముళ్లకంచతో బారికేడ్లు, తాళ్లతో కలెక్టరేట్ లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఆశ కార్యకర్తలు, సీఐటీయూ నాయకులు తోసుకొని ముందుకు వెళ్లడంతో ఇరువురి మధ్య పెద్ద ఎత్తున తోపులాట వాగ్వాదం జరిగింది. మహిళలని చూడకుండా ఆశలను పోలీసులు జుట్టుపట్టిలాగి పిడుగులుగుద్దారు. పదిమంది ఆశాలకు తీవ్రంగా దెబ్బలు తగిలాయి లోపలికి దూసుకు వెళ్తున్న సిఐటియూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణి నీ లాక్కొని వెళ్లి బలవంతంగా పోలీస్ జీపులో వేశారు. సిఐటియు నాయకులను అరెస్టు చేయడంతో పోలీసు జీప్ కు అడ్డంగా కూర్చొని నాయకులను విడుదల చేయాలని, పోలీసు జులుం నశించాలి, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి, ఆశాలకు వేతనాలు పెంచాలని, కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పోలీసులు నాయకులను అరెస్ట్ చేయడంతో వారిని విడుదల చేయాలని 400 మంది ఆశాలు సుబెదారి పోలీస్ స్టేషన్ కు ర్యాలీగా బయలుదేరి వెళ్లి పోలీస్ స్టేషన్లో కూర్చుని అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని పోలీస్ స్టేషన్లో బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు బొట్లచక్రపాణి మాట్లాడుతూ పది రోజుల నుండి శాంతియుతంగా సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారన్నారు. ఎన్నికల సందర్భంగా ఆశలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇస్తామని చెప్పి తొమ్మిదిన్నర సంవత్సరాలైనా అమలు చేయనందుకే ఆశలు సమ్మెబాట పెట్టారని వారు తెలిపారు .10 రోజులుగా సమ్మె చేస్తున్న ఆశలను కనీసం చర్చించకుండా చర్చలు జరపకుండా నిర్బంధాన్ని ప్రయోగించడం దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా పదిమంది ఆశలను పోలీసులు లాఠీచార్జి ,జుట్టు పట్టి లాగడం చేయడంతో గాయపడ్డారని, ప్రభుత్వము పోలీసు నిర్బంధం ద్వారా అక్రమ అరెస్టుల ద్వారా ఆశాల పోరాటాన్ని సమ్మెను అనచాలని చూస్తుందని రమేష్, చక్రపాణి అన్నారు. అక్రమ అరెస్టులతో పోలీసు నిర్బంధంతో పోరాటాన్ని అనచలేరని రాబోయే ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే విధంగా ఎన్నికల్లో ఓడిస్తామని ఆశాలందరూ ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఆశాలకు ఈఎస్ఐ, పిఎఫ్ ప్రమాద బీమా ఐదు లక్షలు కల్పించాలని, కంటి వెలుగు టీబీ, లెప్రసీ పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

ఈ ముట్టడి కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు, కరుణలత, రజిత, సిహెచ్.శ్రీవాణి, కే.కల్పన, పద్మ, పుతిలి, సునీత, సూర్యకళ, శోభ, సుభాషిని, ఎల్లక్క, రాణి, సింగారపు రమాలతోపాటు వందలాది మంది ఆశాలు పాల్గొన్నారు.

ప్రతీ గుడిసెకు పట్టాఇచ్చి గృహలక్ష్మీ అమలుచేయాలి

- మంత్రి కేటీఆర్ స్పష్టమైన హామీ ఇవ్వాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-హన్మకొండ

గత రెండేళ్లుగా నుండి హనుమకొండ నగరంలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా వ్యక్తిగత పట్టా ఇచ్చి గహలక్ష్మి పథకం కింద ఇండ్ల నిర్మాణం చేయడానికి మంత్రి కేటీఆర్ స్పష్టమైన హామీ ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇండ్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామన్న హామీ నేటికి నెరవేరకపోవడంతో ప్రభుత్వ భూములు కొంతమంది భూ కబ్జాదారులు ఆక్రమిస్తుంటే ప్రభుత్వ భూములను రక్షించడం కోసం ఇల్లు లేని పేదలందరిని సమీకరించి గత రెండు సంవత్సరాల క్రితం భూ పోరాటం నిర్వహించడం జరిగింది. గత తొమ్మిది సంవత్సరాలుగా ఎదురుచూసిన వేసారిన ప్రజలు ఇండ్ల కిరాయి కట్టలేక అనేక ఇబ్బందులు పడి ప్రభుత్వ భూములలో ఇండ్లు వేసుకొని నివాసం ఉంటున్నారు వీరందరికీ ప్రభుత్వ పరమైన ఐడి కార్డులు కలిగి ఉన్నారని వీరందరూ కూడా 58 జీవో ప్రకారంగా అప్లై చేసుకొని 60 గజాల స్థలంలోనే నివాసం ఉంటున్నారని కాబట్టి మంత్రి కేటీఆర్ హనుమకొండ పర్యటన సందర్భంగా వీరందరికీ వ్యక్తిగత పట్టా ఇచ్చి గహలక్ష్మి పథకాన్ని కింద పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేక ప్రభుత్వ భూములను రక్షించి ప్రభుత్వానికి అప్పగించిన చరిత్ర సిపిఎం కుందని ఆయన అన్నారు. పేదలు నివసిస్తున్న ముంపుకు గురవుతున్న ప్రాంతాలను వర్షం వచ్చినప్పుడు చూసి హడావుడి చేసే అధికారులు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించాలని కేటీఆర్ ను ఆయన డిమాండ్ చేశారు.

సొంత పార్టీ కార్యకర్తలు అడ్డుకోవడం సిగ్గుచేటు : జంగా



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ జాతీయ రథసారధి రాహుల్ గాంధీ పార్టీ గెలుపుకోసం చేపట్టిన భారత్ జోడో యాత్రకు మద్దతుగా గురువారం హన్మకొండలోని పెద్దమ్మగడ్డ ప్రాంతం లో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహిస్తుంటే స్వంత పార్టీ నాయకులే కర్రలు రాళ్లతో దాడులు చేయించడం హేయమైన చర్య అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జంగా రాఘవరెడ్డి అన్నారు. గురువారం పెద్దమ్మగడ్డలో నిర్వహిస్తున్న ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా జంగా రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మా ఏరియాకు ప్రచారంకు రావద్దని నాయిని రాజేందర్ అనుచరులు ఎస్సీ సెల్ నాయకుడు హర్షం అశోక్ ఇతర కార్యకర్తలపై రాళ్లతో కర్రలతో దాడులు చేయడం దేనికి సంకేతం అన్నారు. దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని దుండగులపై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఎవరమైనా పార్టీ ఆదేశాల మేరకు నడుచు కోవాలని అతిక్రమించడం పార్టీ ఆదేశాలు ఉల్లంగనే అవుతుందని హెచ్చరించారు. ఏది ఏమైనా బిఆరెస్ బిజెపి నాయకులతో పోరాటం చేస్తున్నామని మరి నాయిని రాజేందర్ తన అనుచరులతో దాడులు చేయించడం ఏ పార్టీకి పని చేస్తున్నాడో ప్రజలు పార్టీ అదిష్టానం గమనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 63 డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రాజాలి, రవీందర్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మవద్దు : చల్లా





నవతెలంగాణ-నడికూడ

కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ నడికూడ మండలంలో రూ.2కోట్ల 13లక్షలతో నిర్మించిన నూతన తహశీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని సూచించారు. కేసీఆర్ పథకాల్ని పెంచి ఇస్తామని అగ్రాసుపాట హామీలు ప్రకటిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇవ్వని పార్టీ.. తెలంగాణలో ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. రైతులను అరిగోస పెట్టిన కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతామన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరసలో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బీ మా, రైతుబంధు 24 గంటల ఉచిత విద్యుత్ పథకా లు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఇటీవల రైతులకు రుణ మాఫీ చేశామని గుర్తు చేశారు. అనంతరం బీసీ బం ధు కింద రూ.లక్ష చెక్కులను, దళితబంధు, మైనారిటీలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బీఆర్ఎస్ గెలుపుతోనే రాష్ట్రానికి రక్షణ ఉంటుందన్నారు. మంచిచేసిన కేసీఆర్‌కు ప్రజలంతా మద్దతుగా నిలువాలని, మళ్లీ కేసీఆర్ ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, వైస్ఎంపీపీ చందా కుమారస్వామి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్, సమన్వయ కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రతాప్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగమూర్తి, ఏసిపి కిషోర్‌కుమార్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, డిటి సత్యనారాయణ, ఎంఆర్ఐ హేమనాయక్, రెవెన్యూసిబ్బంది, ఉప సర్పంచ్ కిన్నెరమణి, ఎంపిటిసి అప్పం చేరాలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, గ్రామకమిటీ అధ్యక్షులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన జీపీ భవనాలను ప్రారంభించిన చల్లా

మండలంలోని ధర్మారం, చౌటుపర్తి, ముస్త్యాలపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను, ముస్త్యాలపల్లి బస్‌షెల్టర్‌ను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు గోల్కొండ ఉమా సదానందం, గూడెం కష్ణమూర్తి, బొట్ల సంధ్యా రవి, ఎంపిటిసిలు మేకల సతీష్, కాకర్ల కౌసల్యా సమ్మయ్య, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బిక్షాటన



నవతెలంగాణ-హనుమకొండ

గత వారం రోజులుగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న నేటికీ ప్రభుత్వం స్పంది సమస్యలు పరిష్కరించక పోవడంతో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యునియన్ సిఐటియు రాష్ట్ర పిలుపులో భాగంగా గురువారం హనుమకొండలోని అదాలత్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద భోజన కార్మికులు , బిక్షాటన ,చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియుహనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సారంగపాణి శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ నిడిగొండ రజితలి గారు మాట్లాడుతూ గత 18 నెలలుగా చాలీచాలని వేతనాలు నెలకు రూ.1000 జీతంతో పనిచేస్తున్నాం అనేక పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో 2022 మార్చిలో రూ.2వేల జీతం పెంచుతున్నట్లు ప్రకటించి ఆ పెరిగిన జీతం కూడా నేటికి ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు మధ్యాహ్న భోజన కార్మికులు వంట నిర్వాహాన కోసం ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ బిల్లులు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం వీరికి ఉద్యోగ భద్రత గుర్తింపు కార్డు ఎలాంటి హక్కులు లేకుండా పని చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా వారిని రోడ్డుపై నెట్టు వేయడం దుర్మార్గమని వారు అన్నారు.

ప్రభుత్వం వెంటనే గుర్తింపు కార్డులు వంట పాత్రలు అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు కోడిగుడ్లు స్కూళ్లకు పంపించాలని సరిపడా గ్యాస్ ఇవ్వాలని యూనిఫామ్ ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కరించాలని అనేకసార్లు ప్రభుత్వం దష్టికి తీసుకుపోయిన ఫలితం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక సంఘాల యూనియన్ తో మాట్లాడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు పద్మ, శాంత, పరివీణ, సంధ్య, లక్ష్మి ,సరోజ ,హైమా ,రజిత సుల్తానా, శారద, రమ, శ్రీవాణి, సమత పుష్పలీల, స్వప్న, సరళ తదితరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్‌కు ఐఐటీ పునాదులు

- ఆర్ట్స్ కళాశాలలో ఐఐటీ జామ్ అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ లోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష ఐఐటీ జామ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఐటి మద్రాస్ నుంచి ప్రొఫెసర్ బీరయ్య హాజరై విద్యార్థినుల ఉద్దేశించి మాట్లాడారు. జాయింట్ అడ్మిషన్ ఫర్ మాస్టర్స్ కు అప్లై చేసే అభ్యర్థులలో తెలుగు రాష్ట్రాల నుండి తక్కువమంది పాల్గొంటున్నారని, ప్రతిష్టాత్మకమైన ఐఐటి లలో చదువుకున్నట్లయితే ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉంటాయని, బంగారు భవిష్యత్తుకు ఐఐటి లు పునాదులు వేస్తాయి అన్నారు. అవగాహన లోపంతో తెలుగు విద్యార్థులు ఈ పరీక్షకు తక్కువ సంఖ్యలో అప్లై చేస్తున్నారు అన్నారు. సీటు సాధించిన ప్రతి విద్యార్థికి బ్యాంకులు రుణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తాయని తెలిపారు. అక్టోబర్ 13 జామ్ ప్రవేశ పరీక్షకు చివరి తేదీ అని ఎక్కువ మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే ఒక నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేసుకుంటే జాం సాధించడం కష్టమేమి కాదన్నారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్ టి నాగయ్య, డాక్టర్ శ్రీలక్ష్మి , డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీలత, రాజ్ కుమార్, పిఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి పాల్గొన్నారు.



కస్తూరిబా గాంధీ వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రం శివారులో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల వసతి గహాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నగొని. హరిత సుదర్శన్ గౌడ్, జడ్పిటిసి ముద్దసాని పద్మజా వెంకట్ రెడ్డి, సర్పంచ్ ప్రభుదాస్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, జూమ్ లాల్ నాయక్, బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, కస్తూర్బా గాంధీ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు పెద్దన్న సీఎం కేసీఆర్: ఎంపీపీ



నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు పెద్దపీట వేస్తూ వారికి పెద్దన్నలాగా వ్యవహరిస్తున్నారు అని జనగామ ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. గురువారం జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనగామ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు మేకల కళింగ రాజుగారు హాజరై బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. తదనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరాలను తెలంగాణ ఆడబిడ్డల కు చిరుకానుకగా చీరల పంపిణీ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాంద్రస్వరూప, ఉప సర్పంచ్ తెల్జీరు సంపత్, వార్డు నెంబర్లు విజయ, అంజమ్మ సునీత, నాయకులు చాట్ల డేనియల్ తెల్జేరు, ఉప్పలయ్య, తొట్టె కుమారు, తొట్టె నర్సింగ్, రేషన్ డీలర్లు పంచాయతీ కార్యదర్శి ఇఫ్తాకారుద్దీన్, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న, కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చి, ఓట్లేసి గెలిపిస్తే నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సూచించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ విస్తత స్థాయి కార్యకర్తల సమావేశం సర్పంచ్‌లు గూడెల్లి అశోక్, గ్రామశాఖ అధ్యక్షులు బోయిని కుమార్, చట్ల సురేష్, వీరగోని రాజు, పల్లె రవి, యార రమేష్, అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనదక్షతతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపెడుతుందని విమర్శించారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఓటువేసే అధికారమిస్తే 6హామీలు అమలు చేస్తామని అంటున్న కాంగ్రెస్ పార్టీ 6నెలల క్రితం మోసపూరిత హామీలిచ్చి కర్ణాటకలో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదని ఆరోపించారు. అలాంటి మోసపూరిత హామీలు ఇస్తామంటున్న కాంగ్రెసును నిలదీయాలని



సూచించారు. నవంబర్ చివర్లో, డిసెంబర్ మొదటి వారంలో అసెంబ్లీ ఎన్నికలు జరగొచ్చని అన్నారు. తాను 3సార్లు, ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీగా ఉన్నానని నియోజక వర్గ అభివృద్ధికి రానున్న రోజుల్లో మరింత కషి చేస్తానని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఇప్పగూడెం, సముద్రాల, అక్కపల్లి గూడెం, రంగ రాయి గూడెం, జనగామ నియోజక వర్గంలో ఉన్నవని, ఈ గ్రామాల అభివద్ధిలో పాలుపంచుకోలేదని అన్నారు. ఆశీర్వదించి అవకాశమిస్తే ఓట్లేసి గెలిపిస్తే, నియోజక వర్గ ప్రజాభివద్ధి బాధ్యత తనపై ఉందన్నారు. తమ మద్దతు కూడగట్టుకునేందుకుతమ వద్దకు వచ్చానని చెప్పారు. బోయిని గూడెం కొత్త గ్రామపంచాయితీగా చేస్తానని, కోమటి గూడెం గ్రామాన్ని దత్తత తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోస్టు కార్యాలయం, బస్సు సౌకర్యం కోసం కృషి చేస్తానని అన్నారు. తనకేం వ్యక్తిగత ఎజెండా ఏమి లేదని, ప్రజల అభివద్ధే ఎజెండానని, తనను గెలిపిస్తే అభివద్ధితో పాటుగా, ప్రజలకు సేవ చేయాలనే తపన కల్గిన వ్యక్తినని అన్నారు. ఈప్రాంత గ్రామాలు ఓట్ల రూపంలో చూపిస్తే, అందుబాటులో ఉండి, అభివద్ధి మార్కు చూపిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, సీనియర్ నాయకులు బూర్ల శంకర్, గొడిశాల విజేందర్, ఏఎంసి వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ఉప సర్పంచ్ ఇమ్మడి హరిప్రసాద్, మాజీ సర్పంచ్ కుమార స్వామి, కొంకటి రమేష్, రైతు కో ఆర్డినేటర్ తోట వెంకన్న, ఎంపిటిసి నెలమంచ శైలజాజయ్ రెడ్డి, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

పొన్నాల వర్గం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మాజీ మంత్రి, టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు పట్టణ శాఖ అధ్యక్షుల ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని 10, 11 వార్డుల్లో ఇంటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి తదతరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు హామీలను గ్యారెంటీగా అమలు చేస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశిస్సులు కాంగ్రెస్ పార్టీకే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి, పిన్నింటి నారాయణరెడ్డి, నోముల రాజు, జక్కుల వేణుమాదవ్, మాజిద్, ఎంపిటిసి సలేంద్రి మహేశ్వరి శ్రీనివాస్, రంగు రవి, మహేశ్వరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను మోసం చేసిన కేసీఆర్

● పాలకుర్తిలో సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో ముదిరాజులను సీఎం కేసీఆర్ నమ్మించి మోసం చేశాడని ముదిరాజ్ సంగం రాష్ట్ర నాయకులు, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్నన్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ఆరోపించారు. ఈనెల 8న హైదరాబాదులో జరిగే ముదిరాజ్ సింహ గర్జన పోస్టర్ ను ముదిరాజ్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ల సదానందం, ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు చింతల యాదయ్య లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్రంలో 62 లక్షల మంది జనాభా కలిగిన ముదిరాజులకు ఎక్కడ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని విమర్శించారు. ముదిరాజులను మోసం చేసిన బిఆర్ఎస్ కు రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను లొంగదీసుకుని మోసం చేస్తుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ముదిరాజులను గుర్తించి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చే పార్టీలకే ముదిరాజులు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి, జనగామ నియోజకవర్గాల్లో ముదిరాజులు పోటీ చేసి విజయం సాధిస్తామని తెలిపారు. ఈనెల 8న హైదరాబాదులో జరిగే ముదిరాజ్ సింహ గర్జనకు ఈటెల రాజేందర్ బండ ప్రకాష్ కాసాని జ్ఞానేశ్వర్లు హాజరవుతున్నారని తెలిపారు. ముదిరాజ్ సింహ గర్జనను విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుండి ప్రజలు కుటుంబ సమేతంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సింహ గర్జన తో రాష్ట్ర ప్రభుత్వానికి ముదిరాజుల సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, ఓయూ నాయకులు ఎం సురేష్, మండల నాయకులు మామిండ్ల రమేష్ రాజా, దాసరి మధు, దుంపల సంపత్, జీడి సోమయ్య, మామిండ్ల యాకయ్య, రావిళ్ళ శోభన్, రేగుల కష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో పేదలకు లబ్ధి

బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



నవతెలంగాణ-పాలకుర్తి

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో అమలవుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి చేకూరుతుందని కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు అన్నారు. మండలంలోని విసునూరు, చీమల బావి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గురువారం రాఘవరావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ లో వేలాదిగా చేరుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరుచున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందిన ప్రతి ఒక్కరూ తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, సర్పంచ్ నకిర్త యాకయ్య, బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి బేజాడి సురేష్,నాయకులు ,వేన్నమనేని రమేష్ రావు, అడ్డూరి భూపాల్ రావు, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ ట్యూమర్ తొలగింపులో యశోద ఆస్పటల్ అరుదైన శస్త్ర చికిత్స

నూతన అధ్యాయానికి వరవడి

సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ కె ఎస్ కిరణ్



నవతెలంగాణ-జనగామ

ఫిట్స్ వచ్చిన రోగికి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి లో బ్రెయిన్ ట్యూమర్ అరుదైన శస్త్ర చికిత్సతో తొలగించి సరికొత్త అధ్యాయం లికించడం జరిగిందని సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ కె ఎస్ కిరణ్ న్యూరో ఎనస్తీషియా డాక్టర్ విశ్వనాథ్ లు అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైద్య వత్తిలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్స బ్రెయిన్ ట్యూమర్ తొలగింపు ఆపరేషన్ చేయడం అన్నారు. జనగామ పట్టణానికి చెందిన బండ మహేష్ ఫిట్స్ తో బాధపడుతూ వరంగల్ కు వెళ్లగా స్కానింగ్ తీసి అక్కడి వైద్యులు మెదడులో ప్రమాదకరమైన ట్యూమర్ ఉందని చెప్పారన్నారు. మెదడు కాండం చివరి వరకు వ్యాపించి ఉన్నట్లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నట్లు బాధిత మహేష్ తమకు చెప్పారని తెలిపారు. అదే రోగి హైదరాబాదులోని యశోద ఆసుపత్రి వైద్యం కోసం వచ్చారన్నారు. రోగి సంక్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ తొలగింపు శస్త్ర చికిత్సకు సరికొత్తగా నీరు నావిగేషన్ న్యూరో మోనిటరింగ్ అనే సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బ్రెయిన్ ట్యూమర్ తొలగింపుల్లో యశోద ఆసుపత్రి వైద్యులు సరికొత్త అధ్యాయాన్ని లిఖించారని తెలిపారు. అంతేకాకుండా ఈ నీరు నావిగేషన్ అనేది మెదడుకు జిపిఎస్ తో పోల్చబడుతుంది అన్నారు.ఈ ఆపరేషన్ ఎంఆర్ఐ సహాయంతో క్లిష్టమైన నాడి నిర్మాణం వ్యవస్థ దెబ్బతినకుండా ట్యూమర్ను తొలగించి సరికొత్త రికార్డు సష్టించారు అని తెలిపారు. భోగికి ఆపరేషన్ విజయవంతం కావడంతో రిస్క్ ను తగ్గించామన్నారు. ఈ అరుదైన శస్త్ర చికిత్సకు సహకరించిన యశోద ఆసుపత్రి యాజమాన్యం సౌకర్యాలు ఆసుపత్రి సిబ్బంది సహకారంతో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఇలాంటి ఆపరేషన్లను చేయడంలో యశోద ఆసుపత్రి ముందుంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ ఆర్ వెంకటాద్రి, అసిస్టెంట్ మేనేజర్ కాల్వ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి హాజరై పంచాయతీ కార్యదర్శులకు స్పోర్ట్స్ కిట్లను గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ , దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి ఉత్సాహవంతులైన క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను నిర్మించడం జరిగిందని, అదేవిధంగా 23 పరికరాలతో కూడినటువంటి సమగ్ర కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లను (ఒక్కొక్క కిట్ లో 75 టీ షర్టులు) తెలంగాణ ప్రభుత్వం అందించడం జరిగింది. కావున గ్రామాల్లోని యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారికి ఇష్టమైన క్రీడలలో రాణించి రాష్ట్రానికి మరియు దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ నాయక్ , ఎంపీటీసీ గండి మంగమ్మ యాదగిరి ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

రానున్నది కాంగ్రెస్ రాజ్యమే

● కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లతో బి ఆర్ ఎస్ బెంబేలు

ఏఐసీసీ కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో కుటుంబ రాచరిక పాలనను అంతమందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజా సంక్షేమ పాలన కోసం రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ రాజ్యమేనని ఏఐసీసీ కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గల మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ సారథ్యంలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీంలతో బీఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు బెంబేలెత్తుతున్నారని విమర్శించారు. అమలు చేసే హామీలను మాత్రమే కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిందని, తెలంగాణ రాష్ట్రం ప్రకటించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు విషం కక్కుచున్నారని తెలిపారు. 40 ఏళ్లుగా పాలకుర్తి, చెన్నూరు నియోజకవర్గం లో ఒకే సామాజిక వర్గం రాజ్యమేలుతుందని, ప్రశ్నించే ప్రజలపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు లేకపోవడం మంత్రి ఎర్రబెల్లి రాచరిక పాలనకు నిదర్శనం అన్నారు. ములుగు జిల్లా పర్యటనలో సీతక్కను గెలిపించి ఇక్కడి ప్రజలు తప్పు చేశారని మంత్రి ఎర్రబెల్లి ప్రకటించడాన్ని ఖండించారు. ములుగు తో పాటు ఏటూర్ నాగారం మండల కేంద్రాల్లో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఉన్నాయని, ములుగు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఇంటర్ ప్రభుత్వ కళాశాల ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీపై విషం కక్కుచున్న బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో గ్యారంటీ లేని పరిస్థితి ఉందని తెలిపారు. పది ఏండ్లుగా రాష్ట్రాన్ని దోచుకున్నారని, మరో ఐదు సంవత్సరాలు దోచుకోవడానికి దిగజారుడు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు



చూస్తున్నారని, బిఆర్ఎస్ పాలనను అంతమొందించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ది కుటుంబ పాలన అని, కాంగ్రెస్ పార్టీది ప్రజాస్వామ్య పాలన అని స్పష్టం చేశారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మ, రాణి రుద్రమదేవిలా పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ రాబోవు ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను విస్తతంగా ప్రచారం చేసి రానున్న ఎన్నికల్లో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని తెలిపారు. అధికారం శాశ్వతం కాదని ప్రజాసేవే ముఖ్యమని తెలిపారు. ప్రజాసేవ కోసం వచ్చిన ఝాన్సీ రెడ్డి పై మంత్రి ఎర్రబెల్లి కుట్రలు చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని మహిళలందరూ మంత్రి ఎర్రబెల్లి కుట్రలను తిప్పి కొట్టేందుకు ఝాన్సీ రెడ్డికి అండగా నిలబడి కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీతక్కకు ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, బండిపెల్లి మనమ్మ, బైకాని ఐలేష్, గాదేపాక భాస్కర్, మాదాసు హరీష్, మండల నాయకులు బొమ్మ గాని భాస్కర్ గౌడ్, బైరు భార్గవ్, అనుముల మల్లారెడ్డి, జలగం కుమార్, నీరటి చంద్రయ్య, కారుపోతుల శ్రీనివాస్, భూమండ్ల దండయ్య, బానోత్ రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలతో అధికార పార్టీలో గుబులు: కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో అధికార బిఆర్ఎస్ పార్టీలో గుబులు పుట్టిందని మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామ మండలంలోని వడ్లకొండ, గానుగుపహాడ్ గ్రామాల్లో పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను గడప గడపకు తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను గ్యారెంటీగా అమలు చేస్తామని చెప్పారు. మహిళలకు ప్రతి నెల రూ.2500, 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని, రైతులకు ప్రతి ఏటా 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు, వరి పంటకు బోనస్‌గా 5 వందలను అందిస్తామని, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తామని, ఇందిరమ్మ పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు 5 లక్షల సహాయం, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామన్నారు. వడ్లకొండ గ్రామానికి చెందిన యశోద అనే మహిళ తన కష్టాలను చెప్పుకోవడంతో అక్కడికక్కడే స్పందించి ఆమెకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన కాసర్ల యాదగిరి ఇటీవల మరణించగా ఆయన కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. కొర్నెపాక శ్రీనివాస్ ఇటీవల మరణించాడని తెలుసుకున్న ఆయన ఆర్థిక సహాయంతో పాటు వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు కూడా భరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లింగాల నర్సిరెడ్డి, చిర్ర సత్యనారాయణరెడ్డి, సర్వల నర్సింగరావు, వడ్లకొండ గ్రామ శాఖ అధ్యక్షులు దండెబోయిన ధర్మేంద్ర, సేవాదల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఎంపిటిసి మెరుగు బాలరాజు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ వేమళ్ళ సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకలు ఉడుత రవి, జిల్లేల సిద్దారెడ్డి, మాజీ సర్పంచ్‌లు భైరగోని చంద్రం గౌడ్, తాటి లక్ష్మినారయణ, సోషల్ మీడియా ఇంచార్జి పిట్టల సతీష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, ఆకుల లక్ష్మయ్య తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ దినోత్సవం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని కళ్లెం గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జెండాను శాఖ అధ్యక్షుడు మబ్బు ఉప్పలయ్య గురువారం ఎగరవేశారు జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం మాట్లాడుతూ కెవిపిఎస్ సంఘం ఏర్పడి అక్టోబర్ 2 1998 లో ఏర్పడింది నేటికీ 25 సంవత్సరాలు కావస్తుంది ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్లు సాధించింది 1235 జీవో ప్రకారం దళితులకు స్మశాన వాటికను సాధించింది జీవో నెంబర్ 12 కులాంతల వివాహాలు చేసుకున్న వారికి 2,50,000 రూపాయలను పోరాటం చేసింది 342 జీవ ప్రకారం దళితులకు 101 యూనిట్లు కరెంటును అందిస్తున్నది అదేవిధంగా ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 300 యూనిట్లను ఉచిత కరెంటు ఇవ్వాలని దళిత మహిళల పైన దాడులను దౌర్జన్యాల అరికట్టాలని గృహలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నుండి 10 లక్షల రూపాయలను మొత్తం 15 లక్షలు ఇచ్చి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, దళిత బంధు పథకంలో ఇప్పటికైనా అర్హులను గుర్తించి ఇవ్వాలని రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అధికారులు వారిని గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మబ్బు వెంకటేష్ హత్యా బేగం సుల్తానా సిరిగిరి కష్ణ సీనియర్ నాయకులు పల్లెర్ల శంకర్ మబ్బు జాను మబ్బు ఐల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో పత్రిక స్వేచ్ఛపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-నర్సింహులపేట



ఢిల్లీలో పత్రిక స్వేచ్ఛపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. పాత్రికేయులు ప్రజలకు నిజాన్ని నిర్భయంగా తెలియజేస్తే, దాన్ని తొక్కిపట్టడం కోసం ప్రభుత్వ పాలనకు అనుకూలంగా లేదనే దాని తన భావజాల వ్యాప్తి జరగట్లేదని ఆయన పేర్కొన్నారు. పాత్రికేయుల మీద దాడి చేస్తూ, తమ లాప్టాప్లను ధ్వంసం చేసి ఫోన్లను స్వాధీనం చేసుకొని ,ఉపా కేసులు పెడుతున్నటువంటి కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోడీ మతతత్వ నియంత్రిత్వానికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు పాత్రికేయ శ్రేయోభిలాషులు, ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నటువంటి అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని ఆయన కోరారు. ఆర్ఎస్ఎస్ మూలాలను ముందుకు తీసుకపోవడం కోసం తనకు అనుకూలంగా లేని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాను అన్నిటిని ధ్వంసం చేస్తూ, తన కనుసన్నల్లో పెట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికలలో బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలే పునరావృతం అయితే ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన పేర్కొన్నారు.

ప్రమోషన్లు బదిలీలు కలిపి నిర్వహించాలి

● టిపిటీఎఫ్ డిటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో

కలెక్టరేట్ వద్ద నిరసన


నవతెలంగాణ-జనగామ



ఉపాధ్యాయులకు ప్రమోషన్లు నిర్వహించకుండా కేవలం బదిలీలు నిర్వహించడం సరైనది కాదని ప్రమోషన్లు, బదిలీలు కలిపి నిర్వహించాలని టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమోషన్లు, బదిలీలు కలిపి నిర్వహించాలి, బదిలీ పొందిన ఉపాధ్యాయులు అందరినీ రిలీవ్ చేయాలి, 18 శాతం ఐ ఆర్ కల్పించాలనే డిమాండ్స్ తో టిపిటీఎఫ్, డిటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్య క్రమంలో టిపిటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ యాదగిరి, డిటీఎఫ్ జిల్లా బాధ్యులు యాదయ్య, అఫ్సర్ , టిపిటీఎఫ్ జిల్లా బాధ్యులు యం.డి.అంకుషావలి, బి.వెంకన్న, సత్యనారాయణ రెడ్డి, వై.వజ్రయ్య, కే.శ్రీరామ్, కనకయ్య జిల్లా బాధ్యులు ఎ.రాజారెడ్డి, యం. గణేష్, కే.రాజయ్య, నాగభూషణం, శివ కుమార్, లక్ష్మణ్ జి , వరప్రసాద్, శ్రీనివాస్, నాయకులు బి. ప్రవీణ్ , మారుతి ప్రసాద్, సత్తిరెడ్డి, కుద్దుస్, సీతారాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-తరిగొప్పుల



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దసరా పండుగకు కానుక బతుకమ్మ చీరలను మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ వీరేందర్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్, రమేష్ ,లావణ్య ఏఎన్ఎం రాధిక, ఆశా వర్కర్ స్వప్న, కరోబార్ అక్తర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-జఫర్ గడ్

ఇంటర్ విద్యార్థిని భవ్య శ్రీ ఘటన లో నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యాకన్న రాథోడ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని భవ్య శ్రీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి మౌనం పాటించారు..అనంతరం వారు మాట్లాడుతూ భవ్య శ్రీ ఘటనలో ఉన్న వారిని ప్రభుత్వం ఇంకా ఎలాంటి శిక్షలు వేయకుండా ఉండటం అనేది సిగ్గుచేటు అన్నారు..నిందితుల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని,అలాగే మళ్లీ ఏ అమ్మాయి కి ఇలాంటి సంఘటన జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అర్జున్..కళాశాల అధ్యక్షులు తెజు,మండల నాయకులు రవళి..జాను ,అరుణ్ కుమార్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ చేతల ప్రభుత్వం: ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని అన్ని రకాలుగా అన్ని వర్గాలకు వివిధ పథకాలను అందిస్తున్న గొప్ప సీఎం కెసిఆర్ అని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు .గురువారం మహబూబాబాద్ పట్టణంలోని 17వ వార్డులో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కి ప్రజలు కొలటాలతో స్వాగతం పలికారు. అనంతరం 15 ఎకరాలు ఆటో నగర్ కోసం ప్రభుత్వ భూమి కేటాయించిన సందర్భంగా మహబూబాబాద్ లో వివిధ ఆటోమొబైల్ యజమానులు, వర్కర్స్ భారీ ర్యాలీ తీయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అలాగే పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు ఏళ్ల వేళలా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ డా.రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఫరీద్, స్థానిక కౌన్సిలర్ యాళ్ల పుష్పలత రెడ్డి , కౌన్సిలర్లు, ఉన్నారు.

దళితబంధులో అన్యాయం

ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను అడ్డుకున్న దళితులు

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఇనుగుర్తి మండల కేంద్రంలో గురువారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని కి వస్తున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కారును ఇనుగుర్తి గ్రామ దళితులు నాగేల్లి సుధీర్, మంకాళి రాము. మంకాళి యాకన్న, పప్పుల అంజి, నాగేల్లి సుభద్ర, గుర్రం సులోచనలు నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో రాజకీయ నాయకులు జోక్యం వలన అర్హులైన దళితులకు రాకుండా తమ సొంత రాజకీయాల కోసం వారికి నచ్చిన వారికి ఇస్తున్నారని ఇప్పటికైనా ఎవరు దళితులో ఎవరు ధనికులో వివరణ తీసుకొని మాకు న్యాయం జరిగేలా చేయమని వినతి పత్రం అందజేశారు. అనంతరం శంకర్ నాయక్ వారితో గ్రామంలో ఉన్న ప్రతి దళితునికి దళిత బంధు వచ్చేలా చేస్తానని ఏలాంటి గొడవలకు కారకులు కాకండని వారితో చెప్పారు.

కేసీఆర్‌పై ప్రజలకు నమ్మకం ఉంది: ఎమ్మెల్యే రెడ్యానాయక్

- రూ.200 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మరిపెడ

ప్రజా సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన బడుగులకు బాసటగా నిలిచిన కేసీఆర్ కు ప్రజల పైన అపారమైన నమ్మకం ఉందని మరోసారి ముఖ్యమంత్రి కావడానికి ప్రజల ఆశీస్సులు ఉంటాయని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆశాభవం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని రాంపురం , ఎంకంపాడు, అజ్మీరతండా, ధరావత్ తండా, వాల్యా తండా, తానంచర్ల, మూలమర్రి తండా, గుండెపూడి, అబ్బాయి పాలెం, ఉల్లేపల్లి, తదితర గ్రామాలలో సుమారు 200 కోట్లు రూపాయలతో జరిగే పలుఅభివద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే డియస్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరాయంగా కషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఈ ఆపద వచ్చిన నేనున్నానంటూ వారికి సేవ చేస్తున్నాని పేర్కొన్నారు.

- మరిపెడ మున్సిపాలిటీలో

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని సైడ్ కాలవలు అంతర్గత రోడ్ల అభివద్ధి కోసం వాళ్ళు ఏరియాలో శంకుస్థాపన చేశారు. 10, 11, 12, 13, 14, 15 వార్డుల అభివృద్ధి కోసం మరిపెడ పాత ట్యాంకు దగ్గర శంకుస్థాపన చేశారు. అట్లాగే 7,8,9 వార్డుల అభివద్ధి కోసం ఇందిరా నగర్ కాలనీలో శంకుస్థాపన చేశారు.3,4,5,6 వార్డుల అభివృద్ధిపనులను, ఐదవ వార్డులోని హౌసింగ్ బోర్డులో శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే అంతర్గత రోడ్లు రహదారి వ్యవస్థ భారీగా మెరుగుపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఆయన వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్ రావు,ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటీసీ తేజావత్ శారద రవీందర్,మున్సిపల్ ఛైర్మన్ గుగులోతు సింధూర రవి నాయక్, పిఎసిఎస్ ఛైర్మన్?? చాపల యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీగాదె అశోక్ రెడ్డి ,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తాళ్ళపల్లిశ్రీనివాస్ ,ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు తాళ్ళపల్లి రఘు,మాజి ఎంపిపి వెంకన్న,మాజి జెడ్పిటీసీ బాల్నె మాణిక్యం, వైస్ ఛైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాంపల్లి రవి, గ్రామ ఎంపీటీసీ కొమ్ము నరేష్ , పులుసు రజిత చిరంజీవి,మాజీ మరిపెడ సర్పంచ్ పానుగోత్ రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, సర్పంచులు ఆర్ లావణ్య, తొప్పెట్ల ఉప్పలమ్మ, అజ్మీర దేవిక, తేజావత్ జంకి, దిగజార్ల శ్వేత, జినకమణి, సిహెచ్ ప్రభాకర్, పి ఆర్ ఏ ఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఏ ఈ శివకుమార్, వార్డ్ కౌన్సిలర్లు ,బిఆర్ఎస్ గ్రామాల అధ్యక్షులు బందు పరశురాములు, సీత వెంకన్న, నారం రెడ్డి వెంకట్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.





పాలకుల విధానాల వల్లే సంక్షోభంలో వ్యవసాయ రంగం

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుల విధానాల మూలంగా సంక్షోభంలో కూరుకుపోయిన వ్యవసాయ రంగాన్ని స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం పాటించలేదని సిపిఐ (ఎంఎల్)ప్రజాపంద తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రజల ఆహార అవసరాలను దష్టిలో పెట్టుకుని, దిగుమతులు తగ్గిస్తూ స్వయం సమృద్ధి కావాలని, జీవితాంతం పాలకులకు, ప్రజలకు సూచనలు ఇచ్చిన ఎమ్మెస్ స్వామినాథన్ ఇక లేడని అన్నారు. ఆయన తదనంతరం కూడా ఆ సూచనలను అమలు చేయటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం సరికాదని అన్నారు. వ్యవసాయ రంగ సంక్షోభానికి మూల కారణాలను పరిశీలించి పరిష్కారాలను చూడకుండా కంటి తుడుపు చర్యలు లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. సమీపంలో రానున్న ఎన్నికలను యుద్ధ రంగం గా మార్చి మరోసారి అధికార పీఠం కోసం అప్పుల పాలయే హామీలను ఇస్తున్నారని ఆరోపించారు. పథకాలు గాని ప్రణాళికలు గాని లేకుండా అప్పులు తెచ్చి కొప్పులు పెట్టటం అనే చందంగా పాలకుల తీరు ఉండటం అప్రజాస్వామికమని అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు ఆలోచించి మెరుగైన పరిపాలన అందించే వారికి ఓటు ద్వారా మద్దతు ఇవ్వాలని తెలిపారు. విప్లవ కమ్యూనిస్టు ప్రజాస్వామిక లక్షణాల ప్రాతిపదికన ఎన్నికలలో నిలబడనున్నామని వారిని ప్రజలు ఆదరించాలని గుమ్మడి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ (ఎమ్మెల్)ప్రజాపందా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి,సీనియర్ పార్టీ జిల్లా నాయకులు ములుకూరి జగ్గన్న, తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, జిల్లా నాయకులు బిళ్ళ కంటి సూర్యం, ఐఎఫ్టియు నాయకులు కొయ్యల శ్రీనివాస్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి భూక్య సంతోష్, జిల్లా కోశాధికారి ఎస్.కె జావిద్ తదితరులు పాల్గొన్నారు.



స్వయం ఉపాధి కల్పించడమే ధ్యేయం

- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం పెద్దవంగర, చిట్యాల గ్రామాల్లోని రైతు వేదికలో నాలుగో విడత కుట్టు శిక్షణ శిబిరాలను ఆమె ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. శిక్షణతో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తూ, ఉచితంగా మిషన్ అందిస్తున్నామని తెలిపారు. గత సుదీర్ఘకాలంగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విస్తత స్థాయిలో సేవలు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం మంత్రి ఎర్రబెల్లి కషి చేస్తున్నాడని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం నరేంద్ర కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, సర్పంచులు వెనుకదాసుల లక్ష్మి, కేతిరెడ్డి దీపిక రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, ఎర్ర సబిత, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, బొమ్మెరబోయిన రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, ఉపసర్పంచులు శ్రీరామ్ రాము, ఈదురు లచ్చమ్మ, నాయకులు పల్లపు పరమేష్, సీసీలు పద్మ, సుధాకర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

- బీఆర్ఎస్ తోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి
- మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-ఇనుగుర్తి



ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని కోమటిపల్లి, తారా సింగ్ తండా, కట్టు కాలువ తండాలో గురువారం ఆయన పలు అభివృద్ధి పనులకు 8 కోట్ల రూపాయలతో గ్రామాల అభివద్ధికి శంకుస్థాపనలు చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రం యువతకు కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లను. వడ్డెర కులస్తులకు ఐదు లక్షలతో కుల సంఘ కమిటీ హాల్ను ప్రకటించారు. కోమటిపల్లి లో బతుకమ్మ చీరలు ,తార సింగ్ తండాలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో శంకర్ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే రాష్ట్రంలోని అన్ని గ్రామాలు సమగ్రంగా అభివద్ధి చెందుతూ నట్లు తెలిపారు, కెసిఆర్ ముఖ్య మంత్రిగా ఉండడం మన అదష్టం అన్నారు. సీమాంధ్ర పాలనలో కరెంటు కష్టాలతో తెలంగాణ రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. సీఎం కేసీఆర్ 24 గంటల నాణ్యమైన కరెంట్ కాళేశ్వరం ప్రాజెక్టుతో గోదావరి జలాలను అందిస్తుండడంతో వ్యవసాయం పండుగ లాగా మారిందన్నారు, దళిత బంధు లాంటి పథకాన్ని ప్రతి దళితునికి అందిస్తానని గహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ ఇలాంటి పథకాలు అర్హులైన అందరికీ కల్పిస్తానని సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమానికి ఇనుగుర్తి మండల తాసిల్దార్ సూర్యనారాయణ, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, పి టి సి రావుల శ్రీనాథ్ రెడ్డి కేసంద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ కముటం శ్రీను , టిఆర్ఎస్ కే చంద్రం మండలం అధ్యక్షులు నజీర్ అహ్మద్, మాదారపు సత్యనారాయణ, కేసముద్రం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, నీలం యాకయ్య సపవత్ శంకర్ నాయక్, మామిడి శోభన్, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ఎంపీటీసీ, వార్డ్ మెంబర్లు, సోషల్ మీడియా నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండీ.ఖాసీం

నవతెలంగాణ-గూడూరు



మూడోసారి మహబూబాబాద్ ఎమ్మెల్యే గా బానోత్ శంకర్ నాయక్ గూడూరు మండలం నుండి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపిస్తామని మహబూబాబాద్ జడ్పీక్ ఆప్షన్ మెంబర్ ఎండి కాసిం అన్నారు గురువారం మండల కేంద్రంలో తన గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాసిం మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో అభివద్ధి చెందక ఎనకబడి తెలంగాణను ఎంతో అభివద్ధి చేసిన ప్రధాత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు బంగారు బాటలు వేస్తున్నారని ఆ క్రమంలో మహబూబాబాద్ నియోజక వర్గంలోని గూడూరు మండలానికి ఎన్నో నిధులు కేటాయించి ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వం దన్నారు గూడూరు మండలంలో వెనుకబడ్డ ప్రాంతాలైన పలు గ్రామాలకు నిధులు 20 కోట్లతో నిధులు కేటాయించి పలురోడ్లను అభివద్ధి పనులు చేస్తున్నారన్నారు ఎన్నో అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల చేరువన ముద్ర వేసుకుంటున్న ప్రభుత్వాన్ని చూసి ఓర్వని కొందరు కుట్ర పుడుతా ఆరోపణలు చేస్తున్నారని సరికాదని అన్నారు రానున్న రోజుల్లో ఎన్నికల్లో ప్రజలు తప్పక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ఆరవీరన్న, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, రహీం పాషా, హరీష్ స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

స్థానికంగా ఉండని వైద్య అధికారులపై చర్యలు తీసుకోవాలి

- వైద్యాధికారి అవినాష్, ఏఎన్ఎం కళావతిని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-గార్ల



మండలంలో ప్రజలు విష జ్వరాల ప్రభా వంతో రోగలతో ఇబ్బందులు పడు తుంటే వైద్యాధికారులు మాత్రం స్థానికంగా నివాసం ఉండకుండా రాకపోకలు సాగిస్తూ సమయపాలన పాటించడం లేదని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి సక్రు, ముల్కనూర్ ఎంపీటీసీ మాళోత్ వెంకట్ లాల్ , బిఎస్పి మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న లు అన్నారు. మండలంలోని ముల్కనూరు పిహెచ్ సి ఆసుపత్రి వైద్య అధికారులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని,వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి ప్రజలకు వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం, న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో గ్రామస్థులు, రోగులతో కలిసి గురువారం పిహెచ్ సి ఎదుట పికెటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయపాలన పాటించడం లేదని సంబంధిత అధికారులను వైద్య సిబ్బందిని అడిగితే ఫీల్డ్ లో ఉన్నామని కుంటి సాకులు చెబుతూ సమయపాలన పాటించడం లేదని మండిపడ్డారు. వరంగల్ నుంచి రాకపోకలు సాగిస్తున్న వైద్యాధికారి అవినాష్ ను సస్పెండ్ చేయాలని, ఆశ కార్యకర్తల పై వేధింపులకు పాల్పడుతున్న ముల్కనూరు ఏ ఎన్ యం కళావతిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఆందోళన చేస్తున్న సమాచారాన్ని అందుకున్న జిల్లా వైద్య అధికారి అంబరీష పిహెచ్‌సికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడుతూ తక్షణమే డాక్టర్ అవినాష్ ను బదిలీ చేస్తున్నట్లు, సమయపాలన పాటించకుండా విధులలో నిర్లక్ష్యం వహిస్తూ సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది ని మరో ప్రాంతానికి బదిలీ చేస్తామని హమి ఇవ్వడంతో అందోళన విరమించారు. ఈ అందోళన లో అయా పార్టీ ల నాయకులు,గ్రామస్థులు వి.వెంకటేశ్వర్లు, జె.సత్యం, బి.లోకేశ్వరావు, కె.మహేశ్వరావు, బి.ఉపేందర్ రెడ్డి, ఆర్.శ్రీను, జె.వెంకన్న, యం.లోకేష్, సాగర్ బాబు,శ్రీ కాంత్, కష్ణ మూర్తి, శివ,వీరన్న, రాజా, సూజన్ ప్రసాద్,పట్టాభి, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట జీఎంపీఎస్ ఎస్ ధర్నా



నవతెలంగాణ-మహబూబాబాద్

రెండో విడత గొర్రెల పంపిణీ చేయకపోతే గొల్ల కురుమల రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం రెండో విడత గొర్రెల పంపిణీ నీ నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగాపోలీసులకు గొల్ల కురుమలకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. గొర్రెల పెంపకం దారులు అందరూ కలెక్టరేట్ గేట్ల ముందు కేటాయించి నినాదాలు చేశ్వారు.. కలెక్టర్ బయటికి రావాలని ఎండలో గొల్ల కురుమలు రెండు గంటల పాటు ధర్నా చేశారు గొల్ల కురుమలను అరెస్టు చేయడం కోసం పోలీసులు ప్రయత్నం చేయగా ఇరువు వర్గాల మధ్య తోపులాట ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిఎంపిఎస్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడత రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్ష మంది గొల్ల కురుమలు అప్పులు చేసి బంగారం కుదరపెట్టి అధిక వడ్డీలకు తెచ్చి 43,750 రూపాయలు డీడీలు కట్టి గొల్ల కురుమల రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వ మాత్రం నమ్మకు నీరుతున్నట్టుగా వ్యవహరిస్తుందని ఇలా వివరించడం విడ్డూరమని వారు అన్నారు. నిజంగా గొల్ల కురుమలను ఈ ప్రభుత్వం అభివృద్ధి చేయాలనే ఉద్దేశం ఉంటే ఎన్నికల కోడ్ ముందే సబ్సిడీ డబ్బులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో విడత గొర్రెల పంపిణీ వెంటనే పూర్తి చేయాలని, లేనియెడల అక్టోబర్ 9వ తేదీన హైదరాబాద్ పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయం ముందు వేలాది మంది గొర్ల గొరుమలతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ ద్రావిడ్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సుధాకర్, మౌబాద్ ఐదవ వార్డు కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, సెలగోళ్ల మల్లయ్య ఇమ్మడి గోవింద్ మెట్ల మోహన్ రావు, చిన్నాలకట్టయ్య, గాడిదల సోమలింగం, ఉడుగుల ఐలయ్య, ఎర్రబోయిన మురళి, రాము, కోడి మురళి గంద్రకోటి కుమార్, దేవన బోయిన మల్లయ్య సోనబోయిన లింగయ్య, రఘు యాదవ్ భయ శీను , లింగయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల దీక్షకు జెడ్పీ చైర్మన్ కోరం మద్దతు

నవతెలంగాణ-బయ్యారం



మండల తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా చేపట్టిన దీక్షా శిబిరాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య సందర్శించి కాంగ్రెస్ పార్టీ తరుపున వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ..తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న విద్యార్థులను, ఉద్యమ కారులను ముఖ్యమంత్రి కెసిఆర్ తడిగుడ్డతో గొంతులు కోసారని వ్యాఖ్యానించారు. తెలంగాణా ప్రభుత్వం తక్షణమే ఉద్యమ కారుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, వారికి నెలకు 25,000 రూపాయల గౌరవ వేతనం అందించాలని, ప్రతీ ఒక్క అమరవీరుల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఉద్యమకారులను హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసలయ్య పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, రమణమ్మ ఉప సర్పంచులు పాండు రాజు, గుంజా వీరాస్వామి, ఎంపీటీసీ సనప సోమేష్, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, నందగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, పూసం రమేష్, బొగ్గారపు నాగేశ్వరరావు, పోతుగంటి సుమన్, మండా నాగరాజు, బానోత్ నాగరాజు, వజ్జ సుజాత తదితరులు పాల్గొన్నారు.


నిబంధనల మేరకే స్క్రాప్ అమ్మకం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో కళాశాల ప్రిన్సిపల్ స్వప్న గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే స్క్రాప్ అమ్మకం అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని గురుకుల నియమ నిబంధనల ప్రకారమే కమిటీ వేసుకుని స్క్రాప్ ని అమ్మి వేయడం జరిగిందని అమ్మగా వచ్చిన మొత్తం రోక్కమును పాఠశాల ఖాతాకు జమ చేశామని ఇదంతా కమిటీ సభ్యుల సమక్షంలోనే జరిగింది .నియమ నిబంధనల ప్రకారమే ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చేశామని తెలిపారు ఇలాంటి నిరాధారమైన వార్తలు రాయడం వల్ల నిజాయితీగా పని చేసేవారు మనస్థాపానికి గురై పాఠశాలలో జరగవలసిన విద్యా కార్యక్రమాలపై సరైన దృష్టి సాధించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థులకు గదులు కొంత ఇబ్బంది అవుతున్న క్రమం లో అధికారులకు సమాచారం ఇచ్చి స్క్రాప్ రూం ని విద్యార్థులకు వసతి కల్పించడం కోసం ఖాళీ చేయించామని తెలిపారు.

తేలిన ఓటర్ల లెక్క.. ఓటరు తుది జాబితా విడుదల

నవతెలంగాణ-తొర్రూరు



రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక ఓటర్లు జాబితా సవరణ-2023 ను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. 100 పాలకుర్తి నియోజ కవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో రెండు లక్షల 430 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఒక లక్ష 22వేల 40 మంది ఓటర్లు పురుషులు కాగా, ఒక లక్ష 21 వేల 682 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు. మొత్తం నియోజకవర్గంలో 294 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. తొర్రూరు మండలంలో 74 పోలింగ్ బూతులు ఉన్నాయి. మొత్తం 64 వేల 109 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1లక్షా 22వేల40 మంది పురుష ఓటర్లు ఉండగా, ఒక లక్ష ఇరవై ఒక్క వేల 682 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మహిళల కంటే 358 మంది పురుష ఓటర్లు అధికంగా ఉన్నారు. రాయపర్తి మండలంలో 52 పోలింగ్ బూతులు ఉండగా మొత్తం 43 వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 21 వేల 952 మంది పురుషులు కాగా 21 వేల 876 మంది స్త్రీలు ఉన్నారు. పెద్ద వంగర మండలంలో 31 పోలింగ్ బూతులు ఉన్నాయి. మండలంలో మొత్తం 24 వేల269 ఓటర్లు ఉన్నారు. 12వేల 115 మంది పురుషులు కాగా, 12వేల 154 మంది స్త్రీలు ఉన్నారు. కొడకండ్ల మండలంలో 36 పోలింగ్ బూతులు ఉన్నాయి. మొత్తం 27వేల 76 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 13వేల 609 మంది పురుషులు కాగా, 13 వేల 465 మంది మహిళలు ఉన్నారు. దేవరుప్పుల మండలంలో 41 పోలింగ్ బూతులు ఉన్నాయి. మొత్తం 35 వేల20మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 17 వేల 740 మంది పురుషులు, 17 వేల 280 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తి మండలం లో 60 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి. మొత్తం 49 వేల 428 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 24 వేల 813 మంది పురుషులు కాగా, 24 వేల 615 మంది స్త్రీలు ఉన్నారు.



ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కృషి చేయాలి

ఎంపీపీ ఈదురు రాజేశ్వరి

నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కార్యకర్తలు కషి చేయాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. గురువారం చిట్యాల గ్రామానికి ఉపాధి హామీ కూలీలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా లంచ్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మంత్రి ఎర్రబెల్లి తోనే పాలకుర్తి నియోజకవర్గం అన్ని విధాల అభివద్ధి చెందుతుందని చెప్పారు. గత ప్రభుత్వాల హయాంలో గ్రామాలు అభివద్ధికి నోచుకోలేదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతత్వంలో గ్రామాల రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శులు రాజు, వార్డు సభ్యులు ఆవుల వసంత కొమురెల్లి, ఈదురు మంజుల, ఆవుల సోమన్న, ఈదురు వెంకటయ్య, మొగులగాని హరీష్, పల్లపు పరమేష్, దేశెట్టి మహేష్, సీఏలు రాయిపల్లి మమత, తోట స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తప్పిదంతో.. ప్రజా ప్రతినిధుల మధ్య వైరం

నవతెలంగాణ-నర్సింహులపేట

ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమే లేక అధికారుల నిర్లక్ష్యమే కానీ ఎస్సీ హాస్టల్ కి వెళ్లే విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ కు వెళ్లే దారిలో మోరీలను సర్పంచ్ రజిత, స్థానిక అధికారులతో కలిసి నాలుగు మోరీలను వేశారు. ఈ పనిని జులై 2022న సర్పంచ్ పనులను చేయించారు. ప్రజా ప్రతినిధులైన సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య వార్ నడుస్తుంది. సర్పంచ్ రజిత గత ఏడాది క్రితం మోరీలు వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో పనిచేసిన ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కలిసి అట్టి మోరిలను తీసివేసినట్లు తెలుస్తోంది. గ్రామ ప్రథమ పౌరురాలైన సర్పంచ్‌కి కనీసం సమాచారం ఇవ్వకుండా ఆ ఇద్దరు అధికారులు మోరీలు తీసివేసినట్లు సమాచారం. మోరీలు వేసినట్లు సర్పంచి చెప్పగా, ఉప సర్పంచ్ సంతకం పెట్టట్లేదని ఆమె ఆరోపించారు. ఆమె చేసిన ఆరోపణలను ఉపసర్పంచ్ ఖండించారు. ఇద్దరి అధికారుల వల్ల, ఇద్దరి ప్రజాప్రతినిధులకు వైరం ఏర్పడినట్లు సమాచారం. అధికారుల తప్పిదంతో ఇద్దరు ప్రజా ప్రతినిధులు మధ్య వైరం ఏర్పడింది. ఈ సమస్యకు పరిష్కారం అధికారులే వెతికి సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అధికారులు బిల్లును ఏరకంగా ఇప్పిస్తారో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

- బాధితులను ఆదుకోవాలి : గ్రామస్తులు



నవతెలంగాణ-చిట్యాల

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్తులు ఆరోపించారు గురువారం మండల కేంద్రంలోని ర గ్రామపంచాయతీలోని వెంకటరావుపల్లి సి పరిధిలో వెటర్నరీ హాస్పిటల్ దగ్గర గల ముషపూరి రమేష్ స్వగహముపై ఉన్న 11 కెవి లైన్ కారణంగా స్లాబ్ పైకి వెళ్లి కింద పైప్ లైన్ వేయడానికి పైపులు దించుతున్న క్రమంలో 11 కేవీ లైన్ వైర్ ఐరన్ పైపు షార్ట్ సర్క్యూట్ అయి అగ్ని ప్రమాదం సంభవించడం వలన తీవ్ర గాయాలకు గురై ప్రస్తుతం హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతున్నాడు గతంలో కూడా ఈ 11 కేవీ ద్వారా మరో ముగ్గురు ప్రమాదానికి గురై ఒకరు మరణించడం జరిగిందని పేర్కొన్నారు ఈ ప్రమాదానికి గురైనందువలన ట్రాన్స్కో డిపార్ట్మెంట్ వారు బాధ్యత వహించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

ఫొటో టెక్ ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు ఎండి రఫీ



నవతెలంగాణ-గణపురం

ఈ నెల 6.7.8.తేదీలలో హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కేబిఆర్ కన్వెన్షన్ హల్ లో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటోటెక్ సంస్థ నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు ఎండి రఫీ అన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలో ఫోటో టెక్ వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి షేఖ్ మదార్, ప్రధాన కార్యదర్శి ఇంజపల్లి కిరణ్, మూరె రాజు నాగపురి శ్రీనివాస్ గౌడ్, అంకం రాజు, రౌతు కిషోర్ వొడ్డేపల్లి శ్రీను, ఇంజపెల్లి కష్ణ, రాజ్ పురోహితు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడారం సమ్మక్క సారలమ్మ ప్రధాన పూజారి

సిద్ధబోయిన లక్ష్మణ్‌రావు మృతి



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో జరిగే సమ్మక్క-సారక్క మహా జాతర పూజారి సిద్ధబోయిన లక్ష్మణ్ రావు(48) అనారోగ్యంతో గురువారం ఉదయం మతి చెందారు. గత నెల రోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించి చికిత్స అందించారు. అనంతరం ఇంటి వద్దనే ఉంటూ మందులు వాడుతున్నాడు. రెండు రోజుల క్రితం నుంచి లక్ష్మణరావు జ్వరం రావడం తో స్థానికంగా వైద్యం పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో గురువారం ఉదయం మృతి చెందాడు. పూజారి లక్ష్మణరావు కు భార్య అనిత, పిల్లలు సౌమ్య, నితిన్ లు ఉన్నారు. పూజారి లక్ష్మణరావు మతి విషయం తెలుసుకున్న గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చుతూ ప్రకటన విడుదల చేశారు.

అంత్యక్రియలకు హాజరైన ప్రముఖులు

మేడారం సమ్మక్క, సారలమ్మ ప్రధాన పూజారి సిద్ధబోయిన లక్ష్మణరావు మతి తెలుసుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు మృత దేహం వద్దకు చేరుకున్నారు. పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, స్థానిక తాసిల్దార్ తోట రవీందర్, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, హనుమకొండ బ్రాంచ్ ఎల్ఐసి ఏబీఎం చేల సత్యం, మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కాక లింగయ్య, స్థానిక సర్పంచ్ చిడం బాబురావు, పూజారి సిద్ధబోయిన స్వామి, కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పీరీల వెంకన్న,



ఎండోమెంట్ అధికారులు పాల్గొని పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన అంతిమయాత్ర శుభయమానంగా జరిగింది. గ్రామంలోని గ్రామ పెద్దలు, ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ క్రీడా కిట్లు, బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం కేసీఆర్ క్రీడా కిట్లు, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రాణిబాయి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జెడ్పీటీసీ గుడాల అరుణతో కలిసి ఎంపీడీవో రవీంద్ర నాథ్ హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ నిధుల కింద మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పూర్తి అయినట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా 18 గ్రామపంచాయతీలకు కేసీఆర్ క్రీడా కిట్లు వచ్చాయని, వాటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దసరా సెలవుల్లో క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యమును పెంచుకునేటకు వినియోగించుకునే విధంగా ఆయా గ్రామపం చాయతీలో సర్పంచులు చొరవ తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీపీ రాణిబాయి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా కిట్లను వినియోగించుకొని క్రీడా నైపుణ్యము పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ లక్ష్మీరాజయ్య మాట్లాడుతూ 6 అక్టోబర్ 2023 నుండి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రేషన్ షాపు డీలర్ల వద్ద బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీఓ ప్రసాద్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, తదితరులు, పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న ఎమ్మెల్యే

- భూపాలపల్లి-పరకాల ప్రధాన రహదారిపై రాస్తారోకో

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం మైలారం గ్రామంలోని 205 సర్వేనెంబర్ భూమిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కబ్జా చేస్తున్నాడని గాంధీనగర్ భూపాలపల్లి-పరకాల ప్రధాన రహదారిపై భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. మైలారం గుట్టపై కన్నేసిన స్థానిక ఎమ్మెల్యే సొంత లాభాల కోసం కంపెనీలను కట్టడం కోసం నిరుపేదలకు ఇంటి స్థలం లేని వారికి ఇవ్వకుండా అక్రమించుకుంటున్నాడన్నారు. వందల ఎకరాల భూములను ఆక్రమిస్తున్నాడాన్ని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిని కంపెనీ కొరకు కేటాయించకుండా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిపిచ్చి పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పదేండ్లుగా ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలను ప్రశ్నించే వ్యక్తులపై అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసులు పెడుతున్నారని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. మండలంలోని సుమారు 2500 మంది నిరుపేదలు ఉన్నారన్నారు. మైలారం గుట్టలోని భూములను ఇండ్ల స్థలాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు. ఎంపీపీ కావటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, గాంధీనగర్ సర్పంచ్ మాదం మమత సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.





ఆశాల భారీ ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా

- ఫిక్స్‌డ్ వేతనం రూ.18000 ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి

రత్నం రాజేందర్



నవతెలంగాణ - ములుగు

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ. 18000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి ఇతర సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేపట్టారు. ములుగు జిల్లా కేంద్రంలో 450మందింతో డీఎల్ ఆర్ ఫంక్షన్ హల్ నుండి భారీ ర్యాలీ చేపట్టారు. ప్రధాన రహదారి మీదుగా కలెక్టర్ ఆఫీస్‌కు చేరుకుని మహా ధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ హాజరై మాట్లాడారు. ఆరోగ్య తెలంగాణ కోసం నిరంతరం పనిచేస్తున్న ఆశాలు 11 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చోద్యం చూడడం సరికాదన్నారు. ఆశాలతో చర్చలు జరిపి కనీస వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వం దిగొచ్చేదాకా ఉద్యమాలు చేస్తామని అన్నారు. ప్రజా ప్రతినిధులకు లేని పారితోషికాల పద్ధతి ఆశా లకు ఎందుకు అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆశాలకు కూడా ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, ప్రమాదబీమా, ఏఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు 30 మార్కులు వేయిటేజ్ కలుపాలని అన్నారు. నాయకులు గుండెబోయిన రవిగౌడ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, చుంచు మంజుల, ప్రభావతి, నాగమణి, గుండమిది. వెంకటేశ్వర్లు, మడె రవి, దేవి, సత్యవతి, సరిత, పాపా,సంధ్య,రాజ్యలక్ష్మి, రమాదేవి, శ్రావ్య, చంద్రావతి, వసంత, మాధవి, సంధ్య, సుధ, రాధ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ :జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కేంద్రంలో ఆశ వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 11వ రోజు కొనసాగింది. సమ్మెలో కూర్చొని 11 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఆశల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కాళేశ్వరం, అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి వారికి స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తోంది. మండలంలోని మల్లారం, కొండంపేట, కొయ్యుర్, చిన్నతూండ్ల, ఇప్పలపల్లి గ్రామాల్లోని గ్రామపంచాయతీల ఆవరణలో సీఎం స్పోర్ట్స్ కిట్స్‌ను ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు అందజేశారు. సర్పంచ్‌లు గొనె పద్మ శ్రీనివాసరావు, అడ్డూరి కుమారస్వామి, సిద్ది లింగమూర్తి, అక్కల రాజేశ్వరి,పులిగంటి మమత నర్సయ్య ఎంపీటీసీలు అవిర్నేని ప్రకాష్‌రావు, ఏనుగు నాగరాని, కార్యదర్శులు రాజు యాదవ్, ప్రసాద్, కుమారస్వామి, సరిత, సమ్మరాజు పాల్గొన్నారు.



మానసికోల్లాసానికి క్రీడలు : సర్పంచ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం క్రికెట్ క్రీడాకారులతో సర్పంచ్ శ్రీపతిబాపు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. యువతరం ఆలోచన మేరకు దసరా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు సర్పంచ్ శ్రీపతిబాపు తెలిపారు. శారీరక, మానసిక ఆనందానికి, ఉల్లాసానికి క్రీడలు అవసరమని అన్నారు. యువతను సన్మార్గంలో నడిపించడానికి క్రీడలు దోహదపడుతాయని అన్నారు. ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు అలీం ఖాన్, నాయకులు చాగర్ల రాజు, శీలం లక్ష్మణ్, అన్వర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై దేవేందర్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


డెంగ్యూతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మంగపేట

డెంగ్యూ జ్వరంతో ఇప్పాల నారాయనమ్మ (75) అనే మహిళ బుధవారం రాత్రి మృతిచెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు నారాయనమ్మ గత వారం రోజులుగా జ్వరంతో భాద పడుతోంది. జ్వరం తగ్గక పరిస్థితి విషమించగా సాయంత్రం ఏటూరునాగారం లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు.

వంట కార్మికుల బిల్లులు చెల్లించే వరకు సమ్మె

- మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మధ్యాహ్న భోజన వర్కర్స్ పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించేంతవరకు సమ్మె విరమించేది లేదని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె గురువారం 16వ రోజు కొనసాగింది.డీఈవో, ఎంఈఓ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. కొరిమి సుగుణ హాజరై మాట్లాడుతూ.. అప్పులు తెచ్చి వంటలు వండి పెట్టిన వర్కర్స్ అప్పుల పాలై దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ విడుదల చేస్తున్నారే తప్ప కార్మికుల అకౌంట్‌లో డబ్బులు వేయడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.600 చెల్లించిన విధంగానే కార్మికులకు వేతనాలు చెల్లించాలని అన్నారు. వంట గ్యాస్, కోడిగుడ్లు సరుకులను, ప్రభుత్వమే సరఫరా చేసి తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధికార ప్రతినిధి మెరుగు రమేష్, వంట కార్మికులు వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవాని, భాగ్య, రజిని, రజిత, సరస్వతి, సుగుణమ్మ పుష్ప, పద్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వినూత్న నిరసన

నవతెలంగాణ-మహాదేవపూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోపోవడంతో నిరవధిక సమ్మెలో కూర్చున్న విషయం విధితమే. మహాదేవపూర్ మండలం కేంద్రంలో గురువారం బస్టాండ్ వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ మండల అధ్యక్షురాలు కల్వపల్లి శారద ఆధ్వర్యంలో చెవిలో పువ్వుపెట్టుకుని వినూత్న నిరసన తెలిపారు. కార్మికులకు పెంచిన జీతం ఇంతవరకు ఇవ్వలేదన్నారు. పెండింగ్ బిల్లులు కూడా విడుదల కావడం లేదన్నారు. పెరిగిన వేతనాలకు బడ్జెట్ కేటాయించి చెల్లించాలని, పెండింగ్ బిల్లులు, గుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత మెనూ కొనసాగించాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే సమ్మెను విరమించేది లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు మల్లమ్మ, పార్వతి, చిర్ర వెంకటమ్మ షకీరా, సుజాత, పద్మ, కోట పద్మ, పోషక్క, సరోజణ, లావణ్య, తదితరులు ఉన్నారు.

పెంచిన వేతనాలు ఇచ్చే వరకు సమ్మె..

నవతెలంగాణ - ములుగు

వంట కార్మికులకు పెంచిన వేతనాలు ఖాతాలలో జమ చేసేవరకు సమ్మె కొనసాగుతుందని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి అన్నారు. గురువారం 16వ రోజు సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. ప్రభుత్వం స్పందించి పెంచిన వేతనాలను కార్మికుల ఖాతాల్లో జమ చేసే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఏఐటీయూసీ నాయకులు జేరిపోతుల పైడిబాబు, శ్రీనివాస్, ఉమాదేవి, లక్ష్మి ,రవీంద్ర లలిత, రమ్యకష్ణ, రజిత, సూరమ్మ కౌసల్య, లక్ష్మి, భాగ్య, పద్మ, స్వరూప, పద్మ, సౌందర్య, లక్ష్మి, రజిత, సునిత, పద్మ, రాజక్క తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలకు ధీటుగా పల్లెల్లో అభివృద్ధి

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పట్టణాలకు ధీటుగా పల్లెల్లో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు చే యలేని అభివృద్ధి సీఎం కేసీఆర్ చేసి చూపించా రని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు నమ్మకుండా చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఏ గ్రామం నుండి ఎక్కువ మెజార్టీ ఓట్లు వస్తే ఆ గ్రామానికి రూ.10లక్షల నగదు పురస్కారాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. తహసీల్దార్ సునీత, ఎంపీపీ సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య చిట్యాల మార్కెట్ చైర్మెన్ కొడారి రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతి రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్య క్షుడు చదువు అన్నారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరసిం గారావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సింగాపూర్‌లో రూ.20 లక్షలతో జీపీ భవనం, రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, మెట్టుపల్లిలో రూ.20 లక్షలతో, మొట్లపల్లిలో రూ.10 లక్షలతో, పిడిసిల్లలో రూ.10లక్షలతో, ముల్కలపల్లిలో రూ.15 లక్షలతో, పెద్దకోమటి పల్లిలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు, ఇప్పలపల్లెలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు, మెదర మెట్లలో రూ. 20 లక్షలతో జీపీ భవనం, రూ.10లక్షలతో సీసీ రోడ్డు, పోతుగల్లులో రూ.10 లక్షలతో, కొరికిశాలలో రూ.10లక్షలతో, అంకుషాపురంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, రూ.2 కోట్లతో పెద్ద కోమటి పల్లి నుండి గణేష్ పల్లె గ్రామానికి బీటీ రోడ్డు, ఎల్లారెడ్డి పల్లెలో రూ.కోటి 50లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి, రూ.10లక్షలతో యాదవ కమ్యూనిటిహల్, పర్లపల్లిలో రూ.20లక్షలతో జీపీ భవనం, రూ.30లక్షలతో సీసీ రోడ్డు, రూ.1.50 లక్షలతో ఎస్సి కమ్యూనిటీ హాల్, ఆకినపల్లిలో రూ. 20లక్షలతో ఎస్సి కమ్యూనిటీ హాల్, మొగుళ్ళపల్లిలో రూ.25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు కాగా శంకుస్థాపనలు చేశారు. నూతనంగా నిర్మించిన మెట్టుపల్లి, కాసులపాడు, పోతుగళ్ళు, అంకుషాపురం, పాత ఇస్సిపేట గ్రామాల్లో పంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లోని మహిళలకు బతుకమ్మ చీరలను, కుట్టుమిషన్‌లు,18మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.







నవతెలంగాణ-తాడ్వాయి

మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ

తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవాన్ని పెంపొందించేవిధంగా ప్రతి బతుకమ్మ పండుగకు పంపిణీ చేసిన విధంగానే ఈ సంవత్సరం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ ప్రారంభించింది. ఇందులో భాగంగా మండల కేంద్రానికి వచ్చిన బతుకమ్మ చీరలను శుక్రవారం స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ కో ఆప్షన్ సభ్యులు దిలావర్ స్వామి ఆధ్వర్యంలో సర్పంచులకు కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈసారి సాధారణ చీరలకు అదనంగా వయోవృద్ధ మహిళలకు ధరించే తొమ్మిది మీటర్ల పొడవు గల చీరలు ఎనిమిది లక్షలు తయారు చేయించడం విశేషం అన్నారు. చేనేత కార్మికులకు చేతుల్లో పని కల్పించి వారి ఉపాధి కూడా సహాయపడ్డారని అన్నారు. క్రమంలో 18 గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, ఎంపిఓ శ్రీధర్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : మండలంలోని బుద్ధారం గ్రామంలో బతుకమ్మ చీరలను వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, సర్పంచ్ గండ్ర ఆగంరావు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతు కమ్మ చీరలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహాముత్తారం : మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ దూలం మల్లయ్యగౌడ్ ఆధ్వర్యంలో సంకల్ప సప్త కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, స్కూల్ పిల్లలతో కలిసి ర్యాలీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఢిల్లీ వెళ్లి వచ్చిన సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు స్వప్న , ప్రమీల రాజ సమ్మక్క ఆయనను సన్మానించారు. వార్డు సభ్యులు కొర్ర శ్ర సమ్మ య్య, పెద్దల సువర్ణ, ఏఎన్ఎం శారద, వీఓఏ పుష్పలత, సీసీ కీర్తి రాంబాబు, డీలర్ నాజ్మా సుల్తానా, లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కూనూరి అశోక్ గౌడ్



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన కూనూరి అశోక్‌గౌడ్‌ను నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్య క్షులు బొనగాని యాదగిరిగౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలం గాణ లో ఉన్న గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కూనూరి అశోక్ గౌడ్‌ని గుర్తించి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూనూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కుల అభివద్ధికి , తెలంగాణ గౌడ సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు, సంక్షేమ కోసం, గౌడులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీ యంగా ఎదగడానికి కృషి చేస్తానని అన్నారు. బొనగాని యాదగిరి గౌడ్ కి ప్రత్యేక కతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పులి మోహన్ గౌడ్, ముశ్నిపెల్లి కుమార్ గౌడ్, భీమగాని ఆనంద్ గౌడ్, దూలం సదానందం గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కోసం బాధితురాలి నిరసన



నవతెలంగాణ-మంగపేట

తనను ప్రేమించానని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి లోబరుచుకుని తీరా ఇప్పుడు పెళ్లి చేసుకోమంటే మొహం చాటే స్తున్న ప్రియుడి ఇంటి ముందు తన ను పెళ్లి చేసుకోవాలని కోరుతూ ప్రి యురాలు బైఠాయించిన సంఘటన మండలం లోని కోమటిపల్లి గ్రామంలో గురువారం చోటు చేసు కుంది. కొమటిపల్లి గ్రామానికి చెందిన కారుపోతుల రవి వర్మ అదే గ్రామానికి చెందిన కుడుముల నాగ సమీరను కొన్ని సవంత్సరాలుగా ప్రేమిస్తున్నాని, పెళ్లి చేసుకుంటానని చెప్పి తనకు శారీరకంగా దగ్గరయ్యాడని, పెళ్లి సంగతి అడిగితే తప్పించుకు తిరుగుతుండడంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ రవి వర్మ ఇంటి ముందు బైటాయించినట్లు సమీర తెలిపింది.

మారుమూల ప్రాంతాల నుండి పోలిస్‌శాఖకు ఆరుగురు ఎంపిక






నవతెలంగాణ-మహదేవపూర్

గురువారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూ ట్మెంట్ బోర్డ్ ప్రకటించిన ఫలితాల్లో భూపాలపల్లి జయశంకర్ జిల్లా మారుమూల మండలాలైన మహాదేవ పూర్ మండలంలోని ఐదుగురు, పలిమల మండలం నుం చి ఒకరు ఎంపికయ్యారు. ఇందులో ఇద్దరు సివిల్, నలు గురు స్పెషల్ పార్టీకి ఎంపికయ్యారు. మహాదేవపూర్ మం డలంలోని సూరారం గ్రామానికి చెందిన నాగుల మహేష్ జల్లారపు సంపత్, మండల కేంద్రం నుండి తాండ్ర అభినవ్ మనసూర్, ఎడపల్లి నుండి కళ్యాణ్, పలిమెల మండలం పంకెన నుండి ఆనంద్ ఎంపికయ్యారు. వారిని సర్పం చులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు అభినందించారు.

ఎడపల్లి గ్రామం నుండి మోతే రాజయ్య కుమారుడు మోతే పవన్ కళ్యాణ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టి గవర్నమెంట్ ఉద్యోగం సాధించడం విశేషం. పవన్ కళ్యాణ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు కోరారు.

మన ఊరు-మన కోచింగ్ ద్వారా..



మల్హర్‌రావు : మన ఊరు మన కోచింగ్ సెంటర్, ఈవెంట్స్ లో కోచింగ్ తీసుకొని కాటారం,మంథని డివిజన్లలో దాదాపు 20మంది టీఎస్ఎల్పీఆర్బి రాత పరీక్ష లో అర్హత సాధించి, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధిం చిన ప్రతి ఒక్కరికి జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి,తెలంగాణ కాంగ్రెస్ మేనిపెస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు గురువారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. మంథని నియోజకవర్గ వ్యాప్తంగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన ప్రతి ఒక్కరూ మంథని ప్రాంతానికి,తల్లిదండ్రులకు మంచి పేరు,ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



ప్రజా సేవ చేసే నాయకురాలిని ఓడించే కుట్ర

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్

నవతెలంగాణ - ములుగు

నిత్యం ములుగు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తు న్నందుకా సీతక్కను టార్గెట్ చేస్తున్నారని, ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన సీతక్క గెలుపును ఆపలేరని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర కెసిఆర్ పాలన పై ప్రజలు విసుగుచెంది కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు మర్చి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడం కోసం డబ్బు సంచుల తో బీఆర్ఎస్ నాయకులు బయలుదేరారని అన్నారు. సీతక్క కు ప్రజల ఆదరణ చూసి తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులు కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. కరోనా సమయంలో బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తి ఇంట్లో పండుకుంటే ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు దైర్యం కలిగిస్తూ ప్రజలు బయటకు రాని పరిస్థితుల్లో వాళ్ళ ఇంటికి వెళ్ళి ప్రజలకు నిత్యావసర సరుకులు సీతక్క అందించిందన్నారు. కష్టకాలంలో ఆదుకోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఎట్లా ఓట్లు వేస్తారని అన్నారు. మం డల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,జిల్లా అధికార ప్రతినిధి మూసిన పెల్లి కుమార్ గౌడ్,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి కునూరు అశోక్ గౌడ్,పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి, తదితరులు పాల్గొన్నారు.

'కళాశాల'లో బొడ్డెమ్మ వేడుకలు

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రాంపాక అవిలయ్య అధ్యక్షతన బొడ్డెమ్మ వేడుకలు అంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థుల ఆటా పాటలతో బొడ్డెమ్మను భక్తి శ్రద్ధలతో పూజించారు. బొడ్డెమ్మ పాటలు పాడుతూ ముత్యాలు కోలాటం ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొమ్మాల సంధ్య, రాములు నాయక్, భిక్షం, శ్వేత, రాజ్ కుమార్, రాజు, అశోక్, శ్రీలత, నాగరాజు, హరికష్ణ, దివ్య విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : కుడుముల

నవతెలంగాణ-మంగపేట

ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ అన్నారు. మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి యాలందాసరి నరేష్ తల్లి సమ్మక్క ఇటీవల మృతి చెందగా గురువారం లక్ష్మీ నారాయణ మల్లూరుకు వెళ్లి నరేష్ కుటుంబాన్ని పరామర్శించి వారికి 3000 రూపాయల నగదు, 50కిలోల బియ్యం సాయంగా అందించారు. అనం తరం లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పని చేస్తున్న బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లూరు దేవస్థాన చైర్మన్ నూతులకంటి ముకుం దం, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సోయం ఈశ్వర్, దామోదర్,అలిస్ పాషా, ఉపేందర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమించి విధుల్లోకి.. : అంగన్‌వాడీలు

నవతెలంగాణ - ములుగు

మంత్రుల స్పష్టమైన హామీతో అంగన్వాడి ఉద్యోగులు సమ్మె విరమించి విధుల్లో చేరుతున్నామని గురువారం డిడబ్ల్యూఓ కార్యాలయం అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 24 రోజులపాటు నిరవధిక సమ్మె చేస్తున్నారు. చలో హైదరా బాద్ సందర్భంగా సీఐటీయూ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర నాయ కులను ప్రభుత్వ మంత్రి హరీష్ రావు, మంత్రి సత్యవతి రాథోడ్ పిలిచి చర్చలు జరిపారు. చర్చలు సఫలం అయ్యాయి. ప్రధానంగా అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పుడు ఇస్తున్న మధ్యంతర భతి 5 శాతం ఇస్తామని,పిఆర్సి ప్రకారం వేతనాలు వెంటనే పెంచుతామని, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని, సమ్మె కాలపు వేతనాలు కూడా చెల్లిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. అంగన్వాడి ఉద్యోగులు ఈ రోజు నుండి తక్షణమే వీధుల్లో చేరుతున్నామని ఆమె తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్వాడీ లు భాగ్యలక్ష్మి, సరిత పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనానికి వేలం

నవతెలంగాణ-మహాదేవపూర్

డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాల శ్రీనివాస్ మేరకు ఇటీవల గుడుంబా తరలిస్తు పట్టుబడిన (పల్సర్ బైక్) వాహనానికి నేడు (శుక్రవారం)వేలం నిర్వహించనున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని తెలిపారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-చిట్యాల

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థా పన చేశారు. మండలంలోని జడలపేట గ్రామం లో రూ.50లక్షలతో ఆర్అండ్‌బీ రోడ్డు వెంట సైడ్ డ్రైన్ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రామచంద్రపురంలో రూ.10లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. నవాబుపేట గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్లు, రూ.10 లక్షలతో, రూ.50లక్షలతో ప్రధాని రహదారి వెంట సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో బతుకమ్మ చీరలు అందజేశారు. ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మెన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్ల య్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మడికొండ రవీందర్రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూర మైపాల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్, ఎమ్మెల్యే గండ్ర చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-డెస్క్

కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చిత్రపటాలకు గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పిటిసి మాట్లా డుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ఉద్రిక్తితో టేకుమట్ల,రాఘవరెడ్డి వాగుపై ఉన్న బ్రిడ్జి కూలిపోయినా సంగతి అందరికీ తెలిసిందే బ్రిడ్జి కూలిపో వడం వల్ల వాగవతలి గ్రామాలు మండల కేంద్రానికి రావడానికి సుమారుగా 30 నుండి 40 కిలోమీటర్లు దూరం ప్రయాణించి మండలానికి రావడం జరుగుతున్నది అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మండల ప్రజల అవసరాలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తీసుకువెళ్లి, బ్రిడ్జి పునరుద్ధరణ పనులు కొరకు సుమారుగా 5 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మండల ప్రజలందరం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చదువు మధుర మహేందర్‌రెడ్డి, పొలాల సరోత్తమ్ రెడ్డి, బిల్లా కంటి ఉమేంద ్రావు, నందికొండ శోభరాణి మహిపాల్ రెడ్డి, అడగాని లతా రామారావు, ఎంపీటీసీలు పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, ఆది సునీత రఘు, సంగి రవి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల నాయకులు తోట గట్టయ్య, బొల్లు సరోత్తమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన 'లాలయ్య'



నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, రెడ్కో చైర్మెన్ సతీష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు స్పందించి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు జిల్లాలో బీఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని అన్నారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన మావోయిస్టు కుటుంబ నేపథ్యం ఉన్న బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

పంచాయతీ అభివద్ధికి అందరూ సహకరించాలి : ఎంపీపీ అంతటి విజయ

నవతెలంగాణబి-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏటూరునాగారం గ్రామపంచాయతీ అభివద్ధికి అందరు సహకరించాలని ఎంపీపీ అంతటి విజయ తెలిపారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయావరణలో సర్పంచ్ ఈసం రామ్మూర్తి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఎంపీపీ అంతటి విజయ, జడ్పి కోఆప్షన్ సభ్యురాలు వలియాబి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఫారెస్ట్ శాఖ ఆధీనంలో ఉన్న 5 ఎకరాల ఏడు గుంటల రెవిన్యూ స్థలం జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఆ స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాల యానికి కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. స్థలాన్ని వధా చేయ కుండా కార్పొరేట్ స్థాయిలో మోడ్రన్ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం, మోడ్రన్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, కూరగాయల సంత ఇతర సౌకర్యాల కోసం స్థలాన్ని వినియోగించుకోవాలన్నారు . చిల్డ్రన్స్ పార్కు తో పాటు షాపింగ్ కాం ప్లెక్స్ నిర్మించుకున్నట్లయితే పంచాయతీకి ఆదాయం సమకూర్తుందన్నారు. అనంతరం పంచాయతీ సభ్యులు ఏకగ్రీవంగా పలు సూచనలను తీర్మానం చేశారు. అతి త్వరలో నిర్మాణాలకు నిధులు కేటాయింపజేసి పనులు ప్రారం భిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రమాదేవి పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడే రైతు వేదికలో అవగాహన సదస్సు

నవతెలంగాణ -మహాముత్తారం

మహముత్తారం రైతు వేదికలో నేడు ఉదయం 10 గంటలకు జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకి నీతి ఆయోగ్ పథకం లో భాగంగా క్రిషి మేళా ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్టు మండల వ్యవసాయ విస్తరణ అధికారి పుష్పలత ప్రకటనలో తెలిపారు. రైతులకి డ్రోన్ ద్వారా తెగులు పురుగు మందుల పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన వుంటుందన్నారు. రైతు సంఘాలు ఏర్పాటు, వాటి ద్వారా వచ్చే సబ్సిడీలు, పిఎం కిసాన్ సందేహాలు, ఆయిల్ పామ్ పంట పై సందేహాలు, రుణ మాఫీపై సందేహాల పై చర్చిస్తారని అన్నారు. రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

బీఎస్పీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జిగా అట్టెం రమేష్

నవతెలంగాణ -మహాముత్తారం

మంథని నియోజకవర్గంలో బీఎస్పి జెండాను ఎగురవేయాలనే లక్ష్యంతో బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి బీఎస్పిలోకి అట్టెం రమేష్ ముదిరాజ్ చేరారు. ఆయనకు బీఎస్పీ మంథని ఇన్‌చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా అట్టెం రమేష్ మాట్లాడుతూ... పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, జిల్లా అధ్యక్షులకి, జిల్లా ఇంచార్జీలకు, నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్‌కి, జిల్లా కోశాధికారి కందుగుల రాజన్న ,ఇంచార్జీ జనగాం రవికి, అన్ని మండలాల అధ్యక్షులకి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడా సామాగ్రి కిట్ల పంపిణీ

నవతెలంగాణ- డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం యువతకు క్రీడలలో ఆసక్తిని రేపేందుకు, వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసేం దుకు క్రీడా ప్రాంగణాలను నెలకొల్పిందని, అందులో భాగం గా క్రీడా సామాగ్రి, కెసిఆర్ కిట్లను అందజేస్తున్నట్లు కాటారం సర్పంచ్ తోట రాధమ్మ అన్నారు. మండల కేంద్రమైన కాటారం రైతు వేదికలో మండలంలోని క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామాగ్రి, కెసిఆర్ కిట్లను మండల పరిషత్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య తో కలిసి గురువారం క్రీడాకారులకు అందజేశారు. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు తోట జనార్ధన్, మహేష్ రవీందర్రావు, బాసాని రవి, చీర్ల తిరుమల, జాడి మహేశ్వరి, హాట్కర్ రూపాదేవి, మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎం శంకర్ నాయక్, మండల పంచాయతీ అధికారి ఆర్ ఉపేంద్రయ్య, పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాగృతి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూరు గ్రామంలో గురువారం ఎమ్మెల్సీ కవిత ఆదేశాల మేరకు బారత జాగృతి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మాడ హరీష్ రెడ్డి, చీకాటి గణేష్ తెలిపారు. అధ్యక్షుడుగా పులిగంటి ప్రణీత, మేకల సంజు ఎన్నికయ్యారని తెలిపారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా ?

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్

నవతెలంగాణ - ములుగు

లక్ష్మీదేవిపేట, బూరుగుపేట గ్రామాల మధ్య మారేడుగొండ చెరువు తెగిపో వడంతో ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెగిపోయిన రోడ్డును మండల అధ్యక్షుడు కారు పోతుల యాద గిరి, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ మాట్లా డారు. రోడ్డు ధ్వంసమై నెల రోజులు గడుస్తున్నా తాత్కాలిక మరమ్మతుల పేరుతో కాలం వెళ్లదీయడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. నిత్యం వేలాదిమంది ఇబ్బందులు పడుతున్నా కాంట్రాక్టర్ల కొమ్ము కాసే విధంగా అధికారులు ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వైద్యుల తిరుపతిరెడ్డి,తక్కలపల్లి సుమన్ రావు , మండల ఉపాధ్యక్షులు కారిపోతుల దేవేందర్ గౌడ్ , సంజీవ రెడ్డి , వేల్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'కాకా' 94వ జయంతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి మాజీ ఎంపీ గడ్డం వెంకట స్వామి(కాకా) నిరుపేదలకు అండగా నిలిచి, కార్మిక కర్షక రైతుల నిరుపేదల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచారని బీజేపీ మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో గురువారం కాకా 94వ జయంతి సందర్భంగా తాడిచెర్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పాలు,పండ్లు పంపిణీ చేశారు. కాకా చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. భవన నిర్మాణ కార్మికునిగా పని చేసి, కార్మిక కష్టాలు చూసి చలించిపోయిన వ్యక్తిగా కార్మిక చట్టాల పైన అనేక సంస్కరణలు తీసుకొచ్చి పదవి విరమణ పొందిన కార్మికులకు ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటు చేసి కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించిన గొప్ప నాయకుడని కొనియాడారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో కీలక భూమిక పోషించారన్నారు. ఇలా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

మహాముత్తారం : రాజకీయ భీష్మ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి (గడ్డం) 94వ జయంతి సందర్భంగా మహాముత్తారం మండలం స్థంభం పల్లి పిపిలో ఘన నివాళులు అర్పించారు. స్కూల్ పిల్లలకు పెన్స్, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. బీజేపీ ప్రధాన కార్యదర్శి పసుల శివ కుమార్, సర్పంచ్ జాడి రాజయ్య, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు మెరుగు పాపారావు, జంగిడి రాజేందర్, సీఏ జాడి వెంకటయ్య, కార్యదర్శి సంపత్, ఫీల్డ్ అసిసెంట్ ఖైరల్లా, స్కూల్ చైర్మన్ బౌతు రాజు వార్డ్ మెంబర్ లక్ష్మన్ పాల్గొన్నారు.

డెస్క్ : బీజేపీ కార్యాలయంలో పెద్దపెల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు గడ్డం వెంకటస్వామి 94వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి మాట్లాడుతూ.. వెంకట స్వామి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నటువంటి గొప్ప నాయకుడని కొనియాడారు. దేశంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసి తన గుర్తింపు పొందిన మహనీయుడని, భారతదేశంలో చిన్న రాష్ట్రాలు ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించిన వారిలో వెంకట స్వామి ఒకరని అన్నారు. అతని ఆశయాలను కొనసాగిస్తూ మాజీ పార్లమెంట్ సభ్యులు వివేక్ కాకా ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు సాయం చేస్తున్న వ్యక్తని అన్నారు. జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, పూసల రాజేంద్రప్రసాద్, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

అనారోగ్యంతో కొత్తపల్లి రాజబాబు (30) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని నాచారం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. మృతుని బంధువులు, గ్రామస్తులు తెలిపిన పూర్తి కథనం ప్రకారం రాజబాబు కొద్దీ రోజులుగా మద్యం సేవించడంతో తీవ్ర అనారోగ్యానికి గురై చనిపోయినట్లుగా చెప్పారు. మతునికి భార్య ఐదేళ్ల కుమారుడు ఉన్నట్లుగా తెలిసింది.

సీతక్క గెలుపు ఖాయం.. ఎవరు వచ్చినా ఆపలేరు : కాంగ్రెస్




నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు నియోజకవర్గంలో సీతక్క గెలుపు ఖాయ మని, గెలుపును ఎవరు వచ్చిన ఆపలేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు రాని మంత్రులు బిఆర్ఎస్ నేతలు ఎన్నికల సమయాన మిడుతల దండుల వచ్చి సీతక్క టార్గెట్ అని అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. భయంతో మంత్రులందరూ సీతక్క టార్గెట్ అని అంటున్నారని, ఒక గిరిజన మహిళను ఓడించడానికి మీరందరూ తిరుగుతున్నారంటే సీతక్క నైతికంగా గెలిచి నట్టే అని అన్నారు. పంచాయతీ అభివద్ధి కోసం కాంటాక్ట్ చేసిన కాంట్రాక్టర్లకు సరైన సమయానికి డబ్బులు చెల్లించని స్థితిలో ఉంటే గ్రామపంచాయతీకి డబ్బులు ఇవ్వకుండా గ్రామాల అభివృద్ధికి నిలిపివేసిన అతను ములుగు జిల్లాకు ఎర్రబెల్లి దయాకర్‌రావు మంత్రిగా చేసిన అభివృద్ధి ఏమి టని ప్రశ్నించారు. ఇంటర్ కాలేజీ ఇస్తానని ఇవ్వకుండా మోసం చేశారని అలాగే వంద పడకల ఆసుపత్రి చేస్తానని నమ్మించి మీ నియోజకవర్గ ప్రజలు మోసం చేసిన నువ్వు ప్రశ్నిస్తే అక్రమ కేసులు వేయించిన నువ్వు జిల్లాకు ఏదో చేస్తానంటే ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు. సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు ఆర్ఎం లచ్చు పటేల్ , పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, డైరెక్టర్లు సిద్ది రెడ్డి జానకి రాంబాబు ఎస్సీ సెల్ జిల్లా సీనియర్ నాయకులు నరసయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు రాజేందర్ సీనియర్ నాయకులు భూపతి జనార్ధన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : అక్కసుతో ఆరోపణలు చేసి సీతక్క గెలుపును ఎవరు అడ్డుకోలేరని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. గురువారం జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జయ రాంరెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సీతక్కను ఓడించాలని పదే పదే అనడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు కష్టం వచ్చిన ప్రతిసారి వారి కష్టాల్లో పాలు పంచు కున్నందుకు ఓడించాల అని ప్రశ్నించారు. కరోన సమ యంలో, అగ్నికి ఇల్లు ఆహుతైనప్పుడు, వరదల సమయం లో తనతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలతో ప్రజలకి సేవ చేసిన సీతక్క సేవలు మరిచిపోరన్నారు. ప్రజా నాయకురాలిగా సీతక్క రాబోయే ఎన్నికలో మూడోసారి గెలవడం కాయమన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయోరి యనయ్య, నియోజకవర్గ యూత్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎండీ ఇస్సార్ ఖాన్, జిల్లా సెక్రటరీలు తుడి భగవాన్ రెడ్డి, మసిరెడ్డి వెంకటరెడ్డి, పూజారి సమ్మయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నరసిం హారావు, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చేట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సాంబశివరావు, నర్రా కిషోర్, సింగిల్ విండో డైరెక్టర్లు కోడం బాలకష్ణ, సునీత రామారావు, పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి కుటుంబానికి రూ.4లక్షల ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ-నర్మెట్ట



నర్మెట్ట మండలం ఇప్పలగడ్డ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న సుకేష్ బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యశోద ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా వారి కుటుంబానికి రూ.4,00,000 ఎల్ఓసీ అందజేసిన బీఆర్ఎస్ తరిగొప్పుల, నర్మెట మండలాల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి అందజేశారు. జనగామ నియోజకవర్గ మండలం ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించుకుని ఇంటికి బయలుదేరిన సుఖేష్ బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా, పేద కుటుంబం కావడంతో బీఆర్ఎస్ ఉమ్మడి నర్మెట్ట మండలం కన్వీనర్ పెద్ది రాజి రెడ్డి ద్వారా ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రూనాలుగు లక్షల రూపాయల(4,00,000)ఎల్వోసీని మంజూరు చేయించి, అట్టి ఎల్వోసీమంజూరు పత్రాన్ని బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీని మంజూరు చేయించిన లిఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి గౌస్, బీఆర్ఎస్ మండల నాయకులు కుంటి రమేష్, తెలంగాణ జాగతి మండల అధ్యక్షుడు బైరగోని మోహన్, డా.పగిటిపటి రాజు పాల్గొన్నారు.

తండా బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి



నవతెలంగాణ-దేవరుప్పుల

ఈ నెల 7 వ తేదీన జరిగే పలు అభివద్ధి కార్యక్రమాలు ,తండాబాటను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని నీర్మాల గ్రామంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చే ఈ నెల 7వ తేదీన జరిగే పలు అభివద్ధి కార్యక్రమాలు,9వ తేదీన తొర్రూరు లో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేసే విధంగా పాటుపడాలని బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో సన్నాహక సమావేశాన్ని నీర్మాల గ్రామంలో గురువారం నిర్వహించారు.గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలు,బతుకమ్మ చీరల పంపిణీ,సింగారాజుపల్లి తుమ్మ గార్డెన్ లో మహిళా సంఘాలకు డీసీసీ బ్యాంక్ చెక్కుల పంపిణీ కార్యక్రమ సభని విజయవంతం చేయాలని , యువత బైక్ ర్యాలీతో దయన్న వెంట అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు .9వ తేదీన తొర్రూరు లో జరిగే కేటీఆర్ సభకి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, మండల యువజన నాయకులు,వివిధ గ్రామాలనుండి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

కెసిఆర్ తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి చెందుతుంది

ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి

నవతెలంగాణ-నెల్లికుదురు



కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని ఉమ్మడి వావిలాల, ఆలేరు,నరసింహులగూడెం,కాస్య తండ, బంజార, లక్ష్మీపురం గ్రామపంచాయతీలో బతుకమ్మ చీరల పంపిణీ,గహలక్ష్మి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు,యువకులకు క్రీడా కిట్టులను జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావుల తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వాని దే నని అన్నారు. గ్రామాల్లో ప్రతి గడపకు ఏదో ఒక రకమైన సంక్షేమ పథకం అందిందని దీంతో ప్రజలు కేసీఆర్ ప్రభుత్వం పట్ల. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చేసిన అభివద్ధి పట్ల ప్రజలు అండగా ఉండి మూడోసారి తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం మానుకోటలో శంకర్ నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. గతంలో మానుకోట ఇప్పటి మానుకోట ను పొంతన ఇప్పుడు ఎంతో అభివద్ధి చెందిందని అన్నారు విద్యా వైద్యం పట్ల అన్ని రకాలుగా జిల్లా కేంద్రంలో వసతులను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు గతంలో విద్యార్థులు విద్యాభివద్ధి కోసం ఎక్కడికో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిందే అనే ప్రజల్లో ఉండేదని అన్నారు ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా మన ఇంటి ముందరనే జిల్లా కేంద్రంలోని ఎన్నో రకాలైన కాలేజీలు వచ్చాయని అన్నారు వైద్యం పట్ల ఎంజిఎం మాదిరిగా మన జిల్లా కేంద్రంలో ఉన్న ఏరియా దవాఖాన పోటీ పడుతుందని అన్నారు ఆసుపత్రిలో ఎన్నో రకాల అవస్థలను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు ఇలాంటి అభివద్ధి పనులకు గత పాలకులు ఎవరు పట్టించుకున్న పాపన్న పోలేదని ఆవేదన వ్యక్తం చెందారు అన్ని రకాల మౌలిక వసతులను కేవలం మహబూబాద్ జిల్లాలోని ఏర్పాటు చేసుకోవడం కేవలం శంకర్ నాయక దక్కిందని అన్నారు ఇప్పుడు ప్రజలు రాబోవు రోజులలలో బ్రహ్మరథం పట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు. బొల్లెపల్లి శ్రీనివాస్ రాధిక అరుణ బుజ్జి చిర్రా లక్ష్మి ఎల్లుండి నారాయణ రెడ్డి కాలేరు శ్రీ వేణి ఎల్తూరి ఉప్పలయ్య. ఎంపీటీసీలు అమ్మని కష్ణ ఎంపీడీవో శేషాద్రి, మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరుపాటి వెంకట్ రెడ్డి వెన్నాకుల శ్రీనివాస్,రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు బాలాజీ, కాసం వెంకటేశ్వర్ రెడ్డి, , సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు భీముడు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, ఎర్రబెల్లి గూడెం సహకార సంఘం చైర్మన్ దేవేందర్ రావు, , ఎంపీటీసీలు ,సీనియర్ నాయకులు తండా నరసయ్య, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ ఎడ్ల మహేష్, మద్దెల రాజేష్ గౌడ్ తో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ దంపతుల కుమార్తె (రుద్ర భారతి ప్రియ) మొదటి పుట్టినరోజు సందర్భంగా గురువారం మండలంలోని గంధంపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లులను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ దంపతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాతా గణేష్, సర్పంచ్ ఇర్ప మమత, నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణి

నవతెలంగాణ-నర్మెట్ట

బతుకమ్మ చీరల పంపిణీ మచ్చుపహాడ్ గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందించి నటువంటి బతుకమ్మ చీరలను స్థానిక శాసనసభ్యులు ముతిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశానుసారం గురువారం నర్మెట్ట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు , మచ్చుపహాడ్ గ్రామ సర్పంచ్ రామిని శివరాజు ఆధ్వర్యంలో మహిళలకు అందించరు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ తెలంగాణ ఆడబిడ్డలకు పెద్దన్న అని అన్నారు. కాంగ్రెస్ బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ లో బీ అర్ ఎస్ పార్టీ అధికార లో వస్తుందినీ అన్నారు. ఈకార్యక్రమం లో ఉపసర్పంచ్ రాజు , వార్డ్ సభ్యులు మామిడాల వెంకటయ్య,చింతకింది యాదమ్మ, గజ్జెలి కోమలత, మెట్ల రాజమని, కో ఆప్షన్ సభ్యురాలు రాయారపు మంజుల , పంచాయతి కార్యదర్శి వంశీ , బి.ఆర్.ఎస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శి గుండేటి రాజశేఖర్ ,కారోబర్ లింగాల రమేష్ , రేషన్ డీలర్లు, యువజన సంఘాలా సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ క్రికెట్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం

గ్రామీణ ప్రాంతంలో యువ క్రికెట్ క్రీడాకారుల నైపుణ్యాలను వెలుగు తీయాలని బయ్యారం పంచాయితీలోని క్రీడాకారులకు క్రికెట్ కిట్, వాలీబాల్ కిట్ ను గురువారం పార్టీ నాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, జానీ పాషా, నాయకులు సురేష్, సపంత్, గణేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి 15 శాతం ఇవ్వాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఉద్యోగులు, పెన్షనర్లకు మధ్యంతర భృతి 15 శాతం ఇవ్వాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రపంచ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని తొర్రూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన విశ్రాంత ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం, విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమానికి తహసీల్దార్, జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు , పెన్షనర్లకు ఈ హెచ్ ఎస్ వర్తింపు,3 డీ ఏ లు, లు మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు ఇట్టె సోమారెడ్డి, కార్యదర్శి ఎండీ. యాకూబ్, కోశాధికారి విజయ్ కుమార్, సంజీవరెడ్డి, మన్నూరి కోటయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రసాద్, మాసయ్య, క్రిష్ణరెడ్డి, వీరభద్రం, కమలాకరస్వామి, పెన్షనర్లు పాల్గొన్నారు.

సకల సమస్యలకు పరిష్కార మార్గం పోరాటమే

ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు

నవతెలంగాణ-కురవి

రాష్ట్రంలో అన్ని రంగాల్లో పని చేస్తున్న కార్మికుల సకల సమస్యలకు ఏకైక పరిష్కార మార్గం పోరాటాలతోనే సాధ్యమవుతుందని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు అన్నారు. మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె గురువారం కు ఎనిమిదవ రోజుకు చేరుకోగా ప్రజా నాట్యమండలి సంఘం తరుపున కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించారు . ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ కార్మికులు సంఘటితంగా ప్రతిఘటిస్తే ఎలాంటి సమస్యలనైన పాలక వర్గాల మెడలోంచి సాధించుకున్న చరిత్ర కార్మికులదని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత 20 నెలల నుండి పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని, ప్రభుత్వం ఇస్తున్న కోడి గుడ్డు రూ . 5 రూపాయల నుండి రూ .7 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికులు మరణిస్తే ప్రమాద భీమా సౌకర్యం రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలనీ, పి ఎఫ్, ఈఎస్ఐ లు వర్తింపజేయాలని, పూర్తి సబ్సిడీతో వంట గ్యాస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిఐటి యూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య,పగిళ్లపల్లి లక్ష్మి,వెల్లుట్ల సువర్ణ ,బాధ గోపమ్మ ,రాధిక ,దైద సుమలత, కమల ,విజయ, కళ్యాణి ,రమణ ,సరస్వతి, జ్యోతి, వనజ,జయ రమణ ,తార ,సోనీ వంగ రమణ, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల హక్కులకై ఉద్యమించాలి

మేపా సంగం మహబూబాబాద్

జిల్లా ఉపాధ్యక్షుడు చిల్ల నిరంజన్ ముదిరాజ్



నవతెలంగాణ-నెల్లికుదురు

ముదిరాజుల హక్కులకై ముదిరాజులంతా ఐక్యమత్యంతో ఉండి ఉద్యమించాలని మేపా సంగం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు చిల్లా నిరంజన్ అన్నారు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ముదిరాజుల సమావేశాన్ని నిర్వహించి నెల్లికుదురు మండల మేపా మండల కమిటీని ఏకాగ్రీవంగా గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెపా(ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) . ఈ సమావేశానికి మెపా జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్, జెట్టి యకన్న ముఖ్య అతిథిలుగా హాజరైన మాట్లాడుతూ.. రానున్నది ఎన్నికల సమయం కావున రాష్ట్రంలో నీ అన్ని ముదిరాజ్ సంఘాలు ఏకం అయి మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మనకు రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందేలా ఐక్య కార్యాచరణ/ఉద్యమాలు చేయాలని అన్నారు. అందుకు గ్రామాల్లో ముదిరాజ్ లు అందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది అని,గ్రామ ముదిరాజ్ లకు మోటివేషన్ చేసే బాధ్యత మెపా తీసుకోవాలని అని అన్నారు.రాజకీయాలకు అతీతంగా విద్య ఉద్యోగ సాధికారత కోసం మెపా పని చేస్తుందని అన్నారు. ఏ సంఘం అయిన ఐక్యత అభివద్ధి సాధించాలంటే విద్యే ప్రధానం అని అందుకోసమే మెపా పని చేస్తుంది అని అన్నారు.అనంతరం మెపా నెల్లికుదురు మండల కమిటీనీ ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులు-తోట రమేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి-బత్తిని మల్లయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు గా దుస్స యాకయ్య, కొల్ల ప్రభు లను,గౌరవ సలహా దారులుగా జలక యాకన్న ,సంయుక్త కార్యదర్షు లు వేటగాని రామకష్ణ మంద మహేష్, సాదు లక్ష్మణ్, కోశాధికారి డేగల నవీన్ కార్యవర్గ సభ్యులు వజల కళాధర్, మంద శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జి తోట సురేష్, వజ్జల ప్రకాష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మెపా నాయకులు ముదిరాజ్ లతో పాటు మండల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

మహిళల్లో దాగి ఉన్న శక్తిని వెలికి తీయాలి

జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో దాగి ఉన్న శక్తిని వెలికి తీయాలని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు గురువారం మండలంలోని మాటేడు కంటయపాలెం నాంచారిమడుర్ హరిపిరాల అమ్మపురం గ్రామాల్లో రైతు వేదికలలో ఆరు కుట్టు శిక్షణ శిబిరాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న శక్తిని వెలికి తీసేందుకు శిక్షణ కేంద్రాలు ఉపయోగ పడతాయి, అని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న అభివద్ధి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు ఎంతో మేలైనవి ఎలాంటి తారతమ్యాలు లేకుండా పేదలు, బడుగుల కోసం నిరంతరం కషి చేస్తున్న ఎర్రబెల్లి దంపతుల సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు నకరక%శీ%టి కొమురయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, షేక్ అంకుస్, మాటేడు సర్పంచ్ శోభ యాకయ్య, ఎంపీటీసీ డీకొండ కవిత బిక్షపతి, పోలపల్లి సర్పంచ్ యాకయ్య, శ్రీపాల్ రెడ్డి పల్లె దేవమ్మ గోసంగి భాస్కర్, మొగిలి మల్లేష్,కుంభం సుకన్య ఏబీఎన్ ఉపేందర్ సిసిలు ఉషారాణి, పద్మావతి, ఉమాదేవి వెంకటయ్య ఆయా గ్రామాల్లోని శిక్షణ పొందే మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమ్మె విరమణ

నవతెలంగాణ-మహబూబాబాద్

గత 24 రోజులుగా అంగన్వాడీలు సమ్మె నిర్వహించగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వం సి ఐ టీ యు సిఐటియుసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రి తన్నీరు పన్నీరు హరీష్ రావు శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మరియు రాష్ట్ర నాయకత్వం సుంకరి వీరయ్య చాడ వెంకటరెడ్డి అంగన్వాడి రాష్ట్ర నాయకత్వం తో కలిసి చర్చలు చేయడం జరిగింది. దాని ఫలితంగా పి ఆర్ సి, ఐఆర్ ఐదు శాతం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కి రూ.రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాలకు పెంచడం జరిగింది ఈ చర్చలు విజయవంతంగా పలప్రదం కావడంతో సమ్మె వివరించడం జరిగింది గురువారం నుండి అంగన్వాడి టీచర్లు ఆయాలు విధులకు హాజరవుతామని పిడి కి ం సిడిపిఓలకు సమ్మె విరమణ పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహా కార్యదర్శి కుమ్మరిగుంట నాగన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేష పెళ్లి నవీను పెరుగు కుమారు నర శ్రావణ్ వెలుగు శ్రావణ్ అంగన్వాడీ జిల్లా కార్యదర్శిలు దార స్నేహ బిందు ఎల్లారీశ్వరి సరోజ ఆండాలు శివకుమారి సౌమ్య వెంకట నరసమ్మ లలిత మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి

అక్టోబర్ 9న ఛలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-బయ్యారం



2016 నుండి 2022 వరకు తునికాకు సేకరించిన కూలీలకు రావలసిన బోనస్ ను ఇటీవల ప్రభుత్వం విడుదల చేయగా ఆ బోనస్ డబ్బులను ఫారెస్ట్ అధికారులు, కల్లేదారులు కలిసి రాజేశారని, బోనస్ పంపిణీలో అవినీతికి పాల్పడ్డ అధికారులపైన, దళారీలపైన కఠిన చర్యలు తీసుకొని తునికాకు కూలీలకు న్యాయం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎంఎస్) జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో అక్టోబర్ 9 ఛలో కలెక్టరేట్ కరపత్రాలను సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొమ్మయ్య మాట్లాడుతూ..తునికాకు బోనస్ అవినీతి పై విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరుతూ తునికాకు సేకరణ కూలీల వివరాలను రికార్డు చేసి ఫారెస్ట్ శాఖ భద్రపరిచే బాధ్యతను గాలికొదిలి వివరాలను తమ దగ్గర లేవనే పేరుతో కల్లేదారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై ఆకు కోసిన వారికి రావాల్సిన బోనస్ డబ్బులను దారి మళ్లించి తమ అనుచరుల ఖాతాలో వేసుకొని కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లాలో తునికాకు కూలీలకు రావలసిన 26 కోట్ల రూపాయల బోనస్ లో 75 శాతం దారిమళ్లాయని అన్నారు. కుటుంబాలకు కుటుంబాలే వేసవిలో తునికాకు కోస్తారని అలాంటి వారికి చెందాల్సిన బోనస్ డబ్బులను వారికి కాకుండా కాజేయడం దుర్మార్గమని అన్నారు. కూలీలు కాళ్లు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. కొత్తగూడ, గంగారం, బయ్యారం మండలాల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, దీని పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, వాస్తవంగా ఆకు సేకరించిన కూలీలకు చెందాల్సిన బోనస్ డబ్బులను వెంటనే వారికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. జంగాలపల్లి, భూపతి పేట, గంగారం, మట్టేవాడ తదితర చోట్ల ప్రత్యక్షంగా ఫారెస్టు అధికారులే బోనస్ డబ్బులను తమ అనుచరుల పేరుతో కాజేసారని, వారి పై ఇంతవరకు చర్య తీసుకోకపోవడంలో మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దీని పై సమగ్ర విచారణకు ఆదేశించాలని, తునికాకు సేకరించిన కూలీలకు న్యాయంగా రావాల్సిన బోనస్ డబ్బులను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9 న మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాలో తునికాకు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్, తాజ్ పాషా, యాదగిరి యుగేందర్, సంద వెంకన్న, పూనెం చిన లింగయ్య, కోడి నర్సయ్య, సోమిరెడ్డి, కొట్టం అంజయ్య, బట్టు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారంలోజెడ్పీ చైర్మన్ కోరం

నవతెలంగాణ-బయ్యారం



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య హాజరై మండల పార్టీ నాయకులతో కలిసి జగ్గుతండా గ్రామ పంచాయతీ నందు ఇంటింటికీ కలియ తిరుగుతూ అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలు, అడ్డగోలు దోపిడీ, అధిక ధరల పెంపు వల్ల సామాన్య ప్రజల పై పెనుభారం పడుతుందని, నాడు రాష్ట్రం ఏర్పడక ముందు మిగులు బడ్జెట్ ఉండగా, బంగారు తెలంగాణా పేరుతో నేడు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కిందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే ప్రవేశ పెట్టనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరిస్తూ వార్డుల్లో ముమ్మరంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, ఎంపీటీసీ సనప సోమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలెబోయిన వెంకటేశ్వర్లు, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాండు రాజు, రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, నందగిరి భద్రయ్య, నాగరాజు, సత్యనారాయణ రెడ్డి, వెంకట్ నారాయణ, సొసైటీ డైరెక్టర్ బందారు మల్లయ్య, సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, కోటయ్య, మండల మహిళా అధ్యక్షురాలు తగిర నిర్మాలా రెడ్డి, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గోపాల్, కోయగూడెం సర్పంచ్ నద్దునూరి లింగయ్య వార్డు మెంబర్ సుమన్, శ్రీ రాములు, బొగ్గారపు నాగేశ్వరరావు, రామకష్ణ రెడ్డి, చారి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బ్లాక్ అధికార ప్రతినిధిగా శివరాత్రి సంపత్

నవతెలంగాణ-గూడూరు

కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మండలంలోని వడ్డెర గుడానికి చెందిన శివరాత్రి సంపత్ ను నియమించారు ఈ నియమకానికి సహకరించిన గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కత్తి స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్,కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు సతీష్, గూడూరు మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంటి స్వామి టౌన్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు

డిటిఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు




డిటిఎఫ్ ఆధ్వర్యంలో 5వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు సంబంధించిన పోస్టర్ ను గూడూరు శాఖ ఆధ్వర్యంలో జెడ్పిఎస్ బాలుర పాఠశాలలో గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు మహబూబ్నగర్ జిల్లాలో అక్టోబర్ 15,16, 17, తేదీలలో ఈ సభ జరగనున్నట్లు విజయవంతం చేయాలని కోరారు .ఈ పోస్టర్ ఆవిష్కరణలో గూడూరు మండల శాఖ అధ్యక్షులు మంగీలాల్ మరియు దేవేందర్ రాజ్, హరి శంకర్, శ్రీనివాస్, సదాశివ, దూప్ సింగ్, యాక లక్ష్మి, నిర్మల, సునీత, ప్రమీల పాల్గొన్నారు.

అభివృద్ధి కి పునాది రెడ్యా నాయక్

నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నిజకవర్గము లో అభివృద్ధి కి పునాది రెడ్యానాయక్ అని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి ఆయనతోనే సాధ్యం అవుతుందని స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహాయంతో మండల కేంద్రంలో గహలక్ష్మి, దళిత బంధు, కళ్యాణ లక్ష్మీ, ఆసరా, వైకుంఠధామాలు, కేసీఆర్ నాయకత్వంలో,రె డ్యానాయక్ సారధ్యంలో అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందరికి అందుబాటులో వస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మరణించిన యువ కుడు వేణు కి పోలీసు ఉద్యోగం



నవతెలంగాణ-గార్ల

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నూనావత్ వేణు అనే యువకుడు గత రెండు నెలల క్రితం సూర్యాపేట ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి పాఠకులకు తెలిసిందే.కాగా బుధవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ పరీక్ష తుది ఫలితాల జాబితాలో మతుడు వేణు ఎ ఆర్ కానిస్టేబుల్ గా సెలక్టు అయ్యారు.గిరిజన మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వేణు చిన్నతనం నుండి చదువు పట్ల ఆసక్తి కలిగి ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే సంకల్పం తో పట్టుదల గా చదివిన పోలీసు ఉద్యోగాల ఈవెంట్స్ లో ప్రతిభను కనబరిచి తుది ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వేణు కుటుంబానికి ఆసరా గా ఉండాలని తన తండ్రి తో కలిసి సెంట్రింగ్ కర్రలు కట్టడానికి కూలీ పనులకు వెళ్లి వస్తున్న క్రమంలో డి సియం ఢీ కొని మరణించాడు.కచ్చితంగా పోలీసు ఉద్యోగం సాధించాలని కష్టి, పట్టుదల తో శ్రమించి ఆశయాన్ని సాధించి పోలీసు ఉద్యోగాన్ని అందుకున్న వేణు ను విధి వక్రీకరించి పోలీసు ఉద్యోగానికి దూరం చేసింది.కుమారుడు పోలీసు ఉద్యోగానికి ఎంపిక అయిన విషయం తెలుసుకున్న వేణు తల్లిదండ్రులు భద్ర, కేవ్లాలు కన్నీరు మున్నీరుగా కుమారుడు ను తలుచుకుంటూ రోదించారు.

తెలుగులో ధర్మారపు నాగయ్య కు డాక్టరేట్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు నాగయ్యకు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం లో తెలుగు విభాగం పరిశోధనలో డాక్టరేట్ పట్టా సాధించాడు. ఈ మేరకు గురువారం నాగయ్యకు డాక్టరేట్ ప్రకటించినట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి అందజేసినట్లు నాగయ్య తెలిపారు. తెలుగు విభాగంలో డాక్టరేట్ పొందటం అందరికి గర్వకారణమని వారి కుటుంబ సభ్యులు, చెర్లపాలెం గ్రామ ప్రజలు హర్షంవ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఇటీవలే నాగయ్య ఇద్దరూ కుమార్తెలు పెద్ద కూతురు మెడిసిన్ లో సీట్ సాధించి ఉస్మానియా హైదరాబాద్ లో, చిన్న కూతురు జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి మండిలో చదువుతున్నారు.

అంగనవాడీ ల సమ్మె విరమణ విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-గార్ల

అంగన్ వాడీల సమ్మె డిమాండ్ లను పరిష్కరించడానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి డిమాండ్ లను పరిష్కరిస్తామి హామి ఇవ్వడం జరిగిందని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, యూనియన్ జిల్లా నాయకురాలు నీలా దేవి లు అన్నారు. గత 24 రోజులు గా అంగనవాడీ ల సమస్యలను పరిష్కరించాలని జె ఎ సి రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా తెలంగాణ అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో నిర్వహించిన సమ్మె ను మంత్రుల హమి లతో విరమిస్తున్నట్లు ప్రకటించి గురువారం మండల కేంద్రం లో ప్రదర్శన చేపట్టి విజయోత్సవ సంబురాలు నిర్వహించారు.ఈ విజయోత్సవ ర్యాలీ లో నాయకులు టి.పద్మ, వి.సుజాత, బి.కష్ణ కుమారి, రుక్మమ్మ విక్టోరియా, ఎమ్మాల్యసరిత, రోజారాణి, భారతీ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ జీవిత నాటక ప్రదర్శన

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో..నాటకం ఒక సమాహార కళ. ప్రజల్ని ప్రభావితుల్ని చేసే ఒక శక్తివంతమైన సాధనం. అది జీవిత విమర్శ. సమాజంలో ప్రతిబింబించే మనుష్యుల మన్ల ప్రవత్తులను అడుగ డుగునా మనకెదురుపడే సామాజిక సమస్యలను రంగస్థలంపై ప్రదర్శించ టంవల్ల ప్రేక్షకులు వాటిని ప్రత్యక్షంగా చూడగల్గుతారు. శ్రవ్యం కంటే దశ్యం ఎప్పుడూ గొప్పది. అందుకే 'నాటకాంతం హిసాహిత్యం' అంటారు సాహిత్య విమర్శకులు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేం ద్రంలో ఆడిటోరియంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన సంఘం- శరణం- గచ్ఛామి, అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన బహుజన సంస్కతిక వేదిక ఆధ్వర్యంలో. హదయాలకు బలంగా హత్తుకొనేలా ప్రదర్శించారు.బడుగుల ఆశాజీవి డా.అంబేద్కర్ జీవిత విశేషాలతో 'సంఘం శరణం గచ్ఛామి', నవయుగ ప్రదర్శించారు.మహనీయుల చరిత్ర ఒక్క భారతదేశానికే కాదు, యావత్ ప్రపంచానికి ఆదర్శమవుతుంది. అత్యుత్తమ నీతిబోధకమై ప్రపంచశాంతికే మార్గదర్శకమవుతుంది. ముందుగా అంబేద్కర్ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ సింధూర రవి, మరిపెడ తహసీల్దార్ సైదులు, సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి ఈ సుధాకర్, మరిపెడ మండల ఎంపీడీవో ధన్సింగ్, మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్ రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, ప్రజాసంఘాల నాయకులు దుండి వీరన్న, బాణాల రాజన్న, బీఎస్పీ నాయకులు అయినాల పరశురాములు, జి సువర్ణ కష్ణమూర్తి వార్డు కౌన్సిలర్ పరశురాములు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్, లు నివాళులర్పించి నాటకాన్ని ప్రారంభించారు.అంబేద్కర్ గురించి మనం చాలా విని ఉంటాం. ఎన్నో చదివి ఉంటాం. కాని అవి వేరు. ఈ నత్య రూపకాన్ని చూసి తీరాల్సిందే. ఈ నత్యరూపకం ద్వారా కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. నాటక రచయిత పాటు దర్శకులు, ప్రదర్శకులూ ఈ విషయంలో నూరుశాతం సఫలీకతులయ్యారనే చెప్పాలి. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జిన్నా లచ్చన్న, మచ్చ రాజేష్,అక్తర్ పాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరబాబు,హెచ్ డబ్ల్యుఓ. లు స్వరూప, బాలరాజ్ ,నాయకులు ప్రేక్షకులు విద్యార్థిని విద్యార్థులు మున్సిపాలిటీ ప్రజలు, విద్యావేత్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్త స్వామినాథ్ ఆశయాలను కొనసాగించాలి

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్

నవతెలంగాణ-కురవి

వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథ్ ఆశయాలను కొనసాగించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ సంస్మరణ సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ 1965 లో దేశంలో విపరీత కరువు ఏర్పడిన సమయంలో స్వామినాథన్ దేశ ప్రజల ఆకలి తీర్చడం కోసం గోధుమ ,జొన్న, వరి,ధాన్యాలను కనుగొన్న మహనుభావుడని, అందుకే ఆయన ఆశయాల కోసం కష్టి చేయాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే దిశగా చట్టాలు తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్సూర్, సిఐటియు నాయకులు పోతిగంటి మల్లయ్య, గిరిజన సంఘం నాయకులు మాలోత్ కిషన్ నాయక్, చల గొల్ల మల్లయ్య, కొండ బత్తుల వెంకన్న, బొజ్జ శీను ,బానోతు రాజు నాయక్, పాశం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని జనగామ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాసరెడ్డి (కేఎస్ఆర్) అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ తో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో ఎర్రబెల్లికి ఓటమి తప్పదన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో యువత స్వచ్ఛందంగా బీజేపీ లో చేరుతున్నారని చెప్పారు. పాలకుర్తిలో పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతత్వంలోనే దేశంతో పాటుగా, రాష్ట్రాలు అభివద్ధి చెందుతున్నాయని వ్యాఖ్యానించారు. అనంతరం పలువురు యువకులు పార్టీలో చేరగా, వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తలారి సోమయ్య, కొయ్యడి ముఖేష్, ఉడుత శ్యామ్, జలగం ఆనంద్, కట్కోజ్ భాస్కర్, గజ్జి ప్రసాద్, జాటోత్ శంకర్, కోట కుమార్, పనికర యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | అక్టోబర్ 06, 2023 | www.navatelangana.com

మంత్రి కేటీఆర్ చిత్రపటం దగ్ధం



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ గేట్ ముందు కేటీఆర్ చిత్రపటాన్ని యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల కార్తీక్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట పవన్, హన్మకొండ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ భీమా వినయ్ కుమార్ మాట్లాడుతూ రేపు పలు అభివద్ధి పనులకు వరంగల్ కు విచ్చేస్తున్న కేటీఆర్‌యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అడుగడుగున అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఓట్లు దండుకోవడమే ధ్యేయంగా వస్తున్నారు కానీ మిమ్మల్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

గుంతలో కూరుకుపోయిన బీఆర్ఎస్ ప్రచార రథం



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచార రథం డివిజన్ కేంద్రంలో ప్ర చారం చేస్తోంది. పెంబర్తి రోడ్డు మీ దుగా హసన్‌పర్తి వస్తుండగా మార్గ మధ్యలో పెంబర్తి, గంటూర్‌పల్లి సరి హద్దు బాటలో ఒక్కసారిగా దిగబడిం ది. ప్రచారరథం గుంతలో దిగబడడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథం కూడా ప్రయాణించలేని రోడ్లు ఉన్నాయనే విషయం ఎమ్మెల్యే ఆరూరికి వివరించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేకు చెందిన ప్రచార రథమే గుంతలో కూరుకుపోవడం గ్రామంలో చర్చనీయామైంది. పార్టీ ప్రచార రథాలను ప్రయాణాలు సాగించలేన గ్రామాలుగా మిగిలిపోయాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మృతురాలి కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన గుర్రం సరోజన అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. గురువారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, గుర్రం అశోక్, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, సర్పంచ్ గజ్జెల లావణ్య రాజు, ఉప సర్పంచ్ సుమన్, నాయకులు మోహన్, పాపయ్య శ్రావణ్, ఆనందం, సంపత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకులను తరిమికొట్టాలి



నవతెలంగాణ-శాయంపేట

గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా మళ్ళీ మాయ మాటలతో మన ముందుకు వస్తున్న బీఆర్ఎస్ నాయకులకు రాబోయే ఎలక్షన్లలో ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ గ్యారంటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో పేదప్రజల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ, అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపల అమలు చేస్తుందని, రాబోయే ఎలక్షన్లలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఓట్ల ముందు శంకుస్థాపనల పేరుతో మాయ మాటలు చెబుతున్నా బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని, నమ్మిమోసపోతే రాబోయే రోజులలో గోసపడతామన్నారు. రాబోయే ఎలక్షన్లలో ప్రజలు ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చింతల రవిపాల్, మారేపల్లి రవీందర్, ఎండి వలి హైదర్, మామిడిపల్లి సాంబయ్య, మార్కండేయ, మారెపల్లి రాజు, రాజేందర్, కట్టయ్య, సాదు నాగరాజు, కోల శీను, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వం తెలంగాణ అడపడుచులకు కానుకగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని హట్యా తండా, వడ్లకొండ గ్రామాల్లో గురువారం సర్పంచ్‌లు బాదావత్ నీలమ్మ వెంకట్రామ్, ఆమడగాని రాజులయాదవ్‌లు ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనురాధ, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, నాయకులు తిరుపతి, మారుతినాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు. వడ్లకొండలో ఎంపీటీసీ అత్తి రేవతి, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని అనంతారంకు చెందిన పలువురు బీజేపీ నాయకులకు చల్లా తన నివాసంలో కండువా కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. అనంతరం చల్లా మాట్లాడుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ గ్రామ అధ్యక్షులు దూడే దిలీప్,యూత్ అధ్యక్షులు చీర సందీప్, ఎండీ.పాషా, పోతరాజు అరుణ్, ఇనుముల వంశీ, మంద దినేష్,పోతరాజు స్వామి, దూడే శ్రీకాంత్,చిరంజీవి,మంద నాగయ్య, రహీమ్ తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరగొని రాజుకుమార్, జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్, జూలూరి లెనిన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హై స్కూల్‌లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

పిల్లలకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు సురక్షితమైన తాగునీరు అవసరం అని కొంకపాక సర్పంచ్ వర్కాల రమేష్ అన్నారు. గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పిల్లలందరూ సురక్షితమైన నీటిని త్రాగాలన్న మంచి సంకల్పంతో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కరిమెళ్ళ మోహన్ రావు, కమ్యూనిటీ ఎడ్యుకేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, చైర్మన్ సువర్ణ లింగయ్య, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ రీజినల్ మేనేజర్ సిహెచ్ శ్రీను, టెక్నికల్ మేనేజర్ సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద దళితులకే దళిత బంధు ఇవ్వాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో నిరుపేదలైన దళితులకే దళిత బంధు పథకం వర్తింపజేయాలని ఏబిఎస్ఎఫ్ మండల అధ్యక్షులు తూర్పాటి రాజకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళిత బంధు పథకాన్ని అధికార పార్టీ కార్యకర్తలకే అప్పగిస్తున్నారని మండిపడ్డారు. దళిత కులాల్లో ఎందరో నిరుపేదలు ఉన్నారని, వారికి పథకాన్ని అందించి వారి జీవితాలు అభివద్ధి చెందేలా చూడాలన్నారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నజీర్, అంబాల లక్ష్మణ్, అరుణ్, అభివర్ధన్ పాల్గొన్నారు.

అర్హులందరికి గృహలక్ష్మి మంజూరు చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గహలక్ష్మి పథకాన్ని గ్రామ సభ ద్వారా ఇల్లులేని నిరుపేదలను గుర్తించి అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పథకాలు అందరి దరిచేరాలని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ అన్నారు. నెక్కొండలో గురువారం విలేకరుల సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులకే పరిమితం అవుతున్నాయని, నియోజకవర్గ స్థాయిలో తుగ్లత్ పరిపాలన నడుస్తుందన్నారు. నెక్కొండ పట్టణంలో 250 మంది గహలక్ష్మి పథకానికి అప్లికేషన్లు పెట్టుకున్నారని అందులో ఎంతమందికి అందిస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి కార్యకర్త బయటికి రావాల్సిన టైం వచ్చిందన్నారు. సమావేశంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ వార్డుసభ్యులు పోలిశెట్టి భాను ప్రకాష్, ఈదునూరి దిలీప్, రామరావు శిరీష రాము, మొటం కిట్టు, చినూరి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు క్రీడాసామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వం గ్రామీణ యువతను చైతన్య పరచడానికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఇస్లావత్ తండా సర్పంచ్ రమేష్ నాయక్,జిల్లా కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్‌లు అన్నారు.మండలం లోని ఇస్లావత్ తండా పంచాయతీ లో ప్రభుత్వం పంపిణీ చేసిన క్రీడా సామాగ్రిని ఆట వస్తువులను, యువకులకు టీ షర్టులను వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దబ్బెట కష్ణంరాజు, ఉపసర్పంచ్ పీర్యానాయక్ ,వార్డు సభ్యులు, ఐదు తండాల యువకులు,స్థానికులు పాల్గొన్నారు.

గీసుగొండ : ప్రభుత్వం నుండి మంజూరైన క్రీడసామాగ్రిని మండలంలోని మరియపురం జీపీలో సర్పంచ్ అల్లం బాలిరెడ్డి యువతకు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నల్లెళ్ళస్వప్న, ఉపసర్పంచ్ చిరంజీవి, యువకులు పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

తెలంగాణ ఆడబిడ్డలకు కేసీఆర్ కానుక బతుకమ్మ చీరలు



- వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ-శాయంపేట

బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డలకు ఉచితంగా అందిస్తున్న బతుకమ్మ చీరలు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని జెడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి అన్నారు. మండలంలోని వసంతాపూర్, గంగిరేణి గూడెం, కొప్పుల, జోగం పల్లి, మైలారం, పెద్దకోడపాక గ్రామాల్లో గురువారం బతుకమ్మ చీరలు, యువకులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో గండ్ర జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సీఎం కేసీఆర్ నేతత్వంలో సాగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకమైందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న మహిళలను గౌరవించుకునేందుకే బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని యువత క్రీడల్లో రాణించేందుకు క్రీడ పరికరాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతోందని వాటిని యువత సద్వినియోగం చేసుకొని దేశ స్థాయిలో రాణించాలని, తెలంగాణకు పేరు తేవాలని పేర్కొన్నారు. జోగంపల్లి గ్రామంలో రూ.6 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన రాధికకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టిలతా లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, ఎంపీడీవో కష్ణమూర్తి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్రీయ పత్తి పరిశోధన శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పరిశీలన



నవతెలంగాణ-సంగెం

పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మమునూరు పరిధిలో ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాజన్న అధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం అధిక సాంద్రత పత్తి విభాగం శాస్త్రవేత్తలు డా.శంకర్ నారాయణన్,మని వరణన్,శంకర్ గణేశన్,బందం అధిక సాంద్రతలో పత్తిసాగు విధానంపైన మండలంలోని చింతపల్లి,నల్లబెల్లి గ్రామాలలో క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు.సంప్రదాయ పద్ధతిలో పండించే ప్రత్తి పంట కంటే అధిక సాంద్రతలలో పత్తి పంట వేయడం వలన రైతులు అధికంగా దిగుబడులు పొందవచ్చునని, పంట కాలం త్వరగా పూర్తి అవుతుందని, యాసంగిలో ఇతర పంట కూడా వేసుకోవచ్చని,దీనితో పాటు గులాబీ రంగు పురుగు ఉదతి నుండి పంటను కాపడుకోవచ్చని తెలిపారు.

ప్రస్తుతం పత్తి పంట 90 నుండి 120 రోజులతో పూత మరియు కాయ వేసే దశలో ఉంది. ఈ దశలో పచ్చ దోమ,గులాబీ రంగు పురుగు ఉదతి గమనించడం జరిగింది. దీని ఉనికిని గుర్తించడానికి ఎకరానికి 8 లింగాకార్షక ఎరలు అమర్చుకావాలని, గ్రుడ్డి పూలను ఎరి వేయాలని మొదటి దశలో వేపనూనె లీటరు నీటికి 5 మిల్లీ లీటర్ మరియు ప్రోఫినోఫోస్ 2 %ఎత్రీ% లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెనని సూచించారు. అలాగే పచ్చ దోమను నివారించడానికి ఫ్లునికమైడ్ 0.3 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీ య ఆహార భద్రత కన్సల్ట నట్ పి.సారంగం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త లు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, యంగ్ ప్రొఫెషనల్ రాజేష్, హర్ష వర్ధన్, నూజివీడు సీడ్స్ ఏజియం నర్సింహారెడ్డి,రీజనల్ మేనేజర్ రమణారెడ్డి,ఏరియా మేనేజర్ మురళీమోహన్, సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ నాగరాజు,రాసి సీడ్స్ ప్రతినిధులు సూర్యప్రకాష్,మహికో సీడ్స్ విష్ణువర్ధన్ రెడ్డి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : పంటలపై సోకే తెగుళ్ల నివారణకు రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు తప్పని సరి పాటించాలని ప్రాంతీయ వ్యవసాయ వరంగల్ పత్తి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త జి.వీరన్న తెలిపారు. మండలం లోని ఆయా గ్రామాల్లో గురువారం వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తల బందం పంటలను సందర్శించి పరిశోధనలు చేశారు. ఈ సందర్భంగా పత్తి, వరి మిర్చి పంటల పై వచ్చే తెగుళ్లను పరిశీలించి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా పత్తిపై పచ్చదోమ, ఆకుమచ్చ తెగులు, వరికి ఉల్లి కోడు, కంకినల్లి,అలాగే మిర్చి పంట పై సోకే పై ముడుత,కింది ముడుత తదితర వైరస్ ల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు గాను వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరి పాటించాలని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటనలో డాక్టర్ సతీష్‌చంద్ర,డి.వీరన్న, డి.అశ్విని, ఏవో టివివి ఆర్.ప్రశాంత్‌కుమార్, ఏఈవోలు రవి, చందులాల్, గ్రామ రైతు కో-ఆర్డినేటర్ దేవేందర్‌రావు, రైతులు పోకల శం కర్, మధుకర్, కోటేశ్వర్, వీరన్న, భద్రు తదితర రైతులు పాల్గొన్నారు.

గీసుగొండ : పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కషి విజ్ఞాన కేంద్రం మామునూరు పరిధిలోని ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో కేంద్రీయ ప్రత్తి పరిశోధన స్థానం ప్రత్యేక శాస్త్రవేత్తల బృందం, అధిక సాంద్రతలో ప్రత్తి సాగు విధానంపైన మండలంలోని అనంతారం,ఎలుకుర్తి గ్రామాలలో క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజన్న మాట్లాడుతూ సంప్రదాయ పద్ధతిలో పండించే ప్రత్తి పంట కంటే, అధిక సాంద్రతలో ప్రత్తి పంట వేయడం వలన రైతులు అధికంగా దిగుబడులు పొందవచ్చునని, పంట కాలం త్వరగా పూర్తి అవుతుందని, యాసంగిలో ఇతర పంట కూడా వేసుకోవచ్చునని, దీనితో పాటు గులాబీ రంగు పురుగు ఉదతి నుండి పంటను కాపాడుకొవచ్చునని తెలిపారు. ప్రస్తుతం ప్రత్తి పంట 90 నుండి 120 రోజులతో పూత కాయ వేసే దశలో ఉందని,ఈ దశలో పచ్చ దోమ, గులాబీరంగుపురుగు ఉధృతి గమనించడం జరిగింది. దీని ఉనికిని గుర్తించడానికి ఎకరానికి 8 లింగాకార్షక ఎరలు అమర్చుకోవాలని, గ్రుడ్డి పూలను ఎరి వేయాలని, మొదటి దశలో వేపనూనె లీటరు నీటికి 5 మిల్లీ లీటర్ ప్రోఫినోఫోస్, 2మిల్లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే పచ్చ దోమను నివారించడానికి ఫ్లునికమైడ్ 0.3 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తల బందం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శంకర్ నారాయణన్, శాస్త్రవేత్త మనివరణన్, శాస్త్రవేత్త శంకర్ గణేశన్, పి. సారంగం, శాస్త్రవేత్తలు డా.సౌమ్య, డా.రాజు,యంగ్ ప్రొఫెషనల్ రాజేష్, హర్ష వర్ధన్, నూజివీడు సీడ్స్ ఏజియం నర్సింహ రెడ్డి, రీజనల్ మేనేజర్ రమణారెడ్డి, ఏరియా మేనేజర్ మురళీ మోహన్, సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ నాగరాజు, రాసి సీడ్స్ ప్రతినిధులు సూర్యప్రకాష్, మహికో సీడ్స్ విష్ణువర్ధన్ రెడ్డి, ఏఈఓలు అఖిల, విజయ్, రైతులు పాల్గొన్నారు.

డాక్టర్ అశోక్ సేవలు మరువలేనివి : ఎంపీపీ



నవతెలంగాణ-సంగెం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంగెంలో గత ఐదు సంవత్సరాలుగా మండల వైద్యాధికారిగా డాక్టర్ అశోక్ సేవలు మరువలేనివనీ, కరోనా కష్టకాలంలో 33 గ్రామాల ప్రజలకు సేవలు అందించడంలో ఆయన కృషి అమోఘమని ఎంపీపీ కందగట్ల కళావతి కొనియాడారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి బదిలీపై వెళ్తున్న డాక్టర్ అశోక్ కు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న డాక్టర్ అశోక్ ఉన్నత చదువుల నిమిత్తం కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. పీజీ పూర్తి చేసిన తర్వాత తిరిగి మన జిల్లాఅధికారిగా రావాలని ఆకాంక్షించారు.కరోనా కష్టకాలంలో ఆయన సేవలను అక్కడికి వచ్చిన ప్రముఖులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయనను పలువురు ఘనంగా సన్మానించి, సత్కారాలు చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు,స్థానిక సర్పంచ్ గుండేటి బాబు,ఎంపీటీసీ మల్లయ్య,వివిధ గ్రామాల సర్పంచులు కక్కెర్ల కుమార స్వామి, బొంపెల్లి జయశ్రీ దిలీప్ రావు,గన్ను శారదా సంపత్, మండల పాత్రికేయులు,మాజీ ఎంపీటీసీ కత్తి రమేష్,సారయ్య, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాకే బదిలీలు చేపట్టాలి



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నేడు సాయంత్రం ఎస్‌జీటీ, పండిట్, పీఈటీ పోస్టులకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేపట్టాలని, బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్ లు తెలుగు, హిందీ, పి డిల జాబితాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. మధ్యంతర భతి కనీసం 15శాతం కు పెంచాలని, మల్టీ జోన్-1లో హెచ్ఎం, మల్టీ జోన్ -1,2లలో ఎస్‌జీటీ, పండిట్, పిఇటి లకు పదోన్నతులతో పాటు బదిలీలు చేపట్టాలని, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు , పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని, పీఎస్ హెచ్ఎం పోస్టులను 10,000 కు పెంచాలని, అప్గ్రేడెడ్ పండిట్, పీఈటీ పోస్టులను పాఠశాలలకు అలోకెట్ చేయాలని, బదిలీ అయిన వారినందరినీ వెంటనే రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమం లో లిజిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి యు.అశోక్, ఎస్.కుమార స్వామి పూర్వ ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు బైరి స్వామి, బి.పూర్ణ చందర్, మైశ శ్రీనివాస్, డి. అశోక్, డి.శ్యామ్ సుందర్ ముజాయుద్దిన్, వీరేందర్, ప్రసాద్, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజల సంతోషమే సీఎం కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

అన్ని వర్గాల ప్రజల సంతోషమే సీఎం కేసీఆర్ లక్ష్యమని జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్ అన్నారు. మండలంలోని జయగిరిలో ఎంపీడీఓ రామక్రిష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్ రాణిరాజు అధ్యక్షతన బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలు జరుగుతున్నాయంటే కేవలం ఒక్క సీఎం కేసీఆర్ వల్లనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు పండుగలను సంతోషంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో అన్నివర్గాల ప్రజలకు పండుగల సందర్భంగా దుస్తుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తూ పేదవారి కండ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయచంద్రకుమార్, ఏపీవో విజయలక్ష్మీ పంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ దొంగ హామీలు ప్రజలు నమ్మరు

- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేఖ విధానాలను అనుసరిస్తోందని వారిచ్చే దొంగ హామీలు, కల్లబొల్లి మాటలను ఇక ప్రజలు నమ్మరని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు గురువారం ఘాటుగా వ్యాఖ్యానించారు. మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్రపురి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు 6 గ్యారంటీ ల నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ పాల్గొని కాంగ్రెస్ 6 గ్యారంటీలు హామీలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. అనంతరం ఎర్రబెల్లి స్వర్ణ వర్ధరాజేశ్వర్ మాట్లాడుతూ రాబోయేవంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో ముందుకు వస్తోందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో ప్రతి పేదవాడి కి ప్రతి వూరిని అభివద్ధి పథం లో నడిపిస్తామని చెప్పే బీఆర్ఎస్ పార్టీ దొంగ హామీలు కల్లబొల్లి మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు.ఇక బీ ఆర్ ఎస్ పార్టీ కాలం చెల్లింది అని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని జోస్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంకాల శ్రీనివాస్, మండల మహిళాఅధ్యక్షులు అధ్యక్షులు మాసాని సువార్త, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రబోయిన సాంబరాజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఇందిర



నవతెలంగాణ-ధర్మసాగర్

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలో అభివద్ధి సాధ్యమని టీ పిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. గురువారం మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి కోసం ప్రజల భవిత కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చామని అన్నారు.మహాలక్ష్మి మహిళలకు ప్రతినెలా రూ. 2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామన్నారు. అంతేకాకుండా మహిళా మణులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే సౌకర్యాన్ని అందిస్తామని తెలిపారు. రైతులకు రైతు భరోసా ప్రతి ఏటా రైతులకు మరియు కౌలు రైతులకు ఎకరాకు రూ. 15000,ప్రతి ఏటా భూమి లేని పేదలకు 12000,ప్రతి ఏటా వరి పంటకు రూ.500 బోనస్ అన్ని తీరుతామని ఆరోపించారు. కార్యక్రమంలో లింగాల సుభాష్ రెడ్డి, గుర్రపు ప్రసాద్, దివాకర్, యామిని సురేష్, వెంకటేశ్వ ర్లు, కొత్తపల్లి విశ్వవిద్యా, గొట్టం శ్రీనివాస్, వికాస్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలతో మహిళల సంబరాలు

ఎంపీపీ మార్క సుమలత రజినీకర్

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని బతుకమ్మ కానుకగా చీరలను అందిస్తుండడంతో వాటిని అందుకున్న మహిళల్లో చిరునవ్వు తొలకరిస్తుందని ఎంపీపీ మార్క సుమలత రజినీకర్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో ఎంపీపీ మార్క సుమలత రజినీకర్,జిల్లా సర్పంచ్ ఫోరం నాయకులు మచ్చిక యాదగిరి గౌడ్ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న రకరకాల పట్టుచీరలను అందించారు. ఆత్మకూరులో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి , ఉప సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి, వార్డు సభ్యులు కాడబోయిన రవి, రేవూరి జయశ్రీ జయపాల్ రెడ్డి,కార్యదర్శి మేడ యాదగిరి,తిరుమలగిరిలో సర్పంచ్ రంపిసా మనోహర్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కోట్లాది రూపాయలు కేటాయించి మహిళలకు దసరా కానుకగా పట్టుచీరలు అందిస్తుందన్నారు. గ్రామాలలోని మహిళలందరూ దసరా కానుకను అందుకొని బతకమ్మ సంబరాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

అవకాశ రాజకీయాలను అంతమొందించాలి

నవతెలంగాణ-గీసుగొండ

అవినీతి అవకాశవాద రాజకీయాలను అంతమొందించేందుకు కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులు ఏకతాటిపైకి వచ్చి ప్రజలను చైతన్యవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ,కేంద్ర కమిటీ సభ్యులు పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామిలు పిలుపునిచ్చారు. మండలంలోని గంగదేవిపల్లిలో జిర్ర కనకయ్య అధ్యక్షత ఎంసిపిఐ(యు) కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు,ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ,కేంద్ర కమిటీ సభ్యులు పెద్దారపు రమేష్,గోనె కుమారస్వామి ఇరువురు మాట్లాడుతూ అవినీతికర అవకాశ రాజకీయాలకు స్వస్తి పలికే విధంగా కమ్యూనిస్టులు, అంబేత్కర్ వాదులు ఒక తాటి పైకి వచ్చి ప్రజలలో మేల్కొలుపు జరిగే చెయ్యాలని కోరారు,అధికారం అనేది బహుజనులకు చేతిలో వుండాలని అలా వుంటే సమన్యాయం జరుగుతుందని అన్నారు,అన్నివర్గాల ప్రజలు సంఘటితమై బహుజన వాదాన్ని బలపరిచే అభ్యర్థిని గెల్పించు కావాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కనకం సంధ్య,మండల కార్యదర్శి కందికొండ కుమారస్వామి,సహాయ కార్యదర్శి గూడ సురేష్,మండల నాయకులు బండి భుచ్చయ్య,జక్కుల రాజు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

30వ రోజుకు చేరిన విద్యార్థుల నిరాహార దీక్షలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దీక్షలను ఉదయం విద్యార్థులకు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించిన కేయూ ఐక్య కార్యచరణ సమితి వ్యవస్థాపక నాయకులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డివిద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జవాబు లేకనే వీసీ ప్రొఫెసర్ రమేష్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, డీన్స్‌ల దగ్గర సమాధానాలు లేదు కాబట్టే విద్యార్థులకు సమాధానం చెప్పడం లేదన్నారు. విద్యార్థులను అన్యాయం గా కొట్టిన పోలీసుల మీద కోర్టులో ప్రైవేట్ కేసు వేసామని త్వరలో సమాధానం దొరుకుతుందని అన్నారు.ఈ దీక్షలను సాయంత్రం పార్ట్ టైం లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సోల్తీ కిరణ్ గౌడ్, న్యాయవాది జి.విష్ణు విద్యార్థులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమించారు.ఈ కార్యక్రమంలో కే.యూ ఐక్య కార్యచరణ సమితి అధ్యక్షులు మంద వీరస్వామి రీసెర్చ్ స్కాలర్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి నరేష్ విద్యార్థి నాయకులు మెడ రంజిత్(టి.జి.వి.పి) గుగులోతు రాజు నాయక్(గిరిజన శక్తి) మాచర్ల రాంబాబు (ఏబీవీపీ) అరేగంటి నాగరాజ్ (బీసీ విద్యార్థి సంఘం) బొట్ల మనోహర్ (బిఎస్ఎఫ్) ఎం.డి పాషా(ఎన్.యస్.యూ.ఐ) కేతపాక ప్రసాద్ (ఎమ్.వి.వి) విద్యార్థి నాయకులు నిమ్మల రాజేష్ పంజల జగదీష్,కాగిత నాగరాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వం నిర్లక్ష్య పూరిత వైఖరి అని హనుమకొండ జిల్లా భీమారం నయీమ్ నగర్ ప్రాంతంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యేశ్వాంత, అరుణ్, సాకేత్, మనోజ్, శ్రవణ్, రాకేష్, మమన్, సాయి తేజ, సంజీవ్, గంది, శ్వరాన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాల బతుకులను మార్చాలి

నవతెలంగాణ-శాయంపేట

నిరుపేదల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం కాదని, నిరుపేద కుటుంబాల బతుకులను మార్చాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్ తరహాలో దళితబంధు, గృహలక్ష్మి పథకాలను మండలంలోని ప్రతిఇంటికి చేరవేసే విధంగా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలన్నారు. గ్రామ యువకులు కేసీఆర్ క్రీడా కిట్లను కోరుకోవడం లేదని, యువత బతుకులు మార్చడానికి నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అధి కార పార్టీ కార్యకర్తలకు తప్ప సామాన్య ప్రజానీకానికి చేరడం లేదని అన్నారు. ఇప్పటికైనా గండ్ర దం పతులు స్పందించి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు.

బీఎస్ఎన్ఎల్ పోటీలో అవార్డు అందుకున్న సాకేత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ నైపుణ్యాలను వెలికితీస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్య త్తుకు బాటలు వేస్తున్న సైన్ స్కూల్ ఉపాధ్యాయ బందా నికి, కతజ్ఞతలు అని, బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధి కారులు తెలిపారు.బిఎస్ ఎన్ఎల్ వారు ప్రస్తుతం ప్రజలకు బిఎస్ఎన్ఎల్ సేవలు ఎలా ఉపయోగపడుతున్నా యో అనే అంశంపై ప్రైవేటు పాఠశాలలలో నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటీషన్లో సైన్స్ స్కూల్ కు చెందిన సంపేట సాకేత్ ఐదో తరగతి చదువు తున్న అబ్బాయికి మూడో బహుమతి లభించింది. మూడో బహుమతి పొందిన సంపేట సాకేత్ కు విద్యార్థి బందం ఉపాధ్యాయ బందం శుభాకాంక్షలు తెలిపాయి.

ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ నిర్వాహకులు మాట్లాడుతూ డ్రాయింగ్ కాంపిటీషన్లో మూడో బహుమతి అందుకున్న సంపేట సాకేత్ కు వారు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో మరిన్ని బహుమతులు తన ప్రతిభ నైపుణ్యాలను కన బరుస్తూ అవార్డులు అందు కోవాలని సంపేట సాకేత్ కు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్ స్కూల్ ఉపాధ్యాయ బందం విద్యార్థి బందం తదితరులు పాల్గొన్నారు.

మత్తులో యువత చిత్తు

చాపకింద నీరులా విస్తరణ

చోద్యం చూస్తున్న పోలీసులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో మత్తు పదార్థాలు విచ్చిలవిడిగా వినియోగిస్తున్నారు. గంజాయి మత్తు రోజురోజుకూ చాపకింద నీరులా విస్తరిస్తోంది. ముఖ్యంగా యువత గంజాయి మత్తులో జోగుతోంది. విద్యార్థులు యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత నేడు గంజాయికి అలవాటు పడి తమ ఉజ్వల భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఎక్కడబడితే అక్కడ సిగిరెట్ల రూపంలో గంజాయి లభించడంతో యువత గంజాయి మత్తుకు బానిసలు అవుతున్నారు. ఏజన్సీలో అక్రమంగా గంజాయి సాగు చేస్తోన్న ముఠాలు మైదాన ప్రాంతాలకు తరలించి అమ్ముతున్నారు. బీటెక్ చదువుకున్న విద్యార్థుల నుంచి కార్మికుల వరకు గంజాయికి బానిసలై కుటుంబాలను చిద్రం తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఆందోళనకర పరిస్థితి నుంచి యువతను రక్షించాల్సిన పోలీస్ వ్యవస్థ, గంజాయి స్మగ్లర్లను అణచివేయడంలో నిమిషాలు లెక్కిస్తోంది.

గంజాయి మత్తులో ఉన్మాద చర్యలు

గంజాయి మత్తులో యువత నేరాలకు పాల్పడుతోంది. మత్తు పదార్థాలు విచ్చిలవిడిగా లభ్యం కావడంతో యువత వాటిని తీసుకుని తరవాత మత్తులో ఉన్మాదుల్లా వ్యవహరిస్తు న్నారు. ప్రధానంగా అన్నారం షరీఫ్, ఏనుగల్, చౌటపల్లి, చింతనెక్కొండ, పర్వతగిరి ప్రాంతాల్లో పాన్ షాప్, చిన్న చిన్న కిరాణా షాపుల్లో రూ.100కు గంజాయి సిగరెట్లు అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం. గంజాయి అమ్ముతున్నారని పోలీసులకు తెలిసినా, ముడుపులు తీసుకుని చూడనట్టు వదిలేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్కో షాపు నుంచి వసూలు చేసుకుంటూ పోలీసులు భారీగా ఆర్జిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. గంజాయి సరఫరా చేసే ముఠాలను అణచివేయాల్సిన పోలీసులు ఒక్క రోజైనా గంజాయి ముఠాలను పట్టుకున్న దాకాలే లేవు అని మండల ప్రజలు మండిపడుతున్నారు.

మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్, రాత్రి వేళల్లో స్థానిక పాత విశ్వభారతి పాఠశాల భవనం, అంగడి స్థలము, బైపాస్ రోడ్డు, రిజర్వాయర్, ఆకేరు వాగు సమీపాన పలు ఏరియాల్లో గంజాయిని సేవిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దష్టి సారించింది యువత వుజ్వల భవిష్యత్ కోసం కషి చేయాలి అని మండల ప్రజలు కోరుతున్నారు.

ఏజీఎఫ్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హసన్‌పర్తి

నిరుపేదలకు ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్ అన్నారు. మండలంలోని బైరాన్‌పల్లి, గంటూర్‌పల్లి, పెంబర్తి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కుం దూరు సాంబశివరెడ్డి, పెద్ది తిరుతమ్మమల్లారెడ్డి, జోరుక పూల ఆధ్వర్యంలో ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ వారు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు బతుకమ్మ చీరెలు, టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లు, బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మీ, ఎంపీటీసీలు జట్టి మంజుల కుమారస్వామి, కొయ్యడ దీపిక, బండారి రజిత చేరాలు, బీఆరఽఎస్ మండల యూత్ అధ్యక్షుడు మేకల భగవాన్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు, గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు, ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది పాల్గొన్నారు.



మధ్యంతర భృతిపై ప్రభుత్వం పునరాలోచించాలి : టీఎన్‌జీవోస్



నవతెలంగాణ-సుబేదారి

మధ్యంతర భృతిపై ప్రభుత్వం పునరాలోచించి ఉద్యోగులకు న్యాయం చేయాలని టీఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అత్యవసర సమావేశం గురువారం టీఎన్జీవో భవన్లో గురువారం జరగగా ముఖ్య అతిథిగా హాజరైన ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఐదు శాతం మధ్యంతర భతిపై ఉద్యోగులు అందరూ అసంతప్తితో ఉన్నారని ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం తప్పనిసరిగా మధ్యంతర భతి విషయంపై పునరాలోచించాలని ముఖ్యమంత్రి దష్టికి ఇట్టి విషయాన్ని తీసుకువెళ్లేందుకు కేంద్ర సంఘ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ ,ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్లు కషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి మధ్యంతర భతిపై పునరాలోచించి ఉద్యోగులు ఆశించిన మేర మధ్యంతర భతిలో మార్పులు చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యాంసుందర్, రామునాయక్, సారంగపాణి, మోయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లా నాయకులు సలీం, శ్రీనివాస్, రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, రామ్ ప్రసాద్, ప్రవీణ్, రామంజానేయులు, గౌతమ్, పైడిరాజు, అనూప్, రాజీవ్, ప్రణయ్, పథ్వి, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముందు డీటీఎఫ్ నిరసన



మధ్యంతర భతిని పెంచాలని,పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలి టి.లింగారెడ్డి డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం,ముందు నిరసన ప్రదర్శనలో పాల్గొని మధ్యంతర భతిని 5 శాతం నుండి 15 శాతం కు పెంచాలని ప్రభుత్వంను డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి డిమాండ్ చేశారు. న్యాయ వివాదాలను పరిష్కరించి పదోన్నతులతో కూడిన బదిలీలను చేపట్టాలి. మధ్యంతర భతి 5 నుండి 15కు పెంచాలి. బదిలీలు పొందిన స్కూల్ అసిస్టెంట్లను వెంటనే రిలీవ్ చేయాలి. పెండింగ్ లో ఉన్న మూడు డిఏలను వెంటనే మంజూరు చేయాలి. ఐఎఫ్ఎమ్ ఎస్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీనివాస్ రెడ్డి డిటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు కె. శ్రీనివాస్, టి.సుదర్శనం, ఎ.గోవందరావు, జిల్లా కమిటీ సభ్యులు కె.నరసింహులు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎ.సంజీవరెడ్డి, అబ్దుల్ ఆలిం, డి.మహేందర్ రెడ్డి, ఎస్.అనిత, సరస్వతి, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.గోవర్ధన్, టి.రఘువీర్, మోజెస్, రాజ్ కుమార్, సదానందం, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.



ఎన్జీవోస్ కాలనీ : తెలంగాణ ప్రభుత్వం పి ఆర్ సి కమిటీ వేసి, ఐ ఆర్ ను కేవలం 5 శాతంగా ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వరంగల్, హనుమ కొండ జిల్లా శాఖల పక్షాన తీవ్ర అసంతప్తిని నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమాన్ని కాంక్షించినట్లైతే వెంటనే ఐఆర్ ను 15 శాతం పెంపుదల చేయాలని క్యాష్ లెస్ ట్రీటిమెంట్ ఉత్తర్వులను సత్వరమే విడుదల చేసి, అన్ని కార్పొరేట్ ఆసుపత్రులకు వర్తింపచేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్ జిల్లా నాయకులు కుందూరు గోపాల్ రెడ్డి సోమయ్య సత్యనారాయణ, లక్ష్మ రెడ్డి, మల్లా రెడ్డి, నిజాముద్దీన్, సురేష్, సంజీవరెడ్డి, నయీముద్దీన్ నారాయణ రావు జగదీశ్వర్ రెడ్డి విద్యాసాగర్ బంగారు కుమార స్వామి మంత్రి సతీష్ సరళ తదితరులు పాల్గొన్నారు.

ముందు చూపులేని ట్రాన్స్ కో అధికారులు

పొంచి ఉన్న ప్రమాదం - పట్టించుకోని పాలకులు

నవతెలంగాణ-ఆత్మకూర్





ప్రధాన రహదారిపై వేసిన సిమెంట్ రోడ్డు మధ్యలోనే ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ స్తంభాలు ఉన్న పక్కకు తొలగించకుండా రోడ్డువేశారు. రోడ్డుపై వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్, స్తంభాలను ఢీ కొని ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు ట్రాన్స్ కో అధికారులను, పట్టింపులేని పాలకులను ప్రశ్నిస్తున్నారు.రోడ్డు వేసే ముందే రోడ్డు మధ్యలో వచ్చే విద్యుత్ స్తంభాలను రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేయవలసి ఉంటుంది.అటు ట్రాన్స్ కో అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడంతో కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యాంగ రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను తొలగించకుండానే సిసి రోడ్డు వేశారు.రోడ్డు వేసి 3 నెలలు గడుస్తున్న విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడలేదు..స్తంభాలను తొలగించ లేదు..ప్రమాదం పొంచి ఉంది.నిత్యం నీరు కుళ్ల, పెంచికలపేట గ్రామాల నుండి కామారం మీదగా వరంగల్ ఏనుమాముల మార్కెట్ కు, ఆత్మకూరు నుండి నర్సంపేట కు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ రోడ్డు పై నుండే ప్రయాణిస్తుంటాయి.రాత్రి వేళల్లో వాహనాలు అదుపుతప్పి విద్యుత్ స్తంభాలను ఢీ కొంటున్నాయి. విద్యుత్ అధికారులు ప్రమాదాలు జరుగుతున్న కూడా పట్టిం చుకోరా అంటూ పలు గ్రామాల ప్రజలు ట్రాన్స్ కో అధికారుల తీరుపై మండిపడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు చొరవ చూపి ట్రాన్స్ కో అధికారుల పై చర్యలు తీసుకుని ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ స్తంభాలను రోడ్డు మధ్యలో నుండి తొలగించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు..

నిత్యం వాహనాల రద్దీతో ఉండే రహదారిపై సీసీ రోడ్డు మధ్యలో ట్రాన్స్ ఫార్మర్,విద్యుత్ స్తంభాలు ఉండడం వల్ల వాహనాలు ఢీ కొంటే భారీ ప్రమాదాలు పొంచి ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే దాని బాధ్యత ఎవరు వహిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

బిల్లు చెల్లిస్తేనే విద్యుత్ స్తంభాలు తొలగిస్తాం : ట్రాన్స్ కో ఎఈ రవికుమార్

సీసీ రోడ్డు మధ్యలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ స్తంభాలను ఎప్పుడు తొలగిస్తారని ట్రాన్స్ కో ఎ.ఈ రవికుమార్ వివరణ కోరగా పంచాయతీరాజ్ అధికారులకు, గ్రామ పంచాయితీకి నోటీసులు ఇచ్చాం.రోడ్డు వేసే ముందే విద్యుత్ స్తంభాల తొలగింపు ఖర్చు నిమిత్తం రూ.9,86,933 బిల్లు చెల్లిస్తేనే విద్యుత్ స్తంభాలను తొలగిస్తామని.. అప్పటివరకు రోడ్డు వేయొద్దని నోటీసులు ఇచ్చామని అన్నారు. అయినా కూడా మా మాట వినకుండా సిసి రోడ్లు వేశారన్నారు.

తెలివైన యజమాని ... అడ్డంగా దొరికిన మోసకారి

దేహశుద్ధి అనంతరం పోలీసులకు అప్పగింత

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండల కేంద్రంలో తరచూ షాపులలో చిలిపిచేష్టలు చేస్తూ వస్తువులు కొనుగోలు చేస్తున్నట్టు నటిస్తూ మోసం చేస్తున్న ఓ యువకుడిని మోసపోయిన షాపు యజమానులు చాక చక్యాంగా పట్టుకొని దేహశుద్ధి చేశారు. యజమాని తెలివితో మొసకారిని పట్టుకోవడంలో ప్రదర్శించిన నైపుణ్యాన్ని స్థానికులు అభినందించారు. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలో గత కొంతకాలంగా ఓ వ్యక్తి షాపుల నిర్వాహకులను బురిడి కొట్టించి తరచూ మోసాలకు పాల్పడుతున్నాడు.షాపులోవస్తువులు కొనుగోలు చేసేందుకు ఆ వ్యక్తి వినియోగదారుల రద్దీని చూసి రూ.500 నోటు ఇచ్చి ఒక వస్తువును కొనుగోలు చేసినట్లు నటిస్తాడు. షాపు యజమాని అతను కొనుగోలు చేసిన వస్తువుకు డబ్బులు తీసుకొని మిగతా నగదు మొత్తాన్ని అతనికి తిరిగి ఇస్తాడు. ఆ వ్యక్తి ఫోన్ మాట్లాడుతున్నట్లు నటిస్తూ అందులో కొంత మొత్తాన్ని నొక్కేస్తాడు. మిగిలిన మొత్తాన్ని చేతుల్లో పట్టుకొని లేని వస్తువును అడిగిషాపులో తీసుకున్న వస్తువును తనకు వద్దని వాపసు చేస్తాడు. అనంతరం ఆ యువకుడు నొక్కేసిన మొత్తం పోను మిగిలిన మొత్తాన్ని షాపు యజమానికి ఇచ్చి తిరిగి రూ.500 నోటు తీసుకుంటాడు. అప్పుడు ఆ షాప్ యజమాని వస్తువు ధర పోను మిగిలిన మొత్తం అతనికి ఇచ్చానని అందులో కొంత తక్కువ మొత్తం వున్నదని వారించగా ఆ వ్యక్తి నాకిచ్చింది ఇంతేనని చెప్పడంతో ఆ యజమాని పరేషాన్ అవుతాడు. గిరాకి సమయంలో నేనే పొరపాటు చేసి వుంటానని నమ్మి ఆ మోసకారి షాపు యజమాని వదిలేస్తాడు.

అంతా ఆలోచించి ఆ షాపు యజమాని నేను కరెక్ట్ లెక్క బెట్టే మిగతా డబ్బులు ఇచ్చానని ఆ వ్యక్తి వల్ల తాను మోసపోయానని మధనపడుతూ ఉన్నాడు. నష్టపోయిన షాప్ యజమాని మిగతా షాప్ యజమానులకు తనకు జరిగిన మోసాన్ని చెప్తాడు. ఓవ్యక్తి వద్ద నేను మోసపోయానని అతనితో జాగ్రత్తగా ఉండాలని చెప్పడంతో మిగతా యజమానులు అప్పటి నుంచి ఆ వ్యక్తి కోసం తరచూ జాగ్రత్త పడేవారు. ఈ క్రమంలో మంగళవారం ఆ వ్యక్తి తన చాకచక్యంతో మరోషాపులో అలానే ప్రవర్తించబోయి అడ్డంగా దొరికి పోయాడు. దీంతో గతంలో మోసపోయిన మూడు షాపుల యజమానులు కలిసి అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. తరచు మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని పట్టుకోవడంలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన తెలివి కల్ల యజమాని పనితీరును చూసి స్థానికులు అభినందించారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పొడగింపు

నవతెలంగాణ-డెస్క్



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వారు 2023-24 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి, ఇంటర్ అడీషన్ల గడువును 13 అక్టోబర్ 2023 వరకు ప్రభుత్వం పొడిగించినట్లు వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపాక సదానందం ప్రకటనలో తెలిపారు. చదువు మధ్య మానేసిన వారు, గహిణిలు, వ్యాపారస్తులు, ఉన్నత చదువులు కొనసాగించదలచిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పార్ట్, బ్యాంక్ లోన్స్, ప్రమోషన్లు మొదలగు విషయాలలో ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ రెగ్యులర్ పదవతరగతి, ఇంటర్ సర్టిఫికేట్స్ లో సమానంగా పని చేస్తాయి అని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వర్ధన్నపేట ఓపెన్ స్కూల్‌సెంటర్‌లో ఈ క్రింది నంబర్ ద్వారా 7981566031, 9441940847 సంప్రదించవచ్చని అసిస్టెంట్ కోఆర్డినేటర్ తాటిపాముల రమేష్ తెలిపారు. ఈ నెల 13 వరకు అపరాధ రుసుతర ప్రదేశాలు పొందవచ్చును, అదేవిధంగా ఈ విద్యాసంవత్సరానికి ఇదే చివరి అవకాశమని, మళ్ళీ పొందగింపు ఉండదని రమేష్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పర్వతగిరి


మండల కేంద్రానికి చెందిన ముత్తినేని భారతమ్మ గురువారం మృతి చెందగా స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్‌రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్, చిదురు తిరుపతి,నాగుల బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, బాసాని బిక్షపతి, గుడెల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

హస్తం హవా
మొరాయిస్తున్న 'కారు'





- వాడుపట్టిన కమలం
- స్థిరంగా గాలి పటం
- కీలకంగా మారనున్న కమ్యూనిస్టుల ఓట్లు
- అంచనాలు వెల్లడించిన లోక్‌పోల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో అనుహ్య ఫలితాలు రాబోతున్నట్టు లోక్‌పోల్ సర్వే వెల్లడించింది. కర్నాటక ఎన్నికల్లో ఆ సంస్థ అంచనాలు నిజం కావడంతో తెలంగాణ ప్రజల్లో ఈ సర్వే పట్ల ఆసక్తి నెలకొంది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగనుందని పేర్కొంది. ఇప్పటికే తెలంగాణలో ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని టాక్ వినిపిస్తోంది. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీకి 129-134 స్థానాలు, బీజేపీకి 59-65 స్థానాలు వస్తాయని గతంలో ఆ సంస్థ అంచనా వేసింది. ఎన్నికల ఫలితాల్లోనూ అదే నిజమైంది. ఆగష్టు 10 నుంచి సెప్టెంబరు 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌పోల్ సర్వే నిర్వహించింది.ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఎన్నికల పోరు నెలకొన్నట్టు తెలిపింది. ఎన్నికల హామీలు అమలు చేయడంలో వైఫల్యం, స్థానిక నేతలపై ప్రజల అసంతృప్తితో బీఆర్ఎస్ ప్రభుత్వంపై పెరిగిన వ్యతిరేకత కారును వెంటాడుతున్నదని సర్వే పేర్కొంది.అధికార పార్టీ ఎమ్మెల్యేలు సొంత పార్టీ నేతలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడాన్ని ఎత్తిచూపింది. ఎమ్మెల్యేలను ఓడించాలనే కసి గులాబీదళంలో పెరిగిందనే అంశాన్ని ప్రస్తావించింది. దీంతో హ్యాట్రిక్ సాధించాలనుకుంటున్న కారుకు బ్రేకులు పడబోతున్నాయనే సంకేతాలను ఇస్తోంది. ఎన్నికల్లో కచ్చితంగా కారు మొరాయించే అవకాశం ఉందని పేర్కొంది. లోక్‌పోల్ సర్వే ఫలితాల్లో బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు మధ్య 16 సీట్ల తేడా చూపింది. ఎన్నికల్లో ఏమాత్రం తేడా వచ్చినా ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టుల ఓట్లు కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కమ్యూనిస్టులు ఎటు వైపు ఉంటారో, ఆ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. దాదాపు 35 నుంచి 40 సీట్లల్లో కమ్యూనిస్టులు ప్రభావం చూపుతారు. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకోవాలనే బీజేపీ ఆశలు గల్లంతు అవుతున్నట్టు వెల్లడించింది. కారు, కమలం ఒక్కటే అనే అంశాన్ని ఓటర్లు జీర్ణించుకోలేక పోతున్నారని విశ్లేషించింది. ఇన్నాళ్లు వేర్వేరుగా నటించిన బీజేపీ, బీఆర్ఎస్...నేడు కలిసి నటిస్తున్నాయని ఓటర్లు భావిస్తున్నట్టు తెలిపింది. ఈ క్రమంలో కమలం ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోతున్నదని చెపుతోంది. పాత బస్తీలో ఎంఐఎం తన పట్టు నిలుపుకునే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అక్కడ ఎంఐఎంను ఢీ కొట్టే బలమైన పార్టీ లేకపోవడంతో ఓటర్లు విధిలేని పరిస్థితుల్లోనే గాలి పటం వైపు మొగ్గుచూపుతున్నట్టు అభిప్రాయపడింది.ఈ కారణంతోనే గాలి పటం స్థిరంగా నిలబడనుంది. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలు ప్రజలను ప్రభావితం చేస్తున్నట్టు తెలిపింది. రైతులు, నిరుద్యోగుల్లో బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత నెలకొంది. బీసీలు, మైనార్టీల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెరుగుతున్నట్టు వెల్లడించింది. నిజామాబాద్, మెదక్ లోకసభ స్థానాల్లో బీఆర్ఎస్ పట్టు నిలుపుకోనుంది. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, జహీరాబాద్ లోక్‌సభ స్థానాల్లో ఎక్కువ సంఖ్యలో అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకునే అవకాశం ఉందని లోక్‌పోల్ అంచనా వేసింది.

సాహిత్యంలో నార్వే రచయితకు నోబెల్
వినూత్న నాటకాలు, గద్య రచనలకు గొంతుకగా గుర్తింపు

స్టాక్‌హోం : నార్వే రచయిత జాన్ ఫోస్సేకు ఈ ఏడాది సాహిత్యంలో నోబెల్ పురస్కారం దక్కింది. సోమవారం నుంచి వరుసగా నోబెల్ జ్యూరీ ఒక్కో రంగంలో పురస్కారాలను ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. సాహిత్య రంగంలో నోబెల్ పురస్కారానికి జాన్ ఫోస్సేని ఎంపిక చేసినట్టు జ్యూరీ గురువారం ప్రకటించింది. ఆయన వినూత్న నాటకాలు, గద్య రచనలు మాటల్లో చెప్పలేని ఎన్నో అంశాలకు గొంతుకగా మారాయని జ్యూరీ పేర్కొంది. 1959లో నార్వే పశ్చిమతీరంలో ఫోస్సే జన్మించారు. నాటకాలు, నవలలు, కవితా సంకలనాలు, వ్యాసాలు, చిన్న పిల్లల పుస్తకాలు , అనువాదాలతో వివిధ శైలిలో ఆయన రచనలు కొనసాగాయి. గద్యరచనలో గొప్ప పుస్తకం సెప్టోలజీని 2021లో పూర్తి చేశారు. డెట్ ఆండ్రీ నామ్నెట్, ది అదర్ నేమ్, ఉదా ఎర్ ఇన్ అన్నన్ వంటి వినూత్న రచనలు చేశారు.

ఉన్నత విద్యకు సంతూర్ స్కాలర్‌షిప్ మద్దతు

నవతెలంగాణ - వరంగల్

విప్రో కేర్స్ సహకారంతో సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ఏడవ ఎడిషన్‌ను ప్రారంభించామని విప్రో కన్జ్యూమర్ కేర్ అండ్ లైటింగ్ ప్రకటించింది. 12వ తరగతి, తత్సమాన విద్య అనంతరం ఉన్నత విద్యాభ్యాసం చేయాలని కోరుకునే వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థినీలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్‌లలోని విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. 2016-17 నుంచి ఈ ప్రోగ్రాం ద్వారా ప్రతీ ఏడాది మద్దతును అందిస్తుంది. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థినులకు ట్యూషన్, వసతి, ఇతర సంబంధిత ఖర్చుల కోసం ఏడాదికి రూ.24,000 ఆర్థిక సహాయాన్ని అంది స్తున్నట్లు పేర్కొంది. ఇప్పటివరకు, సంతూర్ ఉమెన్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 6000 పైగా మందికి స్కాలర్‌షిప్‌లను ఇవ్వగా.. ఈ ఏడాది 1900 స్కాలర్‌షిప్‌లను సంస్థ అందించనున్నట్లు పేర్కొంది. పూర్తి సమాచారం సంతూర్‌స్కాలర్‌షిప్స్.కమ్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపింది.

కార్పొరేషన్లకు చైర్మెన్ల నియామకం : ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మూడు కార్పొరేషన్లకు చైర్మెన్లను నియమిస్తూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రైతు బంధు సమితి చైర్మెన్‌గా ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, టీఎస్ ఆర్టీసీ చైర్మెన్‌గా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ గా నందికంటి శ్రీధర్, మిషన్ భగీరథ వైస్ చైర్మెన్‌గా ఉప్పల వెంకటేష్ గుప్తాలు నియమితులయ్యారు.

మేనిఫెస్టోలో మా సమస్యలు చేర్చండి

- 327 యూనియన్ విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో విద్యుత్ ఉద్యోగుల సమస్యల్ని కూడా చేర్చాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (327-ఐఎన్‌టీయూసీ) సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారంనాడాయన గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మెన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి, వినతిపత్రం సమర్పించారు. పాత పెన్షన్ ఉండాలనీ, కనీస వేతనం రూ.25వేలు చేయాలనీ, ఆర్టిజన్లకు ఏపీఎస్‌ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనీ, నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలనీ, ఉద్యోగులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు సాదం రామకృష్ణారావు, టీఎస్ జెన్‌కో సంఘం అధ్యక్షులు మాధవరావు, కేటీపీపీ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ పెడతామని మోడీ చెప్పలేదు

కేసీఆర్, కేటీఆర్‌నే చెప్పారు.. హామీని నిలబెట్టుకోండి

- అభివృద్ధి పనుల ప్రారంభానికి ప్రధాని వస్తే టూరిస్టు అంటారా? : కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ పెడతామని ప్రధాని నరేంద్ర మోడీ ఏనాడూ చెప్పలేదనీ, గత ఎన్నికల్లో అక్కడ ఫ్యాక్టరీ పెడతామని కేసీఆర్ ప్రభుత్వమే హామీ ఇచ్చింది కాబట్టి ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెట్టాలంటే ప్రజల ధనంతో పెట్టాలన్నారు. ప్రపంచంతో పోటీ పడి స్టీలు తయారీ చేయాలంటే అది సాధ్యం కాదని కమిటీలు చెప్పాయన్నారు. విశాఖ స్టీలు కంపెనీ కొంటామన్న మాటలు ఏమయ్యాయని కేసీఆర్‌ను ప్రశ్నించారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వస్తే మోడీని పట్టుకుని టూరిస్టు అని మాట్లాడటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఢిల్లీని ప్రధాని వస్తాడని తెలిసినా, ఆహ్వానం ఉన్నా రాకుండా ఫాంహౌజ్, ప్రగతిభవన్‌లలో పండేటోళ్లకు మోడీని విమర్శించే హక్కు లేదన్నారు. గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు, క్రిష్ణా ట్రిబ్యునల్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గిరిజన రిజర్వేషన్ల పొరపాటు, యూనివర్సిటీ ఏర్పాటు తాత్సారానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని విమర్శించారు. కానీ, కేంద్రాన్ని బదనాం చేయడంలో కేసీఆర్‌కున్నంత తెలివి ఎవరికీ లేదనీ, అబద్దాలు ఆడే విషయంలో కేసీఆర్ కుటుంబానికి ఆస్కార్, నోబెల్ అవార్డులను ఇవ్వొచ్చని అన్నారు. కృష్ణా ట్రిబ్యునల్ ఆలస్యానికీ కేసీఆర్‌నే కారణమన్నారు. సీఎం కేసీఆర్ వైఖరి వల్లనే కృష్ణా ట్రిబ్యునల్ విషయంలో ఆలస్యం జరిగిందన్నారు. దీనివల్ల ప్రాజెక్టు వ్యయం రూ.22 వేల కోట్లు పెరిగిందని చెప్పారు. కేసీఆర్ తీరు వల్లనే కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మన నీళ్లు, మన కొలువులు మనకే అని సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం నీళ్ల, నిధులు, నియామకాల విషయంలో బాధ్యతారాహిత్యం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగాల విషయంలో యువతకు వెన్నుపోటు పొడించిందన్నారు.

రూ.1100 వివాదం..ఆత్మహత్య చేసుకున్న డిగ్రీ విద్యార్థి

నవతెలంగాణ-మందమర్రి

రూ.1100 విషయంలో తలెత్తిన వివాదంతో తోటి విద్యార్థులు దాడి చేయడంతో మనస్తాపానికి గురైన డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన మంచిర్యాల జిల్లా మందమర్రిలో గురువారం జరిగింది. తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..మంచిర్యాల జిల్లా నెన్నెల మండలానికి చెందిన కామెర ప్రభాస్(19) మందమర్రి పట్టణం 2వ జోన్‌లోని ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ సివి రామన్ కాలేజీలో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్నాడు. షూ కొనుక్కోమని తన అక్క ఇచ్చిన రూ.1100 పోయాయంటూ మూర్ఛోజుల కిందట తోటి విద్యార్థులను నిలదీశాడు. దాంతో వారు ప్రభాస్‌తో గొడవకు దిగారు. "నీ డబ్బులు కాదు మా డబ్బులే నువ్వు దొంగతనం చేశావు" అంటూ ఆరోపిస్తూ ఆ డబ్బులు ఇవ్వాలంటూ మూకుమ్మడిగా దాడి చేశారు. తీవ్ర మనస్తాపానికి గురైన ప్రభాస్ నెన్నెలలోని తన ఇంటికెళ్లి బుధవారం పురుగులమందు తాగాడు. బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయింది. ప్రభాస్ మృతితో స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దాడికి పాల్పడి.. ఆత్మహత్య చేసుకునేందుకు కారకులైన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ పరీక్షలకు ప్రిపేర్ అవుతానని, షూ కొను క్కుంటానని చెప్పడంతో డబ్బులు ఇచ్చానని, అవే తమ్ముని ప్రాణం తీశాయని ప్రభాస్ అక్క కన్నీరు మున్నీరైంది. తోటి విద్యార్థులు విచక్షణారహితంగా దాడి చేయడంతోనే తన తమ్ముడు ఆత్మహత్య చేసుకున్నాడని విలపించారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు, కుటుంబీ కులు మంచిర్యాల ప్రభుత్వాస్పత్రి ముందు బైటాయించారు. దీంతో పోలీసులు అడ్డుకొని నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, తెలంగాణ విద్యార్థి జన సమితి నాయకులు పాల్గొన్నారు.

విద్యపై పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్ కోసమే

- గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యపై పెట్టుబడి పెట్టడమంటే రాష్ట్ర భవిష్యత్‌పై పెట్టుబడి పెట్టడమే అని గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ అన్నారు. చదువు ఉంటేనే సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వస్తాయనీ, వాటి ఫలితాలు సామాన్య ప్రజానీకానికి సత్వరం చేరతాయని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్‌భవన్‌లో జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ శాఖ రాష్ట్రస్థాయి సదస్సులో ఆమె పాల్గొన్నారు. అలాగే సమాజంలోని ప్రతివ్యక్తికీ సీపీఆర్‌పై అవగాహన అవసరమని, దానివల్ల అనేకమంది ప్రాణాలు కాపాడగలుగుతామని వివరించారు. లైఫ్-సేవింగ్ టెక్నిక్‌లో ప్రజలకు శిక్షణ ఇవ్వడంలో రెడ్‌క్రాస్ కీలక పాత్ర పోషించాలని దిశానిర్దేశం చేశారు. విద్యాసంస్థలు, పూర్వ విద్యార్థి సంఘాల సహకారంతో ఈ లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒకచోట రక్తనిధిని ఏర్పాటు చేయాలనీ, ఆరోగ్య సంరక్షణ సౌలభ్యాన్ని మెరుగుపరచాలని చెప్పారు. అలాగే ప్రజలకు జనరిక్ మందుల షాపుల ప్రాధాన్యతలను కూడా తెలపాలని కోరారు. ఈ సందర్భంగా మన్‌దీప్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో డిగ్రీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందచేశారు.

డాక్టర్లు, ప్రజల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా : డాక్టర్ అర్జున్ రాజ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



డాక్టర్లు, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని డాక్టర్ అర్జున్ రాజ్ కె.సీ తెలిపారు. ఆయన ఐఎంఏ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆస్పత్రిలో ఇన్ఫెక్షన్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని కోరారు. బెడ్స్, ఆరోగ్య సిబ్బంది నిష్పత్తిని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు, రేపు ఉపాధ్యాయ బదిలీలకు ఆప్షన్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయులకు పదోన్నతుల్లేకుండానే బదిలీల ప్రక్రియ యథాతథంగా కొనసాగనుంది. మల్టీజోన్-1లో ఎస్జీటీ, తత్సమాన క్యాడర్‌కు, మల్టీజోన్-2లో స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, తత్సమాన క్యాడర్‌కు బదిలీలుంటాయని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది.

అందులో భాగంగా శుక్ర, శని వారాల్లో వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశమున్నది. ఎనిమిదో తేదీన వెబ్‌ఆప్షన్ల సవరణ చేసుకోవచ్చు. అయితే పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఎస్జీటీల నుంచి స్కూల్ అసిస్టెంట్ వరకు పదోన్నతులు పొందేందుకు టెట్ తప్పనిసరి కావాలని హైకోర్టు ఇటీవల తీర్పు వెల్లడించింది. దీంతో ఆ పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయింది. అందుకే బదిలీల ప్రక్రియను చేపట్టాలని విద్యాశాఖ నిర్ణయించింది.

బిజినెస్

కొత్త విక్రేతలపై అమెజాన్ దృష్టి

- సిఫార్సు రుసుంపై 50 శాతం తగ్గింపు



హైదరాబాద్ : ప్రస్తుత పండగ సీజన్‌లో కొత్త విక్రేతలను ఆకట్టుకోవడా నికి అమెజాన్ ఇండియా ప్రణాళికలు రూపొందించింది. నవంబర్ 4లోపు రిజిస్టర్ చేసుకునే కొత్త విక్రేతలకు సిఫార్సు రుసుములపై 50 శాతం మినహాయింపును అందిస్తున్నామని అమెజాన్ ఇండియాలో సెల్లింగ్ పార్టనర్ సర్వీసెస్ డైరెక్టర్ అమిత్ నందా అన్నారు. వారు అమెజాన్ లో చేరిన తేదీ నుండి 60 రోజుల వరకు ఇది చెల్లుబాటులో ఉంటుందన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రేట్ ఇండియన్ రెఫరల్ ఆఫర్‌లో వ్యాపారులు తమ స్నేహితులను విక్రయించడానికి సిఫార్సు చేయడం ద్వారా రూ.11,500 విలువైన రివార్డ్‌లను పొందవచ్చన్నారు. దేశ వ్యాప్తంగా తమ వేదికపై 14 లక్షల మంది విక్రేతలు నమోదై ఉండగా.. తెలంగాణ నుండి 50,000 కంటే ఎక్కువ చిన్న వ్యాపారాలు ఉన్నారన్నారు. నూతన విక్రేతల కోసం లైవ్ శిక్షణలను కూడా నిర్వహిస్తుందన్నారు. ఉచిత వెబ్‌నార్లు నూతన విక్రేతలకు మార్కెట్‌లో లిస్టింగ్‌లు, షిప్పింగ్, ప్రైమ్, డీల్స్, కూపన్‌లు తదితర మరెన్నో అవగాహనతో పాటు వారి సందేహాలన్నింటినీ నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

గ్లోబల్ భాగస్వామ్యాన్ని ప్రకటించిన డీసీటీ సీఎం రియల్ మాడ్రిడ్ ల్యాండ్మార్క్

నవతెలంగాణ-హైదరాబాద్

విజిట్ దుబాయ్, రియల్ మాడ్రిడ్ క్లబ్ డి ఫుట్ బాల్... ఈ రెండు అతి పెద్ద సంస్థలు. ఇప్పుడు ఈ రెండు సంస్థలు తమ ఉమ్మడి విలువలు, ఆశయాలు, శ్రేష్ఠత, ఆవిష్కరణల పట్ల అంకితభా వంతో పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఈ రెండు ప్రముఖ బ్రాండ్లు ల్యాండ్ మార్క్ కొలాబరేషన్‌ను ప్రారంభించాయి. ఈ సందర్భంగా దుబాయ్ కార్పొరేషన్ ఫర్ టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ (డీసీటీసీఎం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇస్సామ్ కాజిమ్, రియల్ మాడ్రిడ్ క్లబ్ డి ఫుట్బాల్ ప్రెసిడెంట్ ఫ్లోరెంటినో పెరెజ్ జోస్ సమక్షంలో సియుడాడ్ రియల్ మాడ్రిడ్‌లోని లెజెండరీ సలా డి జుంటాస్లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఈ భాగస్వామ్యాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రియల్ మాడ్రిడ్ ఇన్స్టిట్యూషనల్ రిలేషన్స్ డైరెక్టర్ ఎమిలియో బుట్రాగునో మాట్లాడుతూ.. క్లబ్ మొదటి అధికారిక భాగస్వామిగా విజిట్ దుబాయ్తో ఈ కొత్త భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నందుకు తాము చాలా గర్వపడుతు న్నామన్నారు. దుబాయ్ అనేది ఎన్నో అద్భుతమైన వినోద కార్యక్రమాలకు నెలవన్నారు. మరోవైపు క్లబ్ కూడా వినియోగదారుల కోసం ఎంతో చేస్తుంద న్నారు. విలువల్ని అదనంగా జోడిస్తుందన్నారు. డీసీటీసీఎం సీఈఓ ఇస్సామ్ కాజిమ్ మాట్లాడుతూ... రియల్ మాడ్రిడ్ తో ప్రపంచ భాగస్వామిగా తమ ప్రయాణాన్ని ప్రారంభించి నందుకు తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. దుబాయ్, ప్రపంచంలోని గొప్ప క్లబ్ మధ్య జరగబోయే ఈ గేమ్-మారుతు న్న సహకారం భాగస్వామ్య దృష్టి, విలువలపై నిర్మించబడిందన్నారు. ఇక్కడ ప్రతి విజయం కొత్త శిఖరాలను సాధించడానికి ప్రేరణగా ఉపయోగపడుతుందన్నారు.



ఆర్టీపీసీఆర్ పరీక్షల సమగ్ర శ్రేణిని ప్రవేశపెట్టిన మెడ్ లైన్ డయాగ్నస్టిక్

నవతెలంగాణ-హైదరాబాద్

అత్యాధునిక, సరసమైన డయాగ్నస్టిక్స్ ఒక కొత్త శకం ఇప్పుడు హైదరాబాదులో ప్రారంభమైంది. నగరంలోని, స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ లాబొరేటరీ అయిన మెడ్జెన్ డయాగ్నస్టిక్స్ ల్యాబ్స్, మరింత ఖచ్చితమైన పరీక్ష రిపోర్ట్స్ కోసం ఆర్టి-పిసిఆర్ పరీక్షల సమగ్ర శ్రేణిని ప్రవేశపెట్టింది. ఈసందర్భంగా మెడ్జెన్ డయాగ్నస్టిక్ ల్యాబ్స్ యజమాని డా.వేణు గంజి మాట్లాడుతూ... మైల్యాబ్ ద్వారా హెల్త్ క్ భాగస్వామ్యం తమ సమీప ప్రాంతాలలోని వారి జీవితాలపై అపారమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. మాలిక్యులార్ కు అప్గ్రేడేషన్ తమ వైపు నుండి ప్రజలకు సమగ్రమైన, యాక్సెసిబుల్ ఆరోగ్య సంరక్షణ సేవలను అందించుటకు వేసిన ఒక గణనీయమైన ముందడుగు అన్నారు. ఇన్ఫర్టిలిటీ నిపుణురాలు అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ ఎంబీబీఎస్, డీజీ ఓ, డీఎన్ బీ డా. డి.అంజని కుమారి మాట్లాడుతూ... అంటువ్యాధుల పరీక్షల విషయానికి వస్తే మాలిక్యులార్ డయాగ్నస్టిక్స్ అనేది రోగనిర్ధారణ సాంకేతికతలో చాలా కీలకమైనదన్నారు. భారతదేశంలో, హెచ్ఐవి, వైరల్ హెపటైటిస్ చాలా తీవ్రమైన ప్రజా ఆరోగ్య సమస్యలన్నారు. హెచ్ఐవి, హెచ్ఐవి, హెచ్సీవి, హెచ్ఐవి ఆర్టి-పిసిఆర్ పరీక్షల కోసం మైల్యాబ్ వారి మేడ్-ఇన్-ఇండియా ఆర్టి-పిసిఆర్ పరీక్ష కిట్ల శ్రేణి భారతదేశంలో ఈ వ్యాధుల భారాన్ని గణనీయంగా తగ్గించడంలో సహాయ పడతాయన్నారు.

2500కి పైగా స్టోర్లతో 13 రాష్ట్రాల్లో రిటైల్ విస్తరణను ప్రారంభించిన బౌల్ట్

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్ లలో ఒకటి బౌల్ట్. ఇప్పటికే తన వినూత్నమైన ఉత్పత్తులతో యువతను ఎంతగానో ఆకట్టుకున్న బౌల్ట్.. ఇప్పుడు మరింత మంది వినియోగదారులకు చేరువయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో భాగంగా భారతదేశంలోని 13 రాష్ట్రాల్లో ఆఫ్‌లైన్ రిటైల్ మార్కెట్‌లలో తన ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతుంది. ఈ అద్భుతమైన ఆలోచన వల్ల సంస్థ యొక్క విస్తరణ మరియు అభివృద్ధి మరింతగా జరుగుతుందని భావిస్తోంది. ఎందుకంటే మొదటినుంచి బౌల్ట్ ఉత్పత్తులు అసాధారణ విజయాల్ని సాధించాయి. వినియోగదారులకు ప్రియమైన బ్రాండ్ గా మారాయి. దీంతో ఇప్పుడు ప్రీమియం ఆడియో ఉత్పత్తులు మరియు వేరబుల్ ఉత్పత్తులను మరింతగా వినియోగదారులకు అందించాలనే లక్ష్యాన్ని ఏర్పరుచుకుంది బౌల్ట్. బౌల్ట్ ఆఫ్ లైన్ విస్తరణలో భాగంగా గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ, బీహార్, కోల్‌కతా, జోధ్‌పూర్, జలంధర్, జమ్మూ, కాశ్మీర్ లాంటి వినియోగదారులు ఎక్కువగా ఉండే ప్రాంతాలను ఎంచుకుంది. దీనివల్ల వ్యూహాత్మకంగా విభిన్న ప్రాంతాలలోని విభిన్న అభిరుచులను కలిగిన వినియోగదారులకు చేరుకోవచ్చని ప్లాన్ చేస్తోంది. విస్తరణలో భాగంగా మొదటి దశలో దాదాపు 2500కి పైగా బౌల్ట్ ఆఫ్‌లైన్ స్టోర్ ల విస్తరణలో బలమైన నెట్‌వర్క్‌తో ప్రారంభిస్తుంది.

విద్యుత్ స్టోర్స్‌లో 'చీకటి' దందా..!

నిబంధనలకు విరుద్ధంగా పరికరాల తరలింపు

- కాంట్రాక్టర్ల గుప్పిట్లో వివిధ జిల్లాల స్టోర్స్
- వేళాపాళ లేకుండా సామగ్రి.. పట్టింపులేని అధికారులు





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వివిధ జిల్లాల్లోని విద్యుత్‌శాఖ స్టోర్స్ నిర్వహణ గాడితప్పుతోంది. వేళాపాళ లేకుండా కాంట్రాక్టర్లకు విద్యుత్ పరికరాలు అప్పగిస్తున్నారు. సమయపాలన విషయాన్ని పక్కకు పెట్టి స్టోర్స్‌లో 'చీకటి' దందాలను కొనసాగిస్తున్నట్టు సంబంధిత అధికారులపై ఆరోపణలు వస్తున్నాయి. ఇదేమంటే దూరాభారం నుంచి వస్తారనే.. సమాధానం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రైతుల నుంచి ఎలాంటి డబ్బులు తీసుకోకుండా ఉచితంగా ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతరత్ర విద్యుత్ పరికరాలను అమర్చాల్సి ఉన్నా.. కాంట్రాక్టర్లు, ఏఈలు చేతులు తడపందే పొలాలను నీరిచ్చే పరిస్థితిలేదని బాధితులు వాపోతున్నారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకే స్టోర్స్ నుంచి వాహనాలు బయటకు వెళ్లాల్సి ఉన్నా రాత్రి 8 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

పర్యవేక్షణా లోపం..

విద్యుత్‌శాఖ స్టోర్స్ నిర్వహణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపిస్తోంది. కొన్నిచోట్ల అధికారుల అండతోనే ఈ చీకటిదందా సాగుతున్నట్టు ఆరోపణలున్నాయి. ప్రాథమికంగా అవుట్ డోర్ ఏఈ వచ్చి పోయే వాహనాలు, లోడింగ్, అన్‌లోడింగ్ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తారు. వీరు ఆయా డివిజన్లలో పదుల సంఖ్యలో ఉన్న కాంట్రాక్టర్ల నుంచి ముడుపులు తీసుకుని సమయపాలన పాటించకుండా.. రాత్రివేళల్లో విద్యుత్ పరికరాలు ఇస్తున్నారు. స్టోర్స్‌లో విలువైన వస్తువులు ఉంటాయి కాబట్టి అవి దారితప్పుతాయనే ఉద్దేశంతో సాయంత్రం గరిష్టంగా 6 గంటలు దాటితే క్లోజ్ చేస్తారు. కానీ ఖమ్మం జిల్లాలోని స్టోర్స్‌ను మాత్రం పగలు, రాత్రిలేకుండా కొనసాగిస్తుండటం, రాత్రి 6 దాటాక కూడా స్టోర్స్ నుంచి విద్యుత్ మెటీరియల్ బయటకు వెళ్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 'నవతెలంగాణ' గురువారం రాత్రి 7 గంటల సమయంలో నిఘా పెట్టడంతో స్టోర్స్ నుంచి వాహనాలు వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. ప్రతిరోజూ సాయంత్రం ఇలాగే వెళ్తుంటాయని చూసినవాళ్లంటున్నారు. స్టోర్స్‌లో రూ.కోట్ల విలువైన వస్తువులు ఉంటాయి కాబట్టి చీకట్లో ఎలాంటి కార్యకలాపాలు కొనసాగించొద్దనే నిబంధన ఉంది. కానీ ఖమ్మం జిల్లా స్టోర్స్ అవుట్‌డోర్ ఏఈ ఎస్. శ్రీనివాస్‌కు మాత్రం ఇవేవీ పట్టడం లేదనే ఆరోపణలున్నాయి. తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు ఎప్పుడుపడితే అప్పుడు విద్యుత్ పరికరాలు ఇస్తున్నాడనే ప్రచారం ఉంది. పర్యవేక్షణ చేయాల్సిన డీఈ (టెక్నికల్), ఏడీలతో పాటు విజిలెన్స్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే రూ.కోట్ల విలువైన పరికరాలు వేళకాని వేళల్లో బయటకు తరలుతున్నాయనే అంటున్నారు. ఈ తోడ్పాటుకు గానూ స్టోర్స్ నుంచి కొందరు అధికారులకు రోజుకు రూ.30వేల వాటా ధనాన్ని పంచుకుంటున్నట్టు తెలుస్తోంది.

నచ్చిన కాంట్రాక్టరైతే ఓకే..

ఖమ్మం జిల్లాలోని టౌన్, ఖమ్మం రూరల్, వైరా, సత్తుపల్లి తదితర డివిజన్‌లలో కలిపి 40 నుంచి 50 మంది కాంట్రాక్టర్లు ఉంటారు. వీరు ముందుగా పరికరాలు అమర్చి.. ఆ తర్వాత బిల్లులు పెట్టుకుంటారు. వీరిలో ముడుపులు ఇచ్చే కాంట్రాక్టర్లకు వెంటనే పరికరాలను సమకూర్చడంతో పాటు బిల్లులు కూడా తక్షణం మంజూర య్యేలా సంబంధిత స్టోర్స్ అధికారులు సహకరిస్తుంటారనే ఆరోపణలున్నాయి. 'తిలా పాపం తలా పడికెడు' అన్నట్టు దీనిలో ఎవరి వాటా వాళ్లకు దక్కుతున్నట్టు అభియోగాలున్నాయి.

6 గంటలలోపే ముగించుకుంటాం..

ప్రతిరోజూ సాయంత్రం ఆరు గంటలలోపే స్టోర్స్ క్లోజ్ చేస్తాం. ఒక్కోసారి దూరాభారం నుంచి వస్తారు. లోడ్ చేయడంలో జాప్యం తదితర కారణాలతో ఒక్కోసారి లేటవ్వొచ్చు. ఇక నుంచి సమయపాలన పాటించేలా చూస్తాం.

- బాబురావు, డీఈ (టెక్నికల్), ఖమ్మం స్టోర్స్